# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 109 | శుక్రవారం 18 -04 -2025 | పేజీలు : 12 | వెల-6






## మిథున్‌రెడ్డికి మరో నోటీసు

**రేపు రావాలని సిట్ పిలుపు**
**విచారణకు సాయిరెడ్డి గైర్హాజరు**
**నేడు వస్తానని సమాచారం**
**అజ్ఞాతంలోనే రాజ్ కసిరెడ్డి..**
**సిట్ ముందుకు ఆయన తండ్రి**
**కొడుకు గురించి ఏమడిగినా తెలియదన్న ఉపేందర్‌రెడ్డి**
**నేడు మరోసారి విచారణ**
**ముడుపులిచ్చిన మద్యం వ్యాపారులనూ నేడు, రేపు ప్రశ్నించనున్న అధికారులు**

జగన్ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం దర్యాప్తు వేగాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరింత పెంచింది. కీలక పాత్రధారి కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి) కోసం విస్తృతంగా గాలిస్తూనే.. వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిని ప్రశ్నించేందుకు సిద్ధమైంది. శుక్రవారం (18న) విచారణకు రావాలంటూ వారిద్దరికీ మూడ్రోజుల క్రితం నోటీసులు జారీ చేసింది. అయితే ఒక రోజు ముందే.. గురువారమే వస్తానని చెప్పిన విజయసాయిరెడ్డి కోసం సిట్ చీఫ్ ఎస్పీ రాజశేఖరబాబు, ఇతర అధికారులు విజయవాడ పోలీసు కమిషనర్ కార్యాలయంలో మధ్యాహ్నం వరకూ ఎదురు చూశారు. చివరి నిమిషంలో ఆయన నుంచి ఓ సందేశం వచ్చింది.

2లో



## ఢిల్లీలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

విదేశీ పర్యటన నిమిత్తం కుటుంబ సమేతంగా ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. రాబోయే జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి భువనేశ్వరికి తినిపించారు. ఈ వేడుకలలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు దంపతులు, రాష్ట్ర మంత్రి లోకేశ్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, సానా సతీశ్ పాల్గొన్నారు.

## టోక్యో మెట్రోను సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





## ఇంధన సంస్థల డైరెక్టర్ అభ్యర్థులతో మాట్లాడతా

**ఆ తర్వాతే నిర్ణయం తీసుకుంటా**
**మంత్రి గొట్టిపాటి బృందానికి సీఎం చంద్రబాబు స్పష్టత**
**డిస్కమ్‌ల సీఎండీ నియామకాలపైనా త్వరలో నిర్ణయం**

ఇంధన సంస్థలు ఏపీ జెన్కో, ట్రాన్స్‌కో, ఏపీఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్‌లో 17మంది డైరెక్టర్ల నియామకంపై సీఎం చంద్రబాబు కీలక నిర?యం తీసుకున్నారు. ఎంపికైన అభ్యర్థులను తన ముందుకు తీసుకురావాలని, వారితో మాట్లాడాకే నిర?యం తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం తనను కలిసిన విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎంవో



**జిల్లాలో 32,33,056 పనిదినాలు లక్ష్యం**
**ప్రస్తుతం రోజువారీగా 23,567 మందికి పని**
**కూలీలకు 100 రోజులు పనికల్పిస్తూ సుస్థిర ఆస్తుల కల్పన లక్ష్యం**

## ఊపందుకున్న ఉపాధి పనులు

2లో

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు... 'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు



ఇటీవల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీం తీర్పు
న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ విమర్శలు
రాష్ట్రపతిని కోర్టులు ఆదేశించలేవని, ఆర్టికల్ 142 దుర్వినియోగమవుతోందని వ్యాఖ్య
ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో నగదు పట్టివేత కేసు దర్యాప్తు జాప్యంపై ప్రశ్నలు
న్యాయమూర్తులపై ఎఫ్ఐఆర్ నమోదుకు ప్రత్యేక విధానాన్ని తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి

2లో

## గోశాలపై గోల

**ప్రదర్శనగా బయలుదేరిన భూమన**
**నేతలు మాత్రమే రావాలన్న పోలీసులు**
**రోడ్డుపై పడుకుని భూమన నిరసన**
**'నిర్బంధం' అంటూ హడావుడి**
**పోలీసుల నిబంధనలు పాటిస్తూ**
**గోశాలకు వెళ్లిన కూటమి నేతలు**
**తమలాగే రావాలని భూమనకు ఫోన్**
**మళ్లీ బల ప్రదర్శనకు వైసీపీ ప్రయత్నం**
**తిరుపతిలో రోజంతా హైడ్రామా**

2లో







# గోశాలపై గోల

టీటీడీ గోశాలలో ఆవుల మృతిపై అటు వైసీపీ, ఇటు కూటమి నేతల మధ్య 'సవాళ్లపర్వం' నడిచింది. దీనిపై గురువారం తిరుపతిలో హైడ్రామా నెలకొంది. పోలీసుల సూచన మేరకు కూటమి నేతలు మాత్రమే గోశాల సందర్శనకు వెళ్లగా... టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మందీ మార్బలంతో ప్రదర్శనగా బయలుదేరారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఎస్వీ గోశాలలో వందకు పైగా గోవులు చనిపోయాయంటూ భూమన ఆరోపించడంతో... గోశాలకు వచ్చి చూడాలంటూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సవాల్ విసిరారు. దీనికి స్పందించిన భూమన తాను గురువారం వస్తానని ప్రకటించగా, దీనిని కూటమి నేతలు స్వాగతించారు. అయితే... 'ఒకేసారి రెండు పార్టీల నేతలు గోశాలకు వెళ్లకూడదు. మందీమార్బలంతో కాకుండా ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, వ్యక్తిగత భద్రతా సిబ్బందితో మాత్రమే రావాలి' అని తిరుపతి ఎస్పీ హర్షవర్ధనరాజు స్పష్టం చేశారు. కూటమి, వైసీపీ నేతలకు ఇవే నిబంధనలు వర్తిస్తాయని ప్రకటించారు. అధికార పార్టీ నేతలు దీనిని పాటించగా, మందీమార్బలంతో బయలుదేరిన వైసీపీ నేతలు హైడ్రామా నడిపించారు.

**భారీ ప్రదర్శనగా...** గురువారం ఉదయం వైసీపీ ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, మాజీ మంత్రి రోజా, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యంతో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భూమన నివాసానికి చేరుకున్నారు. వారందరితో కలిసి భూమన ప్రదర్శనగా ఎస్వీ గోశాలకు బయలుదేరారు. ఇంతమందిని అనుమతించేది లేదని పోలీసులు అడ్డుకున్నారు. గోశాలలోకి ప్రవేశాన్ని అడ్డుకోబోమని, అయితే ఐదుగురు, వారి వ్యక్తిగత గన్‌మెన్‌కు మాత్రమే అనుమతి ఉందని ముందస్తుగా జారీ చేసిన ఆదేశాలను గుర్తుచేశారు. గోశాల వద్దకు గుంపులుగా రావద్దని విజ్ఞప్తి చేశారు. అయితే, తమను గోశాలకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకుంటున్నారంటూ తన ఇంటి ముందే నేతలు, శ్రేణులతో కలిసి భూమన రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. 'మీ సవాల్‌కు స్పందించి నేను గోశాలకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకున్నారు' అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఫోన్ చేసి చెప్పారు. గోశాలకు రమ్మని భూమనకు సవాల్ విసిరి.. చివరకు ఆయన వెళ్లే సమయానికి అడ్డుకుంటారా అంటూ రోజా తదితరులు విమర్శించారు. పలువురు నేతలు రాజకీయ ఆరోపణలు చేశారు. ఈ విధంగా 45 నిమిషాలకుపైగా నిరసన కొనసాగించారు. భూమనను హౌస్ అరెస్టు చేశారంటూ వైసీపీ శ్రేణులు హంగామా సృష్టించాయి. ఈ ప్రచారాన్ని పోలీసులు ఖండించారు. తాము ఎవరినీ నిర్బంధించలేదని... గోశాలకు ప్రదర్శనగా వెళ్లేందుకు మాత్రమే నిరాకరించామని స్పష్టం చేశారు.

**గోశాలకు వెళ్లిన కూటమి నేతలు** మరోవైపు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు(తిరుపతి), పులివర్తి నాని (చంద్రగిరి), బొజ్జల సుధీర్ రెడ్డి(శ్రీకాళహస్తి), మురళీకృష? (పూతలపట్టు), థామస్ (గంగాధర నెల్లూరు), గురజాల జగన్మోహన్ (చిత్తూరు)తోపాటు టీటీడీ సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష?, జనసేన, బీజేపీ నేతలు ఉదయం 9.10గంటలకు గోశాల చేరుకున్నారు. ఆవులను పరిశీలించి, అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. వీరు గోశాలలో ఉన్నంతసేపూ పోలీసు యంత్రాంగం వెన్నంటే ఉంది. గోశాల నుంచే ఎమ్మెల్యేలు నాని, సుధీర్ రెడ్డి భూమనకు ఫోన్‌చేసి ఆహ్వానించారు. అసత్య ఆరోపణలు చేసి ఇంట్లో ఉండటం కాదని, గోశాలకు రావాలని కోరారు. అప్పటికే నిరసన నుంచి ఇంట్లోకి వెళ్లిన భూమన.. మళ్లీ భారీగా శ్రేణులతో కలిసి బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. టీడీపీ నేతల చాలెంజ్‌పై తాను స్పందించానని, వారు అక్కడ ఉన్నప్పుడే తనను అనుమతించాలని భూమన పోలీసులను కోరారు. మధ్యాహ్నం 1.26గంటలకు కూటమి ఎమ్మెల్యేలు, నేతలు గోశాల సందర్శన పూర్తి చేసుకుని బయటకు వచ్చారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, భూమన సవాల్‌ను స్వీకరించి తాము వచ్చామని, గోశాలపై వైసీపీ నేతల ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని విమర్శించారు. అసత్య ఆరోపణలు మానుకోవాలని, వైసీపీ హయాంలో టీటీడీలో ఎన్నో అక్రమాలు జరిగాయని నేతలు ఆరోపించారు.

**గోడ దూకి వచ్చా: ఎంపీ గురుమూర్తి** ఇదిలా ఉంటే తిరుపతి వైసీపీ ఎంపీ గురుమూర్తి మాత్రం గోశాలకు చేరుకున్నారు. గోశాలకు రాకుండా కరుణాకర్ రెడ్డిని అడ్డుకున్నారని, తాను వేరేదారిలో గోడదూకి రావాల్సి వచ్చిందని ఎంపీ చెప్పారు. కారులో నేరుగా గోశాలకు వచ్చి గోడదూకి వచ్చానని చెప్పడమేంటని కూటమి ఎమ్మెల్యేలు నిలదీయడంతో ఆయన నీళ్లు నమిలారు. గోడ దూకి రావడం అంటే ప్రధాన గేటు నుంచి కాకుండా వేరే గేటు నుంచి వచ్చానని సమర్థించుకున్నారు. మీతోపాటు ఒక వైసీపీ కార్పొరేటరు కూడా దర్జాగా గోశాలకు వచ్చినప్పుడు కరుణాకర్ రెడ్డి రావడానికి అడ్డంకులు ఏమిటని కూటమి నేతలు నిలదీశారు. ఈ క్రమంలో వాగ్వాదాలు చోటుచేసుకోవడంతో ఎస్పీ జోక్యం చేసుకుని ఎంపీని అక్కడినుంచి పంపేశారు. తర్వాత కొద్దిసేపటికి కూటమి ఎమ్మెల్యేలు కూడా వెళ్లిపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

**జగన్.. మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దు: దారూనాయక్**

మాజీ సీఎం జగన్ కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారూనాయక్ అన్నారు. 'వైసీపీని ప్రజలు ఛీ కొట్టడంతో జగన్ తన ఉనికిని చాటుకోవడానికి కుల రాజకీయాలకు తెరదీశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి క్రిస్టియన్‌లను రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు. తిరుమలలో గోవులు చనిపోయాయంటూ మరో కుట్రకు తెర లేపారు. వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్‌లో ద్వంద్వ వైఖరి అవలంభించి తిరిగి ముస్లింలను రెచ్చగొడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో వైసీపీ నాయకులు కుట్రలు చేయాలని చూస్తే ఊరుకునేది లేదు' అని దారూనాయక్ హెచ్చరించారు.

**పోలీసులు అనుమతించలేదు: భూమన** గోశాలకు తనను పోలీసు అధికారులు అనుమతించలేదని మీడియా సమావేశంలో భూమన కరుణాకరరెడ్డి చెప్పారు. తనను అర్ధరాత్రి నుంచి పోలీసులు గృహ నిర్బంధం చేశారని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ మించిపోయింది లేదని రేపు, ఎల్లుండి ఎప్పుడు రమ్మన్నా కేవలం ఐదుగురితోనే వస్తామని, గోశాలలో పూడ్చిపెట్టిన గోవులను చూపెడతామని భూమన పేర్కొన్నారు.

**ఐదేళ్లు దోచుకున్న భూమన, వైవీ**

**శ్రీవారిని అపకీర్తిపాలు చేసేందుకు అసత్య ఆరోపణలు: ఎంఎస్ రాజు** తిరుమల శ్రీవారిని ఐదేళ్లపాటు దోచుకొన్న భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి శ్రీవారిని అపకీర్తి పాలు చేసేందుకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని టీటీడీ బోర్డు సభ్యుడు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఆయన మాట్లాడారు. "టీటీడీ గోశాలలో గోవులు మృతి చెందాయని భూమన అసత్య ఆరోపణలు చేశారు. వైసీపీ ఉనికిని కాపాడుకునేందుకు తిరుపతిలో రాజకీయాలు చేయడం సిగ్గుచేటు. నీతి, నిజాయతీ, దమ్మున్న వ్యక్తి అయితే కూటమి ఎమ్మెల్యేల సవాలును స్వీకరించేవారు. గోశాలను పరిశీలించేందుకు అనుమతి ఇస్తామని, పేర్లు ఇవ్వాలని తిరుపతి ఎస్పీ, డీఎస్పీ చెప్పినా, రాజకీయం చేసేందుకే గురువారం రోడ్లపై నిరసనకు దిగారు. కూటమి అధికారంలోకి వచ్చాక శ్రీవారిపట్ల గౌరవం పెంచేందుకు, వైసీపీ భ్రష్టు పట్టించిన వ్యవస్థలను సరిచేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. కానీ వైసీపీ నేతలు అప్రతిష'పాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా, మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదు. మాజీ మంత్రి రోజా ఒక మహిళ అయి ఉండి 'ఆడంగి వెధవలు' అని సంబోధించడం భావ్యం కాదు. గోవులు మరణించాయని అసత్య ప్రచారాలు మానుకోవాలి. శ్రీవారిని అడ్డం పెట్టుకొని వ్యాపారం చేసి దోచుకున్న వారికి కాలం తగిన బుద్ధి చెబుతుంది" అని ఎంఎస్ రాజు హెచ్చరించారు.

# మిథున్‌రెడ్డికి మరో నోటీసు

ఇతరత్రా ముఖ్యమైన పనులు ఉండడం వల్ల రాలేకపోతున్నానని, శుక్రవారం తప్పకుండా హాజరవుతానన్నది దాని సారాంశం. ఇంకోవైపు.. శుక్రవారం రావలసిన మిథున్‌రెడ్డి సిట్ నోటీసుపై హైకోర్టును ఆశ్రయించారు. తన విచారణను ఆడియో-వీడియో రికార్డింగ్ చేయాలని కోరారు. ఇందుకు కోర్టు నిరాకరించడంతో ఆయన సిట్ ముందు హాజరవ్వాల్సిన అనివార్యత ఏర్పడింది.దీంతో శనివారం (19న) విచారణకు రావాలని సిట్ అధికారులు ఆయనకు మరో నోటీసిచ్చారు. కాగా.. మద్యం కుంభకోణంలో కసిరెడ్డిదే కీలక పాత్ర అని విజయసాయిరెడ్డి గత విచారణ సందరరేగా సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. తనను ఏ విచారణకు పిలిపించినా ఇదే విషయాన్ని చెబుతానని నాడు స్పష్టం చేశారు. అయితే ఎన్ని నోటీసులిచ్చినా రాకుండా కసిరెడ్డి పరారీలో ఉండడంతో.. సిట్ బృందం హైదరాబాద్ వెళ్లి ఆయన తండ్రి ఉపేందర్‌రెడ్డికి రెండ్రోజుల కిందట నోటీసిచ్చింది. దీంతో ఆయన గురువారం విజయవాడలో సిట్ కార్యాలయానికి వచ్చారు.రాజ్ ఎక్కడకు వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లారు.. ఎక్కడ ఉండే అవకాశం ఉంది.. ఎక్కువగా ఎక్కడకు వెళ్తుంటారరు.. ఎవరితో బాగా దగ్గరగా ఉంటారు.. వంటి ప్రశ్నలను సిట్ అధికారులు సంధించారు. అన్నిటికీ తనకేమీ తెలియదనే ఉపేందర్‌రెడ్డి సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. దరిమిలా శుక్రవారం మరోమారు విచారణకు రావాలని సిట్ అధికారులు సూచించడంతో.. విజయవాడలోనే ఉంటానంటూ తాను బస చేసే హొటల్ వివరాలు చెప్పి వెళ్లినట్లు సమాచారం. ఇంకోవైపు... గత ప్రభుత్వంలో ముడుపులు చెల్లించిన మద్యం వ్యాపారులకు వరుసగా నోటీసులిచ్చిన సిట్.. శుక్ర, శనివారాల్లో పలువురిని ప్రశ్నించనుంది.

## ఇంధన సంస్థల డైరెక్టర్ అభ్యర్థులతో మాట్లాడతా

కార్యదర్శి రాజమౌళిలకు తెలిపారు. ఈ సందరరేగా మౌఖిక ఇంటర్వ్యూల అనంతరం ఎంపికైన వారి జాబితాను వీరు సీఎంకు అందజేశారు. దీంతో డైరెక్టర్ల నియామకం ఇప్పట్లో తేలేలా లేదన్న అభిప్రాయం మంత్రి బృందానికి ఏర్పడిందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. డైరెక్టర్ అభ్యర్థులకు సీఎం ప్రత్యేకంగా సమయం ఇస్తేనే గానీ మాట్లాడేందుకు వీలుండదు. ఇంధన రంగంలో నిషా?తుడైన చంద్రబాబు.. డైరెక్టర్లకు ఒక విధంగా మౌఖిక పరీక్ష నిర్వహించబోతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏపీ జెన్కోలో 5, ట్రాన్స్‌కోలో ఒకటి, ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్‌లలో 4 చొప్పున, ఈపీడీసీఎల్‌లో 3 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. ఈ పోస్టుల కోసం ఇటీవల జరిగిన మౌఖిక ఇంటర్వ్యూలకు 148 మంది హాజరయ్యారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ మెరిట్ లిస్టులో ఉన్నవారి జాబితాను సిద్ధం చేశారు. డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలంటూ మంత్రి గొట్టిపాటిపై ఒత్తిడి పెరుగుతోంది. ఎస్పీడీసీఎల్ సీఎండీగా పుల్లారెడ్డిని, సీపీడీసీఎల్ సీఎండీగా సంతోషరావును నియమిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్‌ను కూడా బదిలీ చేసే వీలుందని ప్రచారం ఉంది.

## పంచభూతాల్లో భూమిది మొదటి స్థానం.

### -భువిని 'భూదేవి' అంటూ పూజిస్తాం.

మంత్రాలయం ఏప్రిల్ 17 (నందిదినపత్రిక ప్రతినిధి) సకల సంపదలకూ నెలవైన ధరణి వసుంధర పేరుతో ప్రసిద్ధం. సీతాదేవిని లోకానికి అందించిన పరమపావని భూదేవత. శ్రీమహావిష?వు పలు అవతారాల్లో భూదేవి ప్రధాన పాత్ర పోషించింది. ధరిత్రిని దానవుల నుంచి రక్షించేందుకు ఆదేవదేవుడు వివిధ రూపాలు దాల్చాడు. శ్రీమహావిష?వు అంశతో జన్మించిన మహారాజు పృథువు. ఓరోజు ఆయనకు ప్రజలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. భూమి సారహీనమైందని, పంటలు లేక అలమటిస్తున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. అది విన్న పృథువు పరిస్థితిని ఆరా తీశాడు. పుడమి గోరూపం ధరించి మహారాజు ముందుకు రాగా అమ్మా, భూమాతా యజ్ఞాల్లో సమర్పించే నెయ్యి మొదలైనవాటిని అందుకుంటున్నావు కానీ ప్రతిఫలంగా ధాన్యం సమృద్ధిగా ఇవ్వటం లేదు. నియమాన్నిఅతిక్రమిస్తున్నావుప్రజలు ఆకలితో అలమటించి బాధపడుతున్నారు. బ్రహ్మదేవుడు నీకుప్రసాదించిన ఔషధ బీజాలను వెలుపలకు రానివ్వక, నీలోనే నిక్షిప్తం చేసుకుంటున్నావు. అన్నాడు కోపంగా. అప్పుడు ధరణి రాజా ప్రాణికోటికి ఆధారంగా ఉండమని నన్ను సృష్టించావు. అందుకే సకలజీవుల్నీ సహనంతో భరిస్తున్నాను. కానీ కొందరు ఔషధమొక్కల్ని సైతం అపహరిస్తున్నారు. నన్ను దుర్వినియోగపరుస్తూ నాలోని సారమంతా తోడేస్తున్నారు. నేను నిర్జీవమయ్యాను అని వేదన వ్యక్తం చేసింది. పృథువు సానుకూలంగా స్పందించి, ఆమెనిపుత్రికగాస్వీకరించాడు. అలా భూమికి పృథివి అనే పేరు వచ్చింది. భూసౌభాగ్యం కోసం రాజు యజ్ఞయాగాదులు నిర్వహించాడు భాగవతంలోని ఈ ఘట్టం మనకో పాఠాన్ని నేర్పుతుంది. సమస్త జీవజాల మనుగడకు ఆధారమైన పృథ్విని పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తుంది. మన ధర్మగ్రంథాలు భూమిని తల్లిగా ఆకాశాన్ని తండ్రిగా అభివరి?ంచాయి. మనల్ని అమ్మలా ఆదరించి పోషించేది భూమాతే! ఆకాశం నుంచి కురిసే వర్షాన్ని,నక్షత్రాల కాంతిని, సూర్యభగవానుడి ప్రాణశక్తిని నేలతల్లిగ్రహిస్తుంది. వాటితో తన బిడ్డలైన సకలజీవాల్నీ పోషిస్తుంది. భాగవతాది పురాణాల్లోనే కాదు భారతంలోనూ భూమాత ప్రస్తావన వస్తుంది. భూదేవిని విష?పత్నిగా కూడా ఆరాధించటం భారతీయ సంప్రదాయం. అందుకే మన మహర్షులు పుడమిని పరమ పవిత్రంగా భావిస్తూ 'అమ్మా! విశ్వవ్యాపకుడైన భగవంతుడి శక్తివి నువ్వు! సముద్రాన్నే వస్త్రంగా ధరిస్తావు. నా పాదాల తాకిడిని క్షమించు తల్లీ అని అడుగు వేస్తూ అభివందనం చేసే ఆచారం మనది. నేలతల్లితో ఇంత ఆత్మీయతనీ, అనుబంధాన్ని అభివృద్ధి చేసుకున్న గొప్ప నాగరికత మనది. పంట పండించే ముందు భూమిని పూజించటం మన సంప్రదాయం. నేల పచ్చదనంలో భగవంతుడి కరుణను దర్శించగలగటం అత్యున్నత సంస్కారం. భూమి నా తల్లి, నేను పుడమితల్లి బిడ్డని. వర్షాధిపతి అయిన ఇంద్రుడు తండ్రి. వీరిద్దరూ మాకు సంవృద్ధిని కలిగింతురుగాక అని అధర్వవేదం భూమి సూక్తం ప్రస్తుతించింది. ఆధునిక కవులు కూడా అవనిని కవితలతో కీర్తించారు. జయ జయజయ ప్రియభారత జనయిత్రీ దివ్యధాత్రి అని కృష?శాస్త్రి కీర్తిస్తే ధాత్రి. చైతన్యగాత్రి' అని సినారె వరి?ంచారు. పృథివి.. పంచాగ్ని తపస్సు పారమార్థిక సాధనలో పంచాగ్ని తపస్సుకు ప్రత్యేక స్థానముంది. గ్రీష్మంలో మిట్టమధ్యాహ్నం సూర్యుడు నిప్పులు చెరుగుతుంటే నాలుగు దిక్కుల్లో అగ్నుల్ని రగిలించుకొని చేసే తపస్సే పంచాగ్ని తపస్సు. ఎందరో సాధకులు ఈ రకం తపస్సుతో ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించారు. అయితే నేడు పరమార్థం విషయమేమో గానీ మనం అప్రయత్నంగానే ఆదీక్షలో ఉన్నామనిపిస్తోంది. ఉర్వి ఉషో?గ్రతలు పెరిగి, అన్ని వైపుల నుంచి సెగలు కక్కుతుంటే మన పరిస్థితి పంచాగ్ని తపస్సు అయింది. అందువల్ల పుడమిని కేవలం పూజించినంతలో సరిపోదు. భూమి సమ ఉష?స్థితిలో ఉండేందుకు కృషి చేయటం మన కర్తవ్యం. నేలతల్లి కలుషితం కాకుండా పరిరక్షించుకోవటమే అసలైన భూమిపూజ! భగవంతుడు భువిరూపంలో ఉండి జీవజాలాన్నిసంరక్షిస్తున్నాడు.ఆవిషయాన్ని కృష?డు భగవద్గీతలో నేను భూమిలో ప్రవేశించి సమస్త జీవజాలాన్ని నా దివ్యశక్తితో భరిస్తున్నాను అని స్పష్టంచేశాడు. ఆ భావాన్నే అన్నమయ్య అని ఆనతిచ్చె కృష?డు అర్జునునితో భూమిలోను జొచ్చి సర్వభూత ప్రాణులనెల్ల అంటూ ఆలపించాడు. ఆండాళ్ అమ్మవారు భూదేవి స్వరూపమని భక్తుల విశ్వాసం. విష?పత్నికి విశేష ఆరాధన. హిరణ్యాక్షుడనే రాక్షసుడు భూదేవిని చాపలా చుట్టి తీసుకెళ్లి సముద్రంలో దాక్కున్నాడు. అప్పుడు శ్రీమహావిష?వు వరాహమూర్తి అవతారమెత్తి ఆ దేవిని రక్షించాడు. అనంతరం భూదేవతకు ఇరవైనాలుగువేల శ్లోకాలతో కూడిన వరాహ పురాణాన్ని వినిపించాడు. సృష్టిక్రమం, మానవధర్మాలు, విష?మూర్తి ఉపాసన విధానం, శివపార్వతుల వృత్తాంతం, ధర్మశాస్త్రాలు, పుణ్యక్షేత్ర వర?నలు ఈ పురాణ ప్రత్యేకత. ఈ ఘట్టాన్నే గుర్తుచేస్తూ భద్రాచల రామదాసు దాశరథి శతకంలో నువ్వు వరాహ అవతారం దాల్చి భూమిని ఉద్ధరించావు. అలా నన్ను కూడా రక్షించు'అని వేడుకున్నాడు.

## పాస్టర్లకు ఏపీ ప్రభుత్వం గుడ్ ఫ్రైడే కానుక

గుడ్ ఫ్రైడే (ఏప్రిల్ 18) పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లోని పాస్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వేలాది మంది పాస్టర్లకు గౌరవ వేతనం విడుదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ప్రభుత్వ నిర?యంతో రాష్ట్రంలోని మొత్తం 8,427 మంది పాస్టర్లకు ప్రయోజనం చేకూరనుంది. వీరికి నెలకు రూ. 5,000 చొప్పున గౌరవ వేతనం చెల్లించనున్నారు. 2024 మే నెల నుంచి నవంబర్ నెల వరకు, అంటే ఏడు నెలల కాలానికి సంబంధించిన బకాయిలను ఒకేసారి విడుదల చేయాలని ప్రభుత్వం నిర?యించింది. దీని ప్రకారం, అర్హులైన ప్రతి పాస్టర్‌కు ఈ ఏడు నెలలకు కలిపి మొత్తం రూ. 35,000 గౌరవ వేతనం అందనుంది. గతంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తన 'యువగళం' పాదయాత్ర సమయంలో పలు సందరాల్లో పాస్టర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ సమావేశాల్లో, తమ కూటమి అధికారంలోకి వస్తే పాస్టర్లకు గౌరవ వేతనం అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవలి ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఇచ్చిన మాట ప్రకారం ఈ హామీని అమలు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# ఊపందుకున్న 'ఉపాధి' పనులు

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు జిల్లావ్యాప్తంగా ఊపందుకున్నాయి. జిల్లా హైదరాబాద్ నగరానికి చేరువలో ఉన్నప్పటికీ, ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మండుటెండల్లోనూ కూలీల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. జిల్లాలో వ్యవసాయ పనులున్నప్పటికీ జిల్లాలో గత నెలరోజులుగా ఉపాధి పనులు జోరుగా జరుగుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో రోజువారీగా 23,567 మంది కూలీలు పాల్గొంటున్నారు. ఏప్రిల్ నెలాఖరు నుంచి మే నెలాఖరు వరకు రోజువారీగా 35వేల మంది కూలీలు పనులు చేయనున్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదకూలీల కుటుంబాలకు 2025-26లో 100 రోజుల పని కల్పిస్తూ సుస్థిర ఆస్తుల కల్పన, గ్రామీణ పేదల జీవనోపాధుల వనరులను శక్తివంతం చేసేందుకు పనులు ఎంపికచేశారు. ఈ పథకం కింద పలు రకాల పనులు చేపట్టనున్నారు. కూలీలకు తగినట్లు నైపుణ్యంలేని పనులను, గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ, పనులను గుర్తించి బడ్జెట్‌ను రూపొందించారు. జిల్లాలో మొత్తం 17 మండలాలు ఉండగా, 428 గ్రామపంచాయతీలున్నాయి. జిల్లాలో మొత్తం జాబ్‌కార్డులు 1,43,143 ఉండగా, మొత్తం కార్డుల్లో వ్యక్తుల సంఖ్య 2,63,326, యాక్టివ్ జాబ్‌కార్డులు 88,564, యాక్టివ్ వేజ్ సీకర్స్ 1,26,498 మంది ఉన్నారు. 2024-25లో రూ.27.49 లక్షల మేరకు కూలీల బడ్జెట్‌ను రూపొందించగా, ఇప్పటివరకు రూ.29.81లక్షల వరకు చెల్లించారు. ఈ పథకం కింద పనులు చేపట్టేందుకు జిల్లావ్యాప్తంగా జాబ్‌కార్డులను జారీచేశారు. 32,33,056 పనిదినాలకు కూలీలకు దాదాపు రూ.96,99,16,800 బడ్జెట్‌ను రూపకల్పన చేశారు. అయితే మెటీరియల్ సంబంధించిన నిధులు అదనంగా ఉంటాయి. గ్రామాల్లో గుర్తించిన పనులను చేపట్టేందుకు అవసరమయ్యే నిధులపై అధికారులు గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించారు. ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంతవ్సరానికి జిల్లావ్యాప్తంగా 428 గ్రామపంచాయతీల్లో 32,33,056 పనిదినాలు కల్పించేందుకు ప్రణాళికను రూపొందించారు.

**చేపట్టనున్న పనులు** ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న పనులపై ఇప్పటికే గ్రామాలవారీగా సభలు నిర్వహించి ఎంపికచేశారు. వీటిలో నీటి సంరక్షణ పనులు.. వరుస సరిహద్దు కందకాలు, గాడి తవ్వకం, వంపులతో కూడిన కందకాలు, చతురస్రపు కందకాలు, డొల్ల సరస్సులు, కాలు అడ్డుకట్టలు, గండశిలల కరకట్టలు, సరస్సులు, చెరువులు ఊటచెరువులు, భూగర్భ అడ్డుకట్టలు, మట్టి ఆనకట్టలు, గ్రామాల్లో మొక్కలు నాటడం, చెక్‌డ్యాం నిర్మాణాలు, అడవుల పెంపకంతో కరువు నివారణ చర్యలు, గడ్డి భూమి అభివృద్ధి, రోడ్లు, కాల్వల పక్కన మొక్కల పెంపకం, బ్లాక్ మొక్కల పెంపకం సాగునీటి కాల్వలు, చిన్నతరహా సాగునీటి పనులు, పంట కాల్వల ప్రహరీల నిర్మాణం, చెరువుల పూడికతీతతో పాటు సాంప్రదాయ నీటి వనరుల ఆధునికీకరణ పనులు, వరద నియంత్రణ, గ్రామీణ రహదారుల నిర్మాణం, మట్టి, మొరం రోడ్లు, మురుగు కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణాలు, గ్రామీణ పారిశుధ్య చర్యలు తదితర పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**జాబ్‌కార్డులు ఉన్నవారందరికీ పని : నాగిరెడ్డి, డీఆర్డీవో**

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి కూలీలను ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రస్తుతం జిల్లాలో 23,567 మంది కూలీలు రోజువారీగా హాజరవుతున్నారు. మేలో మరో 10 వేల మంది అదనంగా హాజరవుతారు. జాబ్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే గ్రామాలవారీగా చేపట్టనున్న పనులపై గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనులను గుర్తించాం. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 32,33,056 పనిదినాలు కల్పించి, కూలీలకు దాదాపు రూ.96.99కోట్ల బడ్జెట్‌కు రూపకల్పన చేశాం. ఇప్పటివరకు జిల్లాలో రూ.29లక్షల పనులు చేపట్టాం.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు...

## 'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు

భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ న్యాయవ్యవస్థ పనితీరుపై, సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన కొన్ని తీర్పులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి, గవర్నర్‌లు బిల్లులను ఆమోదించడానికి సుప్రీంకోర్టు గడువు నిర్దేశించడాన్ని, అలాగే ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీ నగదు పట్టుబడిన ఘటనపై దర్యాప్తు జరుగుతున్న తీరును ఆయన బహిరంగంగా ప్రశ్నించారు. రాజ్యసభ ఇంటర్న్‌ల ఆరవ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ధన్‌ఖడ్, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, రాష్ట్రపతికి కోర్టులు ఆదేశాలు జారీ చేసే పరిస్థితి ఉండకూడదని అన్నారు. "రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని, సంరక్షిస్తానని, కాపాడతానని ప్రమాణం చేసిన రాష్ట్రపతి అత్యంత ఉన్నత స్థానంలో ఉంటారు. అలాంటిది ఇటీవల ఒక తీర్పు ద్వారా రాష్ట్రపతికి ఆదేశాలు జారీ అయ్యాయి. మనం ఎటువైపు వెళుతున్నాం? దేశంలో ఏం జరుగుతోంది?" అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 (సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు) న్యాయవ్యవస్థ చేతిలో 24 గంటలూ అందుబాటులో ఉండే 'అణు క్షిపణి'గా మారిందని, ఇది ప్రజాస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. న్యాయమూర్తులే చట్టాలు చేసే, కార్యనిర్వాహక విధులు నిర్వర్తించే, సూపర్ పార్లమెంటుగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోందని, వారికి చట్టం వర్తించకపోవడంతో జవాబుదారీతనం లోపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభ రెండోసారి ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్ నిరీ?త గడువులోగా నిర?యం తీసుకోవాలని, లేదంటే అవి చట్టాలుగా పరిగణించబడతాయని సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రపతి విధులు కూడా ఆర్టికల్ 201 ప్రకారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని ఆ తీర్పులో ధర్మాసనం పేర్కొంది. మార్చి 14-15 తేదీల్లో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు పట్టుబడిన ఘటనను కూడా ధంకర్ ప్రస్తావించారు. ఈ ఘటన మార్చి 21న ఒక పత్రిక కథనంతో గానీ వెలుగులోకి రాలేదని, ఈ జాప్యం ఆమోదయోగ్యమేనా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు నుంచి అధికారిక సమాచారం వచ్చిందని, అది తప్పు జరిగిందనే సూచనలు ఇచ్చిందని, విచారణ అవసరాన్ని నొక్కి చెప్పిందని అన్నారు. అయితే, నెల రోజులు గడిచినా ఈ కేసులో పురోగతి లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ దేశంలో ఎవరిపైనైనా, నాతో సహా ఏ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపైనైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. కానీ న్యాయమూర్తుల విషయంలో మాత్రం నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని పరిస్థితి ఉంది" అని ధన్‌ఖడ్ అన్నారు. రాజ్యాంగం ప్రకారం విచారణ నుంచి మినహాయింపు కేవలం రాష్ట్రపతి, గవర్నర్లకు మాత్రమే ఉందని, న్యాయమూర్తులకు ఈ రక్షణ ఎలా లభించిందని ఆయన ప్రశ్నించారు. "ఈ ఘటన నా ఇంట్లో జరిగి ఉంటే, దర్యాప్తు రాకెట్ వేగంతో జరిగేది. కానీ ఇప్పుడు కనీసం ఎడ్లబండి వేగంతో కూడా సాగడం లేదు" అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు.

## రెండు కూనలతో సహా చిరుత మృతిపై పవన్ కల్యాణ్ స్పందన

ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. వేటగాళ్లు అమర్చిన ఉచ్చులో చిక్కుకొని ఓ చిరుత ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనలో చిరుతతో పాటు దాని గరరేలోని రెండు కూనలు కూడా మృతి చెందడం అందరినీ కలచివేసింది. ఈ దారుణ ఉదంతంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందించారు. సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.వివరాల్లోకి వెళితే, అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పొన్నూటిపాళెం సమీపంలోని అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న పొలం గట్టుపై గుర్తుతెలియని వ్యక్తులు ఉచ్చును అమర్చారు. దురదృష్టవశాత్తు, ఆ మార్గంలో వచ్చిన ఓ ఆడ చిరుత ఆ ఉచ్చులో చిక్కుకుపోయింది. బయటపడేందుకు అది తీవ్రంగా ప్రయత్నించింది. దాదాపు 8 గంటల పాటు నరకయాతన అనుభవించిన ఆ చిరుత, చివరికి ప్రాణాలు విడిచింది. మరణించిన చిరుత గరరేతో ఉందని, దాని కడుపులో రెండు కూనలు కూడా ఉన్నాయని, అవి కూడా చనిపోయాయని అధికారులు గుర్తించారు. ఈ హృదయ విదారక ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించారు. క్షేత్రస్థాయి నుంచి అందిన ప్రాథమిక సమాచారం, శాఖాపరమైన నివేదికలను పరిశీలించిన ఆయన, ఘటన అనంతరం సంబంధిత అధికారులు ఎలా స్పందించారనే దానిపై నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఆదేశిస్తూ, పీసీసీఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్) చలపతిరావును విచారణ అధికారిగా నియమించారు.

# వైఎస్ జగన్ ను క్షేత్రస్థాయిలోకి వెళ్లనీయకుండా ఆటంకాలు

మంత్రాలయం ఏప్రిల్ 17 పల్లె వెలుగు (ప్రతినిధి) ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలకు వచ్చే హెలికాప్టర్ సంస్థలకు బెదిరింపులు. కేంద్రమంత్రి రామ్మోహన్ ఆఫీస్ ద్వారా చౌకబారు రాజకీయం. వైఎస్ జగన్ కు హెలికాప్టర్ ఇవ్వొద్దని కేంద్రమంత్రి ఆఫీస్ నుంచి బెదిరింపులు ఇప్పటికే జగన్ కు ప్రత్యేక విమానం ఇవ్వకుండా అడ్డుకున్న టీడీపీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఇంపార్టెంట్ నోట్. ఇలా చేస్తే మా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్న నడుచుకొంటూ ప్రజల దగ్గరకు వస్తాడు ప్రజా విశ్వాసం లేనివారు కుట్రలు మీద కుట్రలు చేస్తారు చంద్రబాబు గుండెలో రైళ్లు పరిగెత్తుతున్నాయి, జగన్ పై రామ్మోహన్ నాయుడుకి ఎందుకు అంత కోపమో తెలుసా. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతానికి పరిపాలనా రాజధానిని తీసుకురావడానికి జగన్ ప్రయత్నించాడు , విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగకుండా అడ్డుపడ్డాడు , శ్రీకాకుళం జిల్లాలో దశాబ్దాల తరబడి ఉన్న ఉద్దానం సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపాడు. అంతటితో ఆగక మూలపేటలో పోర్టుకు శ్రీకారం చుట్టాడు. మెడికల్ కాలేజీలు, గిరిజన యూనివర్సిటీలు , భోగాపురం ఎయిర్పోర్ట్ లాంటివి ఉత్తరాంధ్ర ప్రాంతానికి జగన్ తెచ్చాడు. ఉత్తరాంధ్ర వారికి డొక్క చింపితే అక్షరం ముక్క రాదని, గతంలో ఏబీఎన్ రాధాకృష్? చౌదరి రామ్మోహన్నాయుడుతో చెబుతుంటే అప్పట్లో రామ్మోహన్ నాయుడు ఒక నవ్వు నవ్వాడు. ప్రజలు అలా ఉంటేనే కదా. మారాజకీయ నాయకుల ఆటలు సాగుతాయన్నది రామ్మోహన్ నాయుడు నవ్వుకి ప్రధాన కారణం) అలాంటిది జగన్ అధికారంలోకి వచ్చాక బడులను , ఆసుపత్రులను బాగు చేసి, పేదవాడికి ఉన్నత విద్యను, వైద్యాన్ని చేరువ చేశాడు.గ్రామసచివాలయాలు,వాలంటీర్ వ్యవస్థను తెచ్చి గ్రామ స్వరాజ్యాన్ని జగన్ సుసాధ్యం చేశాడు ఇలా అభివృద్ధి చేస్తే ఎలా ? ప్రజలు ఎప్పుడూ వెనుకబడి , పేదరికంలోనే ఉండాలి , అప్పుడే కదా రాజకీయ నేతల ఇళ్లచుట్టూ ప్రదక్షిణలు చేస్తారు ? అందుకే రామ్మోహన్ నాయుడుకి జగన్ పై అంత కోపం. ఒక్క రామ్మోహన్ నాయుడుకి మాత్రమే కాదు, పేదలు ఎదగడాన్ని చూసి తట్టుకోలేని ఎందరో కుహనా మేధావులకు, నీచరాజకీయ నాయకులకు జగన్ వంటి సంస్కర్త నచ్చడు. వైఎస్ జగన్ పర్యటనలకు వచ్చే హెలికాప్టర్ సంస్థలకు బెదిరింపులు. కేంద్రమంత్రి రామ్మోహన్ ఆఫీస్ ద్వారా చౌకబారు రాజకీయం వైఎస్ జగన్ కు హెలికాప్టర్ ఇవ్వొద్దని కేంద్రమంత్రి ఆఫీస్ నుంచి బెదిరింపులు ఇప్పటికే జగన్ కు ప్రత్యేక విమానం ఇవ్వకుండా అడ్డుకున్న టీడీపీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.

# గర్భస్థల పిండం లింగ నిర్ధారణ నిషేధత చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి సమావేశం



అనంతపురం అర్బన్ ఏప్రిల్ 17 పల్లె వెలుగు

ఆడపిల్ల పుట్టిందంటేనే ఓ రకమైన మనసులో బాధ మీ అందరికీ కాదు కొంతమంది లక్ష్మీదేవి ఫోటో పుట్టింది అన్నట్టునే మనసులో దిగులు పడుతూ ఉంటారు బాధపడుతూ ఉంటారు. ఆడపిల్ల అంటే భారం వాళ్ల చదువులు, పెళ్లిళ్లు, వరకట్నాలు ఇవన్నీ కనబడతాయి. అలా ఆలోచించి కొంతమంది గరరేలోనే చంపేస్తారు దానిని మనవాళ్లు ముద్దుగా అబార్షన్ అని పేరు పెడతారు. దీనిని నివారించడానికి ప్రభుత్వాలు చాలా చట్టాలు చేశారు. కానీ జనాల్లో సరైన అవగాహన లేక మూర?త్వంతో గరస్థే లింగ నిర్ధారణ పరీక్షలు చేసి, అబార్షన్ కు పాల్పడుతుంటారు. ఇందులో భాగంగానే అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో బుధవారం గరస్థే పిండ లింగా నిదారణ నిషేధ చట్టంపై జిల్లా స్థాయి కమిటీ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇలా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఈ బి దేవి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ... జిల్లాలో లింగ నిష్పత్తిని ఆడపిల్లల పుట్టకను పెంచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిబ్బందికి వివరించారు. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.మనుషుల్లో స్వార్థం పెరుగుతూ ఉంది. జన్మించడానికి తల్లి కావాలి, ఆడుకోవడానికి చెల్లి కావాలి, జీవితానికి ఒక తోడు కావాలి, కానీ కూతురు వద్దనుకుంటారు. కొడుకు అయితే వంశోద్ధారకుడు, ఆడపిల్ల అయితే మారమనుకుంటారు. ఇది ఏ మాత్రం నిజం కాదు. ప్రభుత్వాలు ప్రజల్లో సరైన అవగాహన కల్పించాలని అందుకు స్వఛరేద సేవా సంస్థలు కూడా తమ వంతు ప్రయత్నం చేస్తుంటారు. “భేటీ బచావ్, బేటి పడావ్.”

# విద్యార్థులకు అగ్ని ప్రమాదాల పై అవగాహన సదస్సు



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 17 .పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్ని మాపక సేవల శాఖ, నంద్యాల అగ్నిమాపక కేంద్రము వారు అగ్నిమాపక వారోత్సవాల సందరరేగా గురువారం నంద్యాల పట్టణం లోని శ్రీ సంకల్ప ఒలంపియాడ్ స్కూల్, బాలాజీ కాంప్లెక్స్ నందు అగ్ని మాపక శాఖ వారోత్సవాలను జరుపుటకు గల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అగ్ని ప్రమాదాల పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది.అగ్ని అనగా నేమి, వాటి తరగతులు మరియు వాటిని నివారించే పద్ధతుల గురుంచి విద్యార్థులకు విపులముగా వివరించడమైనది. నివాస గృహాలు, గ్యాస్ గోడౌన్స్, గిడ్డంగులు, గ్రామీణ ప్రాంతాలు, కర్మాగారాలు, స్కూల్స్, హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్ అగ్ని ప్రమాదమునకు గురి అయినపుడు వాటిని నివారించే పద్ధతుల గురుంచి తెలియజేయడమైనది. గ్యాస్ లీకేజీ జరిగినప్పుడు సంభవించే అగ్నిప్రమాదాలను ఎక్షిటింగ్విషర్స్ సహాయంతో వాటిని ఎలా అదుపుచేయాలో తెలిపే పద్ధతులను ప్రాక్టికల్ డెమో ద్వారా చేసి చూపించడమైనది. రోడ్ యాక్సిడెంట్స్ సంభవించినపుడు వాహనాలలో ఇరుక్కున్నవారిని మరియు భవనాలు కూలిపోయినపుడు శిధిలాలకింద చిక్కుక్కున్నవారిని రక్షించుటకు సహాయ పడే పరికరాలతో ఎలా బయటికి



తీసుకురావాలో ప్రాక్టికల్ డెమో ద్వారా చేసి విద్యార్థులకు చూపించడమైనది. అలాగే పాఠశాల యాజమాన్యం వారికి మరియు విద్యార్థులకు కరపత్రాలను పంచడమైనది.ఈ కార్యక్రమములో నంద్యాల జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి బాలరాజు , సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బి. యోగేశ్వర రెడ్డి నంద్యాల అగ్ని మాపక కేంద్రం మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొనడమైనది.

# కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచిత సీట్లను సద్వినియోగం చేసుకోవాలి

## రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ విన్నపం



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 17 ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు, సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 2009 %ఋజు ాజు% విద్య హక్కు చట్టం ప్రకారం కార్పొరేట్ ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు వెనుకబడిన వర్గాల వారికి 25% ఉచిత సీట్లు కల్పిస్తూ ఈనెల 15 నుండి మే 12 వరకు సంబంధిత గ్రామ సచివాలయాల్లో వార్డు సచివాలయాల్లో అప్లై చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని దీనిని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గమనించి ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఒకటో తరగతిలో చేర్పించి మంచి భవిష్యత్తు కల్పించి విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం.....

# పరీక్షల్లో ఫెయిల్ అయితే, జీవితంలో ఫెయిల్ అయినట్లు కాదు: జిల్లా ఎస్పీ జగదీష్



అనంతపూరం అర్బన్ ఏప్రిల్ 17 పల్లె వెలుగు పరీక్షల్లో ఫెయిల్ అయితే, జీవితంలో ఫెయిల్ అయినట్లేనా? అలా అనుకుంటే ముందుకు పోలేము. గొప్ప గొప్ప వాళ్ళ చాలాసార్లు ఫెయిల్ అయిన తర్వాతనే వారిని విజయం వరించింది. చావు ఏ సమస్యకు పరిష్కారం కాదు. ఇదంతా ఎందుకంటే అనంతపురం జిల్లాలో ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాక ఆత్మహత్యలు, మిస్సింగ్ కేసులో నమోదయాయని జిల్లా జగదీష్ తెలిపారు. పరీక్షల్లో ఫెయిల్ అయితే జీవితంలో ఫెయిల్ అయినట్లు కాదని ఈ విషయాన్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలని తెలియజేశారు. పిల్లలు మానసిక ధైర్యన్ని కోల్పోవడం.. క్షణికావేశంలో తీసుకోవడం లాంటిది చేయరాదన్నారు. ఫెయిల్ అయిన పిల్లలకు తమ తల్లిదండ్రులు ధైర్యం చెప్పాలని తెలియజేశారు.

# బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 17 బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అందుకు ప్రోత్సహించిన వారు కూడా బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం రూల్స్ 2023 ప్రకారం శిక్షార్హులని డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు. గురువారం పట్టణంలో డోన్ మున్సిపల్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ స్థాయి బాల్య వివాహాల నిర్మూలనపై సమన్వయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు, వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు, వార్డ్ ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, సి డి పి ఓ, సూపర్వైజర్లు మరియు వార్డు రెవెన్యూ సెక్రెటరీల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందరరేగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు నిండి ఉండాలని అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని అంతలోపు పెళ్లి చేస్తే దాన్ని బాల్య వివాహముగా పరిగణించబడుతుందని అన్నారు. 18 సంవత్సరాలు లోపు వివాహం చేయడం వలన గర్భ సమయం లో చాలా సమస్యలు వస్తాయన్నారు . నిరక్షరాసులైన మహిళలకు అలాగే 8 నుండి 10వ తరగతి మధ్య చదువు ఆపేసిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు . వేసవి సెలవులలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అలా జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. మహిళా పోలీసులు, మెప్మా నుంచి ఆర్పీలు వీఆర్వో ,అంగన్వాడి ,ఆశా వర్కర్లు స్కూల్ టీచర్లు ప్రతి ఒక్కరు బాల్యమైన నిషేధ చట్టం గురించి అందరికీ అవగాహన కల్పించాలని చెప్పారు. పట్టణంలో వార్డు స్థాయి బాల్య వివాహాల నిషేధ మరియు పర్యవేక్షణ కమిటీలను తప్పకుండా ఏర్పాటుచేసి ప్రతినెల వాటిని నిర్వహించి బాల్యవివాహాలు లేని పట్టణంగా చేయాల్సిన బాధ్యత అందరి అధికారులపై ఉందని తెలిపారు. బాల బాలికల వయస్సు నిర్ధారణ వారి యొక్క జనన ధ్రువపత్రం లేదా స్కూల్ సర్టిఫికెట్ ద్వారానే పరిగణింపబడుతుందని, ఆధార్ కార్డులో ఉన్న వయసుని పరిగణించకూడదని తెలిపారు. అనంతరం జిల్లా బాలల సంరక్షణ విభాగం నుండి బాలల సంరక్షణ అధికారి కే.శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులకు బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 రూల్స్ 2023 ను ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ప్రతి వార్డు లో చైల్డ్ వెలేరే అండ్ ప్రొటెక్షన్ కమిటీనీ ప్రతినెల 1వ శుక్రవారం మరియు మూడవ శుక్రవారం వార్డ్ లలో మహిళా సంరక్షణ కార్యదర్శి నిర్వహించాలని తెలిపారు.ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన చూసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి , పోలీస్ హెల్ప్ లైన్100 కి, ఉమెన్ హెల్ప్ లైన్181 నంబర్లకు కాల్ చేసి చెప్పవచ్చు అన్నారు. చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. బాల్య వివాహాలను చేసిన, ప్రోత్సహించిన, హాజరైన వారిపై చట్టరీత్య శిక్షలు ఉంటాయని , లక్ష రూపాయలు జరిమానా మరియు రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు ఫోక్సో చట్టం వర్తిస్తుందని తెలిపారు. అలాగే పిల్లలని చెత్తకుప్పలో గాని, ఎక్కడైనా చిన్న పిల్లలను పారేసిన అటువంటి పిల్లలను మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నడపబడుతున్నటువంటి ప్రత్యేక దత్తత కేంద్రంలో ఉంచి ప్రభుత్వ సమస్త సి ఎ ఆర్ ఎ నిబంధన ప్రకారము పిల్లలను మంచి కుటుంబానికి దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శంషాద్ బేగం మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణకు ఒక ప్రణాళిక ద్వారా ముందడుగు వెయ్యాలని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా బాలికల చదువుకు కృషి చేయాలని తెలిపారు. కిషోర్ బాలికలతో గ్రూపులను తయారుచేసి బాలికలకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహనను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఇంతియాజ్ భాష మాట్లాడుతూ పోలీస్ శాఖ కూడా ప్రజలలో బాల్య వివాహాలు జరగకుండా చైతన్యం తీసుకొస్తున్నామని అలాగే మహిళా సంరక్షణ కార్యదర్శులు వార్డు స్థాయిలలో సమావేశాలు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు అలాగే బాల్య వివాహాలను ముందుగానే గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా చాలా వరకు బాల్య వివాహాలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పద్మ, పరమేశ్వరీలు పాల్గొన్నారు.



# బాటసారిని ఢీకొన్న బొలేరో వాహనం

## అక్కడికక్కడే మృతి చెందిన నల్లి పోగు చెన్నయ్య.

## చాకచక్యంగా వాహనాన్ని పట్టుకున్న ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు.



మర్రిపాడు ఏప్రిల్ 17 పల్లె వెలుగు: మర్రిపాడు మండలం బాట సమీపంలో ఎన్ హెచ్ 567 జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నల్లిపోగు చెన్నయ్య అనే వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల వివరాల మేరకు నల్లిపోగు చెన్నయ్య (55) రోడ్డు దాటే సమయంలో వేగంగా వస్తున్న బొలెరో వాహనం బలంగా ఢీకొనడంతో బాధితుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం తెలియజేయడంతో ఘటన ప్రదేశానికి చేరుకున్న ఎస్సై కాసుల శ్రీనివాసరావు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనాన్ని బ్రాహ్మణపల్లి టోల్ ప్లాజా వద్ద పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాసరావు అన్నారు. ప్రమాదంలో మృతి చెందిన నల్లిపోగు చెన్నయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.



# కియాలో 900 కార్ ఇంజన్ ల చోరీ.. 8 మంది (తమిలియులు) అరెస్ట్





పెనుగొండ సత్య సాయి జిల్లా ఏప్రిల్ 17 పల్లె వెలుగు క్రైమ్ న్యూస్ ఓ సామెత ప్రకారం ఏ దొంగతనమైన రంకుతనమైన ఎక్కువకాలం ధాగవు. ఎప్పుడోకప్పుడు బయటపడక తప్పదు. అప్పుడు దోచుకుంది, దాచుకుంది మొత్తం పోక తప్పదు. ఇందుకోసం దొంగతనాలు మోసాలు చేయడంలో ఏమాత్రం వివేకం లేదు . ఇదే క్రమంలో పెనుగొండ సమీపంలోని కియా పరిశ్రమలో 900 కార్ల ఇంజన్లు దొంగతనం కేసులో పురోగతి లభించింది. తమిళనాడుకు చెందిన 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారికి కోర్టు రిమాండ్ విధించడంతో పెనుగొండ సబ్ జైలుకు తరలించారు. విచారించిన తర్వాత మరి కొంతమందిని అరెస్ట్ చేసే అవకాశమున్నట్లు పోలీసు అధికారులు చెప్తున్నారు. దీని వెనకాల కీలకమైన వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అన్న కోణంలో దర్యాప్తు సాగుతోంది. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్లేరంట, కానీ మన పోలీసులు పట్టేస్తారు. ఇదే ఉత్సాహం సామాన్యుల విషయంలో కూడా చూస్తే బాగుంటుందని పలు మేధావులు, జనాలు భావిస్తున్నారు.

# దోమల నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి :డీ. యం.ఓ



అనంతపురం అర్బన్ ఏప్రిల్ 17 పల్లె వెలుగు ఎక్కడైతే శుభ్రత ఉండదో, ఈగలు దోమలు, రోగాలు సర్వసాధా రణము. దోమలు అంటేనే మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ మొదలైనవి... దోమల నిర్మూలనే లక్ష్యంగా పని చేయాలని డీఎంవో( డిస్టిక్ మెడికల్ ఆఫీసర్ ) ఓబులు తెలియజేశారు. ఈనెల 17 అనంతపురం జిల్లాలోని 64 గ్రామాలలో ఫైలేరియా వ్యాధి రక్త పూతల సర్వే నిర్వహించాలన్నారు. జిల్లా డిఎంహెచ్వో కార్యాలయంలో సబ్ యూనిట్ ఏరియా అధికారుల సమావేశం నిర్వహించారు. ఒరిజినల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ.... గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలలో అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

# ఏపీ వాట్సాప్( 95523 00 009 ) గవర్నన్స్ సేవలను ఉపయోగించుకోవాలి: జిల్లా జిల్లా వినోద్ కుమార్

అనంతపురం అర్బన్ ఏప్రిల్ 17 పల్లె వెలుగు సైన్స్ అండ్ టెక్నాలజీ ఈ రోజుల్లో బాగా పెరిగిపోయింది. సెలోఫోన్లోని అన్ని పనులు జరిగిపోతున్నాయి. ఫుడ్ ఆర్డర్ చేయడం నుంచి ఆన్లైన్ షాపింగ్ వరకు. అలాంటప్పుడు ప్రభుత్వ పరిపాలనలో కూడా సెల్ ఫోన్లు ఎందుకు జరగకూడదు. ఎందుకంటే, ఇంతవరకు ఆఫీసులో చుట్ట మీసేవ,మా సేవ, అంటూ గంటలకు ఇంటర్నెట్ సెంటర్లలో వేచి ఉండవలసి వచ్చేది. కానీ రోజులు మారాయి. జొమాటో, ప్రభుత్వ సేవలు కూడా సెలోఫోన్లో అందుబాటులో వస్తే ఎంత బాగుండేది అనిపించేది. ఇప్పుడు ఆ కల నిజం కాబోతుంది. ఇందులో భాగంగానే ప్రదేశ్ ప్రభుత్వం వాట్సప్ సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని జిల్లా వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కానారేన్స్ హాల్లో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ సేవలకు జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి మిత్ర ( వాట్సప్ గవర్ననెన్స్)95523 00 009 కు హాయ్ మెసేజ్ ను టైప్ చేసి పంపించి హాయిగా సేవలను వద్ద పొందవచ్చునని తెలియజేశారు.

# దీర్ఘంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వదిలిపెట్టకుండా చర్యలు తీసుకోవాలి



అనంతపురం అర్బన్ ఏప్రిల్ 17 పల్లె వెలుగు అనంతపురం జిల్లాలో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న సంక్లిష్ట ఆర్థిలను వదిలి పెట్టుకోకుండా నిర?యాత్మకమైన చర్యలు తీసుకోవాలని ఇలా కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులకు ఆదేశించారు. గుంతకల్లు రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ కానారేన్స్ నిర్వహించారు. రామస్థాయిలో నాణ్యత గా సమస్యలను పరిష్కరించాలన్నారు. వీఆర్వో, విలేజ్ సర్వేర్లు, గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.

# ధర్మవరం రైల్వే రూట్ లో ట్రాక్ పనులు... కొన్ని రైళ్లు రద్దు.



ధర్మవరం సత్య సాయి జిల్లా ఏప్రిల్ 17 పల్లె వెలుగు ధర్మవరం రైల్వే స్టేషన్ లో పుట్టపర్తి- తిరుపతి కనెక్షన్ పాయింట్స్, పాయింట్ చేంజింగ్ పనులు బుధవారం మొదలయ్యాయి. దీంతో గుంతకల్- తిరుపతి, తిరుపతి- కదిరి దేవరపల్లి, ప్యాసింజర్ రైళ్లు బుధవారం మే 17 నుంచి రద్దయ్యాయి. ఈ మార్గంలో వెళ్లే మరిన్ని రైళ్ళను గుత్తి మీదుగా రేణిగుంట్లకు మళ్ళించారు. ఇక నర్సాపూర్ ఎక్స్ప్రెస్ కదిరి -నర్సాపూర్ మధ్య రాకపోకలు సాగుతాయి.

# కర్నూలు గోదాగోకులం నందు 2వేల మందితో విష్ణు సహస్రనామ పారాయణం

**కర్నూలు. ఏప్రిల్ 17 . పల్లె వెలుగు ):** మహామహోపాధ్యాయ కవిశాబ్దిక కేసరి, ఉభయ వేదాంత పండితులు శాస్త్ర రత్నాకర, సత్సంప్రదాయ పరిరక్షణ సభ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రీరంగం నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్య స్వామి వారి శత జయంతి వేడుకల సందర్భంగా గత నాలుగు రోజులుగా కర్నూలు శివారులోని గోదాగోకులం నందు జరుగుతున్న శ్రీమద్రామాయణ మహా యజ్ఞం అత్యంత వైభవంగా జరుగుతున్నదని శత్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ అన్నారు. గోదాగోకులం నందు గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రఘునాథ ఆచార్యుల వారి విద్వత్తు అసామాన్యం. ఇరవై ఒక్క సంవత్సరాల వయస్సులో సమస్త వేద ధర్మశాస్త్రాల పాండిత్యాన్ని ఆపోసన పట్టి దేశంలోని పండితులందరికీ బహిరంగచర్చకు రమ్మని సవాలు విసిరిన ధీశాలి. మహా పండితులకు శ్రీ భాష్యాన్ని ముమ్మారు ప్రబోధించిన విద్వత్ శిరోమణి. శ్రీ విష? సహస్రనామావళికి తెలుగులో 1200 పుటలతో విస్తృతమైన వ్యాఖ్యను సామాన్య మానవులకు సైతం అర్థమయ్యేలా రచించిన సాహితీ దిగ్గజం. 95 సంవత్సరాల వయస్సులో కూడా అసాధారణ జ్ఞాపక శక్తిని కలిగి సంస్కృత తెలుగు సాహిత్య ధార్మిక గ్రంథాలలోని అనేకమైన సందేహాలను తీర్చి, సనాతన ధార్మిక సంప్రదాయక జీవన విధానాల గురించి మార్గోపదేశం చేసిన మహానుభావులు. వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా గీత నాలుగు రోజులుగా నిర్వహించబడుతున్న శ్రీ రామాయణ మహా యజ్ఞ పూరా?హుతి వారి తిరు నక్షత్ర పవిత్ర తిథి సందర్భంగా శుక్రవారం నిర్వహించబడుతోంది. రామాయణాన్ని విశ్వ శ్రేయః కావ్యంగా అభివరి?ంచి అత్యంత ప్రచారం కల్పించిన వారి జయంతి సందర్భంగా శ్రీమద్రామాయణ మహాయజ్ఞం నిర్వహించటము, అందులో భాగంగా రామాయణాన్ని గురించినటువంటి విభిన్న అంశాల పైన ప్రవచకులచే ప్రసంగాలు ఇప్పించటము జరుగుతున్నది. చివరి రోజున శుక్రవారం నాడు దేశవ్యాప్తంగా వివిధ పీఠాధిపతులు, స్వామీజీలు, ముప్పది మందికి పైగా ఉభయ వేదాంత పండితులు పాల్గొని రఘునాథాచార్యుల వారి జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవలసిన ఆవశ్యకతను, వారి విశిష్టతను వివరిస్తూ వారికి నివాళులర్పిస్తారు. ఇంతటి పరమ పవిత్రమైన కార్యక్రమంలో 2000 మందికి పైగా భక్తులచే విష? సహస్రనామ పారాయణం కూడా నిర్వహించబడుతోంది. లోకకల్యాణకారకమైన ఈ కార్యక్రమంలో నగర వాసులంతా అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని గోదా రంగనాథ స్వామి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరికీ భోజనాలతో పాటు శ్రీ గోదా రంగనాయికి ప్రసాదాన్ని భక్తులందరికీ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రయాగ్రాజ్ నుండి రాఘవ ప్రపన్న జీయర్ స్వామీజీ, త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామీజీ, త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామీజీ, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, శ్రీమద్రామాయణ ప్రవచన యజ్ఞ సమన్వయకర్త డాక్టర్ తొగట సురేశ్ బాబు, గోదాపరివారం సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, పెరుమాళ్ళ బాలసుధాకర్, వేముల జనార్ధన్, ఇటిక్యాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాశ్, లింగం రవి, సురేష్, తలుపుల శ్రీనాథ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, చిత్రాల వీరయ్య, వేముల పవన్ కుమార్, డాక్టర్ నాగనారాయణ రావుపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గురువారం జరిగిన శ్రీమద్రామాయణం విశిష్టతపై హిందీ అధ్యాపకులు యం. పార్వతి, తెలుగు ఉపాధ్యాయిని పసుపులేటి నీలిమ, అవధాని డాక్టర్ గంగుల నాగరాజు, యం గోపాలా చార్యులు, తదితరులు ప్రవచించారు.




# వైసీపీ నేతల గోదాముల్లో అక్రమ రేషన్ బియ్యం,

## అవాక్కయిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి,



**కల్లూరు పల్లె వెలుగు** ...రెవిన్యూ, పోలీస్ అధికారులు. ఉమ్మడి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నా వైసీపీ నేతల అక్రమ రేషన్ బియ్యం దందా పాణ్యం మండలం కాటసాని రాంభూపాల్ రెడ్డి గోరుకల్లు తాండ లో అక్రమంగా నిల్వ ఉంచిన 500 రేషన్ బియ్యం,అలాగే తమ్మరాజుపల్లె గ్రామం లో కూడా అక్రమంగా నిల్వ ఉంచిన 1000 క్వింటాల్ల రేషన్ బియ్యం అక్రమ గోదాములపై బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వయాన అధికారులతో కలిసి మెరుపు దాడి చేశారు. 1500 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం సిజ్, పాణ్యం ఎం ఆర్ ఓ కు స్వాధీనం చేసిన అక్రమ రేషన్ బియ్యం ఈ మెరుపు దాడుల్లో సివిల్ సప్లయ్ స్టేట్ డైరెక్టర్ మహేష్ నాయుడు పాణ్యం ఎస్ ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, సుగాలి మెట్ట విఆర్వో బిరేంద్ర ల సమక్షంలో గోదాముల తాళాలు తీసిన అధికారులు, అక్రమ బియ్యం స్థాక్ నిల్వలు చూసి అవాక్కు అయిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక మేజిస్ట్రేట్ల గౌరవ వేతనం పెంపు

## -రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి . ఏప్రిల్ 17 .పల్లె వెలుగు ):** రాష్ట్రంలోని ప్రత్యేక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ %ఞ%క్లాస్-2%ఠ% ల గౌరవ వేతనాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ మేరకు గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రత్యేక మెజిస్ట్రేట్లకు పెంచిన గౌరవ వేతనం కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ల గౌరవ వేతనాన్ని నెలకు రూ. 30000 నుంచి రూ. 45000 కు పెంచినట్లు అలాగే రవాణా ఖర్చుల నిమిత్తం మరో రూ. 5000 మొత్తాన్ని నెలకు చెల్లించనున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఇందులో ముఖ్యమైన విషయం గౌరవ వేతనం పెంపుదల2019 ఏప్రిల్ 1వ తేదీ నుంచి వర్తించేటట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# పాస్టర్ల గౌరవ వేతనంకు రూ. 30 కోట్లు విడుదల



**అమరావతి . ఏప్రిల్ 17 . పల్లె వెలుగు ):** రాష్ట్రంలోని పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపు కోసం రూ. 30 కోట్లు బడ్జెట్ ను మైనారిటీ సంక్షేమ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 2024 మే నెల నుంచి నవంబరు వరకు(7 నెలలు) పాస్టర్లకు గౌరవ వేతనాలు చెల్లింపు కోసం ఈ మొత్తాన్ని విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు త్వరలోనే క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారి వారి బ్యాంక్ అకౌంట్లకు గౌరవ వేతనాన్ని జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గుడ్ ఫ్రైడే ముందు రోజున ప్రభుత్వం పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాలు చెల్లింపు కోసం రూ. 30 కోట్లు మొత్తాన్ని విడుదల చేయడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నదని అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవులందరికీ శుభాకాంక్షలను మైనారిటీ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.



# అధునాతన ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను , హెల్మెట్ అవగాహన ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించిన. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





## ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలి. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే 60 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చు... జిల్లా ఎస్పీ.

**కర్నూలు పల్లె వెలుగు .** ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు, రహదారి భద్రత నిబంధనల పై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన ర్యాలీ, అధునాతన ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను కర్నూలు స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ... సామాజిక భాధ్యత కలిగిన దాతల సహాకారంతో ట్రాఫిక్ నియంత్రణకు కర్నూలు మెడికవర్ హాస్పిటల్ 35 బారికేడ్స్ , మైపర్ ఫార్మసి కళాశాల 10 బారికేడ్స్ , కెనరా బ్యాంక్ 5 బారికేడ్స్ మొత్తం 50 అధునాతన బారికేడ్స్ ను అందజేశారన్నారు. వారికి ధన్యవాధాలు తెలియజేస్తున్నామన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్స్, హాస్పిటల్స్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ పై అవగాహన కల్పించే 40 పెద్ద స్టిక్కర్స్ ను అతికిస్తారన్నారు. ఈ స్టిక్కర్స్ ఓవర్ స్పీడ్ చేయకూడదని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వావాహనాలు నడపాలని, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించకూడదని అవగాహన కల్పించే విధంగా ఉంటాయన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే 60 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చున్నారు. రాంగ్ రూట్ లలో వెళ్ళకూడదన్నారు. పుట్ పాత్ ఆక్రమణలకు పాల్పడకూడదన్నారు. ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహాకరించాలన్నారు. ఎండకాలంలో ట్రాఫిక్ సిబ్బంది గంటలకొద్ది ఎండ వేడిని తట్టుకుంటూ తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందని సూర్యుడి తాపం నుంచి రక్షణ, ఉపశమనం పొందేందుకు టోపిలు , వాటర్ బాటిల్స్, గ్లూకోజ్ ప్యాకెట్స్ ను అందజేశామన్నారు. అనంతరం బారికేడ్స్ దాతలైన మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. మహేశ్వరరెడ్డి, మేనేజర్ ఖాధర్ భాషా, మైపర్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ , కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ లకు జిల్లా ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు, ప్రసాద్, సిఐలు మన్సురుద్దీన్, తేజమూర్తి, అబ్దుల్ గౌస్, ఆర్ ఎస్సై హుస్సేన్ కర్నూలు ట్రాఫిక్ పోలీసులు, కర్నూలు పట్టణంలోని షోరూమ్ ల సిబ్బంది, మెపర్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఉన్నారు.



# పిహెచ్ సి లో సిహెచ్ఓలు నిరసన.



**బేతంచెర్ల ఏప్రిల్ 17( పల్లె వెలుగు** బేతంచెర్ల మండల పరిధిలో ఆర్ఎస్ రంగాపురం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖలోని ఎన్ఎచ్ఎం కింద సిహెచ్ఓ లుగా పనిచేస్తున్న గత 2సంవత్సరములుగా జీత భత్యాలా విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని ఇందుకు సంభందించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్ఎస్ రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది పిహెచ్సి లో ఉన్న అందరూ నిరసన కార్యక్రమం లో పాల్గొనుట జరిగింది. భాస్కర్, ఆచారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో వ్యాపార దృక్పథం పెంపొందించే పద్ధతులపై అవగాహన



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 17 . పల్లె వెలుగు :** శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వ ర్యంలో ఎంత్ర ెప్రెన్యూ రియల్ ఎకో సిస్టమ్ అనే అంశంపై ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు స్టార్టప్, ఆవిష్కరణల ప్రాధాన్యత, విద్యార్థులలో వ్యాపార ద ృక్పథం పెంపొందించే పద్ధతులపై అవగాహన పొందారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి కు చెందిన ప్రఖ్యాత విద్యావేత్త ప్రొఫెసర్ డా. టి. రమశ్రీ విచ్చేసి ముఖ్య అభ్యాసాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, "నేటి విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురు చూసే వారు కాకుండా, ఉద్యోగాలను స ృష్టించే నాయకులుగా ఎదగాలి. ఉపాధ్యాయులు ఈ మార్పుకు మార్గదర్శకులవ్వాలి" అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు ఉపాధ్యాయుల ఆలోచనా ధోరణిలో మార్పు తీసుకువచ్చి, విద్యార్థులలో ఆవిష్కరణలు, పరిశోధన, స్టార్టప్ భావనలకు మార్గం చూపుతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని డా. వై. మల్లికార్జునరావు , విభాగాధిపతి, మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి. నాగమణి సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల్లోని విద్యా అభ్యాసాన్ని నూతన దిశగా మార్చి, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శిగా నిలిచింది.

# పరీక్షలు మార్కులే జీవితమా?




## విద్యార్థుల మానసిక స్థిరతపై అవగాహన కార్యక్రమం జి సి డి ఒ నాగ సువచల

**కొత్తపల్లి పల్లె వెలుగు :** నంద్యాల జిల్లా కెరీర్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ కొత్తపల్లి హైస్కూల్లో "పరీక్షలు మార్కులే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం నంద్యాల జిసిడిఓ నాగ సువర్చాలా గారి నేత ృత్వం వహించారు. 10వ తరగతి విద్యార్థులకు రాబోయే పరీక్షల, ఫలితాల పట్ల మానసికంగా ద ృఢంగా ఉండేలా ప్రోత్సహించడంతో పాటు, కేవలం పరీక్షలు మరియు మార్కులకే ప్రాధాన్యత ఇవ్వకుండా జ్ఞానాసంపాదన, క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల వంటి లక్షణాలు జీవిత విజయానికి కీలకమని సూచించారు అలగే. అభిరుచులు, సామర్థ్యాలను అంచనా వేసుకుని విద్యార్థులు కోర్సులను ఎంపిక చేసుకోవాలని, ఆశించిన స్థాయిలో మార్కులు రాకపోయినా ఒత్తిడికి గురికాకుండా మరింత క ృషిచేసి విజయం సాధించవచ్చని మెంటల్ హెల్త్ కౌన్సిలర్లు శ్రీరామ్, నాగన్న, సునీత వివరించారు. విద్యార్థుల జీవిత లక్ష్యాలను సాధించేందుకు మార్గదర్శనం అందించడం జరిగింది కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ క ృష?బాయి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మండల విద్యాధికారి కి వినతి పత్రం అందజేత



**డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 17** బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఉచిత విద్య హక్కు చట్టం 2009 12(1) సి ప్రకారం రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ద ృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కూడా ఉన్నతమైన విద్య ను పొందాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్ని కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యాహక్కు చట్ట ప్రకారం 25% ఉచిత విద్యను అందించాలని తప్పనిసరిగా అమలు చేసినప్పటికీ కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులు కచ్చితంగా కట్టాలని ఒత్తిడి చేస్తున్న పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకొని ఆ స్కూళ్లకు నిబంధనలను పాటించకుండా ధిక్కరించిన స్కూల్ లను సీజ్ చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్ డిమాండ్ చేశారు. ఉచిత ప్రవేశం పొందిన విద్యార్థుల ను మిగతా విద్యార్థులకు దూరంగా కూర్చోబెట్టి చదువులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై విద్యాధికారులు సమగ్ర విచారణ చేసి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంబంధిత జిల్లా అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమాలు ఉద ృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి కార్పొరేట్ ప్రైవేటు స్కూళ్లకు విద్యకు చట్టంపై ఆర్టిఈ ప్రకారం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఉచిత విద్య పొందిన ప్రతి విద్యార్థి నుండి ఎటువంటి ఫీజులు అసలు చేయరాదని వాళ్ళకి ఇప్పటికే తెలియజేశాం అటు ఏమైనా జరిగినచో మా ద ృష్టికి తీసుకురండి తప్పకుండా ఆ స్కూలపై చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచపోగుల సుదర్శన్, అబ్రహం, రాజు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోండి : సిఎస్



**కర్నూలు పల్లె వెలుగు** .ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు.గురువారం రాష్ట్ర సచివాలయం నుండి తాగునీటి సరఫరాకు సంబంధించిన వేసవి కార్యాచరణ ప్రణాళిక,స్వరా?ంధ్ర,స్వచ్ఛారేధ్ర కార్యక్రమాలపై జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వేసవి నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉన్న 332 మండలాల్లోని 3వేల 438 ఆవాసాలను గుర్తించి 67.31 కోట్ల రూ.లతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేడి వాతావరణ పరిస్థితులు,వేడి గాలులు వీచే అవకాశం ఉందని కావున వేడి గాలుల పరిస్థితులను అధికమించేందుకు తగిన సంసిద్ధత ముందు జాగ్రత్త కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలక్టర్లకు సిఎస్ సూచించారు. కరువు ప్రభావిత మండలాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడంతో పాటు అవసరమైన చోట్ల ప్రైవేట్ తాగునీటి వనరులను అద్దెప్రాతిపదిక తీసుకుని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలని ఆదేశించారు.అంతేగాక తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, మరమ్మత్తులు,తాగునీటి చెరువులను నీటితో నింపడం,చేతి పంపులకు మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు క ృషి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర,జిల్లా స్థాయిలో ప్రత్యేక మానిటరింగ్ సెల్ లను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి సకాలంలో వాటిపై స్పందించి తక్షణం పరిష్కరించాలని సిఎస్ ఆదేశించారు.అదే విధంగా తాగునీటికి సంబంధించి పబ్లిక్ గ్రీవియెన్స్ రిడ్రస్సల్ సిస్టమ్(పిజిఆర్ఎస్),వివిధ ప్రసార మాద్యమాలు,కరువు మానిటరింగ్ సెల్,కాంటాక్ట్ సెంటర్ టోల్-ఫ్రీ నంబర్ - 1902 ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించి వాటిని సకాలంలో పరిష్కరించాలని సిఎస్ ఆదేశించారు. అదే విధంగా పట్టణ ప్రాంతాల్లోను ఎక్కడా తాగునీటికి ఇబ్బంది రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులను పూర్తిగా నీటితో నింపాలని జలవనరుల శాఖతో సమన్వంయం చేసుకుని కాలువలకు అడ్డుకట్ట వేసి చెరుకువులకు నీటిని మళ్ళించి వాటిని పూర్తిగా నీటితో నింపాలని అన్నారు.భూగర్ జల ఆధారిత ప్రాంతాల్లో బోర్ బావులను ఫ్లష్ చేయడం,లోతు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.చేతి పంపులు,పవర్ బోర్ లకు తక్షణ మరమ్మత్తులు నిర్వహించి అవి సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని చెప్పారు.ఇదే సమయంలో అన్నిమంచినీటి పంపిణీ లైన్లు,పంపింగ్ మెయిన్‌లను పూర్తిగా తనిఖీ చేసి నీటి లీకేజీలను అరికట్టాలని,విద్యుత్ అంతరాయం కలిగితే నీటి సరఫరాలో ఆటంకం కలగకుండా స్టాండ్ పై జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. తాగునీటికి ఇబ్బంది గల ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలన్నారు. తాగునీటి పొదుపుగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించాలని చెప్పారు.ప్రతి పట్టణ స్థానిక సంస్థలోను తాగునీటికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సకాలంలో పరిష్కరించేందుకు వీలుగా ఫిర్యాదుల సెల్ ను ఏర్పాటు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అంతేగాక ధాతలు,ఇతర సంస్థల సహకారంతో అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.నీటి కాలుష్యం వల్ల వ్యాధులు ప్రభల కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలక్టర్లను సిఎస్



ఆదేశించారు. అనంతరం స్వరా?ంధ్ర,స్వచ్ఛారేధ్ర కార్యక్రమాలపై ఆయన సమీక్షిస్తూ ప్రతినెలా స్వచ్ఛారేధ్ర దినోత్సవాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా కార్యాలయాలు,పరిసరాలన్నిటినీ పరిశుభ్రంగా ఉంచేందుకు క ృషి చేయాలని సిఎస్ విజయానంద్ చెప్పారు.ముఖ్యంగా వివిధ ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్ధాల(ఇ-వేస్ట్)సక్రమ నిర్వహణపై ప్రత్యేక ద ృష్టి సారించాలని దీనిపై ప్రజల్లో తగిన అవగాహన కల్పించాలని సూచించారు.ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఈ-వ్యర్థాల సేకరణపై శిక్షణ ఇవ్వాలని తద్వారా ఈ-వ్యర్థాలను అన్ని విభాగాలలో గుర్తించి వాటిని సక్రమంగా పారవేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. వారానికి ఒకసారి ఈ-వ్యర్థాల సేకరణ కార్యక్రమాలల్లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని చెప్పారు.ఈ-వ్యర్థాల ప్రాసెసింగ్‌పై సాంకేతిక సహకారాన్ని అందించేందుకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తగిన తోడ్పాటును అందిస్తారని తెలిపారు.ఈ-వ్యర్థాలను ఎక్కడిపడితే అక్కడ పారవేయడం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు పోస్టర్లు, కరపత్రాలు,ప్రకటనలు,సోషల్ మీడియా ద్వారా ప్రసారం చేసి ప్రజలకు అవగాహన కలిగించాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు. ఈవీడియో సమావేశంలో జిఏడి ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా,ఎండి ఎపిఐఐసి,పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్,స్వచ్ఛారేధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొనగా వర్చువల్ గా వివిధ జిల్లాల కలక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. (జారీ చేసిన వారు:డైరెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం)

# క్రికెట్ ఆడి సిబ్బందిని ఉత్సాహపరిచిన కర్నూలు రేంజ్ డిఐజి, కర్నూలు జిల్లా ఎస్పీ



**కర్నూలు పల్లె వెలుగు** క్రీడలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుందని , పోలీసుల విధి నిర్వహణ ఒత్తిడిని ఎదుర్కోనేందుకు క్రీడలు ఎంతో దోహదపడుతాయని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు తెలిపారు. ఈ సంధర్భంగా గురువారం కర్నూలు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ మైదానంలో ఎపిఎస్పీ ఎస్డిఆర్ ఎఫ్ పోలీసులకు మరియు సివిల్, ఎఆర్ పోలీసులకు నిర్వహించిన పోలీసు జట్ల మధ్య నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ ను కర్నూలు రేంజ్ డిఐజి , కర్నూలు జిల్లా ఎస్పీ లు కలిసి ప్రారంభించారు. క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. కర్నూలు జిల్లా సివిల్, ఎఆర్ పోలీసుల జట్టు కు కెప్టెన్ గా కర్నూలు రేంజ్ డిఐజి వ్యవహరించారు. ఎపిఎస్పీ ఎస్డీ ఆర్ ఎఫ్ పోలీసులకు జట్టుకు కెప్టెన్ గా కర్నూలు జిల్లా ఎస్పీ వ్యవహరించారు. ఇరు జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ డ్రా గా ముగిసింది. ఈ సంధరరేగా కర్నూలు రేంజ్ డిఐజి , జిల్లా ఎస్పీ లు మాట్లాడుతూ...శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం విధుల్లో ఉండే సిబ్బందికి క్రీడలు నూతనోత్సహాన్ని ఇస్తాయన్నారు. క్రీడలతో శారీరక ధ ృడత్వానికి, ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. గెలుపు , ఓటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ అడిషనల్ కమాడెంట్ నాగేంద్రరావు, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్ ఎస్ . ఎం. భాషా, సుధాకర్ రెడ్డి, రవికిరణ్ , వెంకటరమణ, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు,



సివిల్, ఎఆర్, ఎపిఎస్పీ ఎస్డీఆర్ ఎఫ్ పోలీసులు ఉన్నారు.

# హజ్ యాత్రికులకు వసతుల కల్పన

## -వ్యాక్సినేషన్ ప్రారంభించిన మంత్రి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 17 పల్లె వెలుగు ):**ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు అందరికి ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం నంద్యాలలోని నేషనల్ పీజీ కళాశాలలో జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు, నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్ అధ్యక్షతన హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత ఏడాది రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు1630 మంది యాత్రికులు వెళ్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ సెంటర్ల నుంచి వివిధ దశల్లో హజ్ కు బయలుదేరడం జరుగుతుందని అన్నారు.ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు సలహాలు,సూచనలు పూర్తిస్థాయిలో అందిస్తూ పవిత్ర హజ్ యాత్ర దిగ్విజయంగా జరిగేలా నంద్యాల జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ చేస్తున్న సేవలు అభినందనీయమని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మొదటి దఫా లో హజ్ కి వెళ్లే ప్రయాణికులకు వ్యాక్సినేషన్ ను మంత్రి ఫరూక్ ప్రారంభించారు. అనంతరం హజ్ యాత్రకు ఉపయోగపడే విధంగా ప్రత్యేకంగా తయారుచేసిన బ్యాగ్ లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

**ఉర్దూ భాష ప్రాముఖ్యతపై పోస్టర్ విడుదల** ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమి ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివ ృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉర్దూ భాష ప్రాముఖ్యత పై రూపొందించిన వాల్ పోస్టర్లను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆవిష్కరించారు. ఈ




సందరరేగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ భాష మన దేశ భాష అని, గంగ జమున తేహజీబ్ కు (హిందూ, ఇస్లామిక్ సంస్క ృతిక సమ్మేళనానికి) ఉర్దూ భాష ఒక అత్యున్నత ప్రతీక అని అన్నారు. ఉర్దూ భాష ఒక ప్రాంతం, ఒక వర్గం, ఒక మతానికి చెందినది కాదని, ఇది మన అందరి భాష అని పేర్కొన్నారు. మనందరం ఉర్దూ భాషను నేర్చుకోవడం, మాట్లాడడం నేర్చుకొని అందులోని మాధుర్యాన్ని చవిచూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ మహమ్మద్ గౌస్ పీర్, నేషనల్ కళాశాలల ఏవో రఫీ అహ్మద్,హాఫీజ్ అమ్జద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఆ గ్రామంలోని అందరికీ పాదరక్షలు పంపిన డిప్యూటీ సీఎం పవన్..

అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ నెల 7వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం ఆదివాసీ గ్రామం పెదపాడులో పర్యటించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో పాంగి మిత్తు అనే వ ృద్ధురాలు నడుచుకుంటూ వచ్చి పవన్‌కు స్వాగతం పలికారు. ఆమె కాళ్లకు చెప్పులు లేకున్నా నడిచి వచ్చి తనకు స్వాగతల పలకడం చూసిన డిప్యూటీ సీఎం చలించిపోయారు. దాంతో వెంటనే ఉపాధి హామీ సిబ్బందితో చెప్పి... గ్రామంలో మొత్తం ఎంతమంది ఉంటారు, వారికి ఏ సైజు చెప్పులు అవసరమో సర్వే చేయించారు. గురువారం ఆయన కార్యాలయ సిబ్బందితో 345 మందికి పాదరక్షలు పంపారు. నిన్న రాత్రి పెదపాడు గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి డిప్యూటీ సీఎం కార్యాలయం సిబ్బంది బోయిపల్లి పవన్‌తో పాటు బ ృంద సభ్యులు, స్థానిక గ్రామ సర్పంచ్ వెంకటరావు వాటిని పంపిణీ చేశారు. దీంతో తమ కష్టం తెలుసుకుని, దాన్ని తీర్చినందుకు గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తూ, పవన్‌కు క ృతజ్ఞతలు తెలిపారు. కొత్త చెప్పులు వేసుకుని గిరిజన



మహిళలు చిరునవ్వులు చిందించారు.

# ప్రతిభకు ( ఎస్. ఐ. రాజశేఖర్ రెడ్డి)ప్రశంస పత్రం




**అనంతపురం అర్బన్ 17 పల్లె వెలుగు** అనంతపురం జిల్లాలో చైన్ స్నాచర్స్ ప్రజల కు కంటిమీద కునుకు లేకుండా చేశారు. పోలీసులకు ఒక సవాల్ గా మిగిలిపోయింది.. పోలీసులకు సవాళ్లు కొత్తయింకాదు పోలీస్ అంటేనే సవాలు... సవాలు అంటేనే పోలీసు... అనంతపరం జిల్లాలో చైన్ స్నాచింగ్ కి పాల్పడుతున్న ముఠాలను అరెస్ట్ చేసి న పోలీసులను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు. అంతపురం రూరల్ సీఐ శేఖర్, 4వ పట్టణ సీఐ సాయినాథ్, సిసిఎస్ ఇస్మాయిల్, జైపాల్ రెడ్డి, అనంతపురం స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రాజశేఖర్ రెడ్డి చాకచక్యంగా వ్యవహరించి ముఠాను అరెస్ట్ చేశానన్నారు. ఈ క్రమంలో ఎస్ఐ రాజశేఖర్ రెడ్డికి జిల్లా ఎస్పీ ప్రశంస పత్రం ప్రధానం చేశారు.

# నూటికి నూరు శాతం తాగు నీటి సమస్య రానివ్వం - కమిషనర్.



**బేతంచెర్ల ఏప్రిల్ 17(పల్లె వెలుగు** బేతంచెర్ల నగర పంచాయితీ తాగునీటి సమస్యకు ప్రభుత్వ నిధులతోనే పరిష్కారం చూపుతున్నాము. ప్రస్తుత వేసవి కాలంలో పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకూడదని, గతంలో అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో డోన్ శాసన సభ సభ్యులు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఆదేశించియున్నారు. అంతేగాక ఆయన తాగునీటి సమస్యపై నిరంతరం విషయాలు తెలుసుకుంటూ, అవసరమైన సందరాల్లో రాష్ట్ర మంత్రులను, కలెక్టర్‌ని, రాష్ట్ర స్థాయి అధికారులను సంప్రదించి చర్యలు తీసుకుంటున్నారు. దీని కారణంగా నగర పంచాయితీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి, నగర పంచాయితీ నిరంతరం క ృషి చేస్తోంది. వాస్తవాలు ఇలా ఉండగా కొందరు సామాజిక మాధ్యమాల్లో తమ సొంత నిధులతో,నగర పంచాయితీ నిధులతో సమస్యను పరిష్కరిస్తున్నట్లు అసత్యాలు ప్రచారం చేసుకుంటున్నారు. మరి కొందరు సమస్య పరిష్కారమైన తరువాత ఆ సమస్యను తామే పరిష్కరించినట్లు అవాస్తవాలు ప్రజలకు వివరిస్తున్నారు. నగర పంచాయితీ పరిధిలో జరుగుతున్న,ప్రతి అభివ ృద్ధి పనుల వెనుక,ప్రభుత్వ నిధులు ఉన్నాయని,ఎవరు సొంత నిధులతో సమస్యలను పరిష్కరించడం లేదని, బేతంచెర్ల పట్టణ ప్రజలకు వినమ్ర పూర్వకంగా తెలియజేస్తున్నామని బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ ప్రకటన రూపంగా గురువారం తెలియ జేశారు.

# ఏప్రిల్ 19 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

## -7 మరియు 9 వ సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో

## -రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 17 . పల్లె వెలుగు** ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటల కు నేరవాటి ఇంగ్లీష్ మీడియమ్ స్కూల్లో జిల్లా స్థాయి 7 , 9 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవిక ృష్ తెలిపారు.ఈనెల 18వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలి.ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవిక ృష?:అధ్యక్షులు. జి.రామసుబ్బారెడ్డి: కార్యదర్శి.

# నగర పౌరుల అరచేతిలో నగరపాలక సేవలు

## ప్రతి ఒక్కరూ పురసేవ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ



**కర్నూలు పల్లె వెలుగు** నగర పౌరులు అరచేతిలో నగరపాలక సేవలు పొందవచ్చని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష? గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరాలు, పట్టణాల ప్రజల సౌకర్యార్థం, స్థానిక సమస్యలకు సులువుగా పరిష్కారం పొందేందుకు వీలుగా 'పురమిత్ర' యాప్‌ను రూపొందించిందని, నగరపాలకకు సంబంధించిన సమస్త సేవలను కార్యాలయానికి వెళ్ళాల్సిన అవసరం లేకుండా, సులువుగా 'పురమిత్ర'లోనే సకల సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇళ్లలో చెత్త సేకరణ, ఇంటి పన్ను చెల్లింపు, భవన నిర్మాణ అనుమతులు, ఆక్రమణలు, ప్రజారోగ్యం, దోమలు, కుక్కల బెడద, రహదారులపై గుంతలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, కుళాయిల ఏర్పాటు, పేదరిక నిర్మూలన, వంటి 119 రకాల సేవలు పురసేవ యాప్‌లో అందుతాయని వెల్లడించారు. దీనిని ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. టైప్ చేసి లేదా లేదా వాయిస్ రూపంలోనూ పంపేందుకు అవకాశం ఉందని, సమస్యను ఫోటో తీస్తే ఆటోమెటిగ్గా ఏఐ ద్వారా సంబంధిత చిరునామా అధికారులకు వస్తుందని వెల్లడించారు. నగరంలో ఇప్పటికి 50 వేల మంది పౌరులు పురమిత్ర యాప్‌ను డౌన్లోడ్ చేసుకున్నారని, మిగిలిన పౌరులు సైతం డౌన్లోడ్ చేసుకోవాలని అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష? సూచించారు.

# శక్తి యాప్స్, పోక్సో చట్టం, మహిళల అత్యవసర నంబర్లపై విస్తృతంగా అవగాహన

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 17 . పల్లె వెలుగు :**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని నంద్యాల శక్తి టీం మహిళా పోలీసులు ట్రైబల్ వెలొర్ స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి 100 112 ,1930 నంబర్లపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. అత్యవసర సమయంలో ఒకేఎస్ ఓఎస్ బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు.ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం చాలా అవసరం. అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని" మన భద్రత మన చేతుల్లోనే ఉంది" అని తెలియజేశారు.



# పారిశుద్ధ్య తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం




**-మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలను పటిష్ఠంగా నిర్వహించండి**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 17 . పల్లె వెలుగు ):స్వరా?ంధ్ర స్వఛ్ఞ ఆంధ్ర లో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కానారేన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు, స్వర? ఆంధ్ర-స్వఛ్ఞఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి,జిల్లాధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వరా?ంధ్ర స్వఛ్ఞఆంధ్రలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని సిఎస్ కు నివేదించారు. గ్రామీణ/ మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక డ్రైవ్ తో చేపట్టడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సంపద కేంద్రాలకు తరలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతాలలో చెత్త సేకరణ పోగయ్యే ప్రదేశాలను గుర్తించి చెత్తాచెదారం తొలగింపునకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సీఎస్ కు నివేదించారు.వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర? ఆంధ్ర స్వఛ్ఞఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు.అంతకుముందు రాష్ట్ర




ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వేసవి నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉన్న 332 మండలాల్లోని 3వేల 438 ఆవాసాలను గుర్తించి 67.31 కోట్ల రూ.లతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేడి వాతావరణ పరిస్థితులు,వేడి గాలులు వీచే అవకాశం ఉందని కావున వేడి గాలుల పరిస్థితులను అధికమించేందుకు తగిన సంసిద్ధత ముందు జాగ్రత్త కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలక్టర్లకు సిఎస్ సూచించారు. కరువు ప్రభావిత మండలాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడంతో పాటు అవసరమైన చోట్ల ప్రైవేట్ తాగునీటి వనరులను అద్దెప్రాతిపదిక తీసుకుని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలని ఆదేశించారు. అంతేగాక తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, మరమ్మత్తులు, తాగునీటి చెరువులను నీటితో నింపడం, చేతి పంపులకు మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు క ృషి చేయాలని ఆదేశించారు. ఈ నెల 19వ తేదీ మూడవ శనివారం స్వరా?ంధ్ర - స్వఛ్ఞ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్లను సూచించారు.

# ఒకే పురిటిలో ముగ్గురు శిశువుల జననం




హిందూపురం సత్యసాయి జిల్లా ఏప్రిల్ 17 పల్లె వెలుగు ప్రతినిధి హిందూపురంలోని ఓ ప్రభుత్వాసుపత్రిలో ఓ మహిళ ఒకే కాన్పులో పండంటి శిశువులకు జన్మనిచ్చారు. రుద్దం మండలం కేశపురం గ్రామానికి చెందిన శిల్ప బుధవారం రాత్రి పురిటినప్పుడతో ఆసుపత్రికి వచ్చారు. ఈరోజు తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆధార్నప్రసవంలో ఇద్దరు మగ పిల్లలు ఒక ఆడపిల్లలకు ప్రసవించారని డాక్టర్ నీరజ తెలిపారు. శిశువుల బరువు తక్కువగా ఉండడంతో అనంతపురం ఆస్పత్రిని రేఫర్ చేశా మన్నారు. తల్లి ఆరోగ్యం గా ఉందని తెలిపారు.

# పట్టుబడిన నాటు సారా ధ్వంసం



బనగానపల్లె ఏప్రిల్ 17 పల్లె వెలుగు బనగానపల్లె సర్కిల్ పరిధిలోని నాటు సారా స్థావరాలపై దాడులు చేసిన ఘటనల్లో 63 కేసులు నమోదు కాగా2144 లీటర్ల నాటు సారాను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకుని గురువారము డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ మరియు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ రాముడు ఆధ్వర్యం లో సీజ్ చేసిన నాటు సారాను ధ్వంసం చేశారు ఎస్ ఆర్ బి సి కెనాల్ గుంటలలో నాటు సారా ప్యాకెట్లను పోసి ధ్వంసం చేశారు . కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ వర్ధనా దేవి, ఎస్సైలు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు

# రెవెన్యూ అంశాలపై తాసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించండి




**-ప్రభుత్వ భూములకు సంబంధించి రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించండి**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 17 . పల్లె వెలుగు ):రెవెన్యూ అంశాలపై తాసీల్దార్లు ప్రత్యేక ద ృష్టి సారించి ప్రజలకు మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల ద ృక్పథంతో వ్యవరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో రెవెన్యూ, రీసర్వే అంశాలపై రెవెన్యూ సిబ్బందికి జిల్లా కలెక్టర్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రామునాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, డోన్ ఆర్డీఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూ సేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించి మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల ద ృక్పథంతో వ్యవరించాలని తాసిల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ అంశాలపై రెవెన్యూ సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఇటీవల కలెక్టర్ల కానారేన్స్ లో రాష్ట్ర ముఖ్యమంతి రెండు రోజుల పాటు రోజుకు 11 గంటల చొప్పున అభివ ృద్ధిపై సమీక్ష చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటి ? వాటిని మండల స్థాయిలో ఏవిధంగా అమలు అవుతున్నాయో అనే అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నారని... ఈ మేరకు రెవెన్యూ అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించి క్షేత్రస్థాయిలో మెరుగైన రీతిలో సర్వీసులు అందించాలన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భూములు గుర్తించడంలో రెవెన్యూ అధికారులు తాత్సారం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నంద్యాల జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు వున్నాయని... ఇందుకు తహశీల్దార్లు ప్రత్యేక ద ృష్టి సారించి భూముల విస్తీర?ం, సంబంధిత భూములు ఏ సర్వే నెంబరులో వుందో తెలుసుకోవడానికి ఇన్వెంటర్ రిజిస్టర్లు నిర్వహించాలని తాసిల్దార్లను ఆదేశించారు.గుజరాత్ రాష్ట్రంలో ఒక్క సెంటు ప్రభుత్వ భూమి ఉన్న కూడా వారు గుర్తించి ఆన్లైన్ లో నమోదు చేయడం వల్ల ఎక్కువ శాతం పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. రెవెన్యూ అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక ద ృష్టి సారించడం జరుగుతుందన్నారు. జిల్లాలో విఆర్ఓ నుండి కలెక్టర్ స్థాయి వరకు భూ సమస్యలు ఏంటి ? వాటి పరిష్కారం సూచిస్తూ 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. అయితే రెవెన్యూ మంత్రి విజ్ఞప్తి మేరకు ఏప్రిల్ 30వ తేదిలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కు 90 శాతం రెవెన్యూ అంశాల పరిష్కారం కోసం రావడం జరుగుతుందన్నారు. ఆర్డీఓలు, తహశీల్దార్లు పరిష్కారం చేసే అంశాలు కూడా జిల్లా కేంద్రానికి రావడం ఏంటి అని ? ప్రశ్నించారు. కేవలం సుమోటో కేసులు మాత్రమే పరిష్కరించేలా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జిఓ.ఎం.ఎస్.నెం.30 ప్రకారం 150 చదరపు అడుగుల వరకు ఆక్రమణలకు గురైన భూములు నియమ నిబంధనల మేరకు ఉచితంగా క్రమబద్ధీకరణ కొరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చే అవకాశాన్ని ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రైవేటు భూములను 22(ఎ) కింద మార్పులు చేస్తే సంబంధిత తాసిల్దార్ లపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అదే విధంగా వెబ్ ల్యాండ్ లో ఒకరి పేరుకు బదులు ఇంకొకరి పేరు మీద అనుచితంగా మార్పులు, చేర్పులు చేస్తే కూడ సంభవిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. అనంతరం ల్యాండ్ అలినేషన్, ప్రైవేటు భూమిని 22(ఎ)లో చేర్చడం, ల్యాండ్ రెగ్యులరైజేషన్, అసైన్మెంట్ భూములు, ఆర్ఓఆర్-వెబ్ ల్యాండ్ తదితర రెవెన్యూ సమస్యల పరిష్కారంపై కలెక్టర్ సంపూర? అవగాహన కల్పించారు.



# ఆత్మహత్య కాదు హత్య.



విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 17 పల్లె వెలుగు నంద్యాల జిల్లా దొర్ని పాడు మండలం క్రిష్టిపాడు గ్రామానికి చెందిన గడ్డం ప్రవీణ్ కుమార్ (28) ది ఆత్మహత్య కాదని ఏదో కుట్రకోణంలో హత్య చేసి పల్నాడు జిల్లా నడికుడి రైల్వే స్టేషన్ పరిధిలోని తుమ్మల చెరువు రైల్ ట్రాక్ పై పడేసి వెళ్లారని తెలుగుదేశం పార్టీ లీగల్ రాష్ట్ర కార్యదర్శి, జాతీయ మానవ హక్కుల వైస్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది బీ ఎస్ క ృషా?రెడ్డి మ ృతుడి తల్లి సుగుణమ్మ , లు కలిసి ఈరోజు గురువారము డి జీపి హరీష్ కుమార్ గుప్తా, విజయవాడ రైల్వే ఎస్పీ విజయ్ రావు లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విజయవాడలోని వెన్ సాయి పీవీసి గ్రానైట్స్ కంపెనీలో మేనేజర్ గా పనిచేస్తున్నారు. గత నెల మార్చి 12న కార్యాలయం నుంచి వెళ్లిన ప్రవీణ్ మార్చి 13న పల్నాడు జిల్లా నడికుడి రైల్వే స్టేషన్ పరిధిలోని తుమ్మలచెరువు ట్రాక్ పై శవంగా కనిపించాడు. మ ృతుడికి ఆత్మహత్య చేసుకోవాల్సిన సమస్యలు లేవని ఉద్యోగం చేసే చోట నుంచి మ ృతుడు ప్రవీణ్ కుమార్ చనిపోయిన ప్రాంతానికి సుమారు 138 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. ఒకవేళ ఆత్మహత్య చేసుకోలంటే అంత దూరం వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తోటి కంపెనీ ఉద్యోగులను విచారిస్తే అసలు విషయము బయటకు వస్తుందన్నారు. నడికుడి రైల్వే ఎస్సై విచారణ వేగవంతం చేయడం లేదన్నారు. ఉన్నాధికారులు దీనిపై పూర్తి విచారణ జరిపి బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. అందుకు వారు స్పందిస్తూ విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర





వెల్దండ మండలంలోని చల్లంపల్లి,బొల్లంపల్లి,బండోనిపల్లి గ్రామాలలో ఏఐసీసీ పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకట్ రెడ్డి,శంకరయ్య, యువజన కాంగ్రెస్ మాజీ కార్యదర్శి తక్కళ్ళ పల్లి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు శంకర్ నాయక్,జిల్లా సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్,ప్రసాద్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రహ్మ చారి, వినోద్,శేఖర్ రెడ్డి,రామాంజనేయులు,వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడే అజిలాపూర్ లో హెల్త్ క్యాంపును విజయవంతం చేయండి..

## క్యాంపు ఇంచార్జ్ లు మేనేజర్ ఆంజనేయులు - ఫిజియోథెరపీ డాక్టర్ అన్నెపు నాగరాజు




వెల్దండ ఈ రోజు వెంకటరమణ ఆసుపత్రి డాక్టర్ విరమళ్ళ శరత్ కుమార్ గారి పుట్టినరోజు సందరరేగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది డాక్టర్ శరత్,డాక్టర్ రంజిత్ కుమార్ ఈనాటి రామలక్ష్మణ్ కలియుగా ఆదర్శ అన్నదమ్ములు డాక్టర్ శరత్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని వెల్దండ మండలము అజిలాపూర్ గ్రామంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి అని అజిలాపూర్ గ్రామ వాస వారి కుటుంబం కోరారు వారి ఆధ్వర్యం లో ఉచిత మెగా హెల్త్ మెడికల్ క్యా%శీ%పు నిర్వహించాబడును వెంకటరమణ హాస్పిటల్ కల్వకుర్తి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు వెంకటరమణ హాస్పిటల్ మార్కెట్ మేనేజర్ రాజేష్ తెలిపారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రి శిబిరంలో గుండెకు సంబంధించిన 2%ణ వవ్హ్రశీ% , ఈసీజీ, %+=దీూ% పరీక్షలు చేయబడును వెంకటరమణ హాస్పిటల్ వారి వైద్యులు షుగర్ , బిపి, థైరాయి డ్, గ్యాస్ ట్రబుల్ ,విష జ్వరాలు మలేరియా , చిన్నపిల్లలకు దగ్గు, జలుబు ,జ్వరం ,నిమోనియా మరియు ఫిజియోథెరపీ, కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, మెడ నొప్పులు, నడుము నొప్పులు, పక్షవాతం, సంబంధించిన వైద్య సమస్యలు ఉచితంగా చేయనున్నట్లు వాస ఫ్యామిలీ తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సప్తహ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ ఏప్రిల్/17/ పల్లె వెలుగు సంగారెడ్డి జిల్లా నగల్ గిద్ద మండల పరిధిలోని కొండనాయక తండ(ఏనక్ పల్లి) లో పండరీపూర్ అంబదాస్ మహారాజు ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కల కీర్తన్ సప్తహ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న లిపట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అనంతరం వారు పూజ కార్యక్రమాలు నిర్వహించి అంబాదాసు మహారాజు ఆశీర్వాదం తిసుకోవడం జరిగింది అలాగే మహారాజు మరియు గ్రామ తండ పెద్దలు వారిని శలువతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజి రెడ్డి %జూఖఎం% వైస్ చైర్మన్, పండరినాథ్ పాటిల్ మాజీ ఎంపిటిసి,మారుతి,అంజి రెడ్డి మాజీ సర్పంచ్,గణపతి, ఈశ్వరప్ప,అశోక్ రెడ్డి,అశోక్ మాజీ ఉప సర్పంచ్ మరియు తాండా పెద్దలు పాల్గొన్నారు

# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 17( పల్లె వెలుగు ) భూభారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన వెంకటాపూర్ మండల కేంద్రం లో శుక్రవారం నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరవుతున్నందున నేపథ్యంలో వెంకటాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన సందరరేగా రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రాతినిథ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా శుక్రవారం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ భారతి రెవిన్యూ సదస్సును మండల కేంద్రం లో ప్రారంభించనున్నారు. ఈ సందరరేగా వెంకటాపూర్ లో ఏర్పాట్ల ను కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. మంత్రులు పాల్గొనే భూభారతి సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సదస్సుల ఇంచార్జీ ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డిఓ వెంకటేష్, ఎం పి డి ఓ రాజు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# గడివేముల ఏపీ మోడల్ విద్యార్థులకు సమాజంలో జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు..





పల్లె వెలుగు గడివేముల. నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి గారి ఆధ్వర్యంలో గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ గడివేముల పాఠశాలను సందర్శించి మహిళలు మరియు పిల్లలపై జరిగే నేరాలు, బాల్య వివాహాలు, రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పాటించండి ఇదే విధానాలపై అవగాహన, పోలీసు వారి నిబంధనలు ఉల్లంఘనదారులపై కొత్త జరిమానాలు, మాదకద్రవ్యాలు వినియోగించిన రవాణా చేసిన వాటి వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, సెల్ ఫోన్లలో తెలియని వ్యక్తుల నుండి వచ్చే అవాంఛిత సందేశాలు , ర్యాగింగ్ వలన జరిగే నష్టాలు, కొత్త క్రిమినల్ చట్టాలు, గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు, బాల్యవివాహాలు మొదలైన వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, గడివేముల ఎస్ఐ సిసి నాగార్జున రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఆధ్వర్యంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందించినారు,భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపక బ ృందం విద్యార్థులు ప్రముఖులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# పార్టీకి మూల స్తంభాలు కార్యకర్తలే.. ఎమ్మెల్యే బుడ్డా,



**గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పనిచేయాలి,**
**పని చేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం,**
**శ్రీశైలం మహానంది కారిడార్ ద్వారా యువతకు ఉపాధి,**
**కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి,**
**సిద్దాపురం తెలుగు గంగ కెసి ద్వారా రాబికి సాగునీరు అందిస్తాం,**
**నియోజకవర్గంలో శిల్పా చేసిన అవినీతి చిట్ట తీస్తా,**

ఆత్మకూరు ఏప్రిల్ 17 పల్లె వెలుగు తెలుగుదేశం పార్టీ కోసం సైనికుల్లా పని చేస్తున్న కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలని, వారి సంక్షేమ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉండి పనితీరును బట్టి ప్రతి కార్యకర్తకు సమూచిత స్థానం కల్పిస్తామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి అన్నారు, గురువారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఎమ్మెల్యే బుడ్డా నిర్వహించారు, ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలు గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు, పార్టీని నమ్ముకొని పార్టీ కోసం నిరంతరం పనిచేసే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు, అలాగే పార్టీలో ప్రత్యేక స్థానం కల్పిస్తూ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించి సమూచిత స్థానం కల్పిస్తామన్నారు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు, పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు, తెలుగుదేశం పార్టీ మహిళా ఆదరణ పెరిగేలా పనిచేయాలన్నారు, మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు, నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా తో పాటు నాయకులు ప్రజల నుంచి దోచుకుని దాచుకున్నారే



తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు, నియోజకవర్గంలో శిల్పా అతని అనుచరులు చేసిన అవినీతి చిట్టాను బయటకు తీస్తానని అన్నారు, శ్రీశైలం, మహానంది, దేవాలయాల కారిడార్ ఏర్పాటుతో టూరిజం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు, రబిలో తెలుగుంగా కేసి కెనాల్ సిద్దాపురం ఎత్తిపోతల పథకం ద్వారా లభిలో సాగునీర %శీ%దిస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి త్రాగునీరు ప్రతి వీధికి సిసి రోడ్డు అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం పక్కాగృహం మంజూరు చేస్తామన్నారు, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వం నినాదమని సంక్షేమాభి వృద్ధితో ప్రజలకు మరింత చేరువ వుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, మహిళలు అభిమానులు పాల్గొన్నారు,

# యువత బెట్టింగ్ యాప్స్ కు దూరంగా ఉండండి.జీవితాలు నాశనం చేసుకోకండి..

## సిరివెళ్ల ఎస్సై చిన్న పీరయ్య



సిరివెళ్ల ( పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకా, సిరివెళ్ల ఎస్సై బెట్టింగ్ యాప్స్ ల గురించి యువతకు తన సందేశాన్ని తెలియజేస్తూ, రూపాయి.. రూపాయి నువ్ ఏం చేస్తావని అడిగితే.హరిశ్చంద్రుని చేత అబద్ధం ఆడిస్తాను. భార్యభర్తల మధ్య చిచ్చు పెడతాను. తండ్రీ బిడ్డల్ని విడదీస్తాను. అన్నదమ్ముల మధ్య చిచ్చు పెడతాను. ఆఖరికి ప్రాణ స్నేహితులను కూడా విడదీస్తాను అందట..!" ఇది ఓ సినిమాలోని డైలాగ్ అయినా.. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరుగుతోంది. కష్టపడి పనిచేయకుండా ఈజీ మనీకి అలవాటుపడిన నేటి యువత.. బెట్టింగ్స్ మాయలో పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. బెట్టింగ్స్ యాప్స్ కు బలై ఎంతోమంది యువత ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రస్తుతం ఈ బెట్టింగ్ వ్యవహారం తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తోంది. వేలాది మంది కాలేజ్ యువకులు పిల్లలు బెట్టింగ్?కు బానిసలై లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. పదుల సంఖ్యలో అమాయకులు ఈ యాప్స్ కు మోసపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తెలిసీతెలియని వయసులోనే చేతికి సెల్ ఫోన్. అందులో ఫుల్ నెట్ బ్యాలెన్స్. ఇంకేముంది.. పిల్లలు చదువులు పక్కన పెట్టి ఈ మాయాలోకంలోకి ఆకర్షితులు అవుతున్నారు. ఇప్పుడు ఈ బెట్టింగ్ భూతం చేతిలో ఎవరి పిల్లలు ఉన్నారో తమ తల్లిదండ్రులకే తెలియదు. ఇది వింటానికే భయంగా అనిపిస్తోంది. పైకి చదువుకుంటూన్నట్లే కనిపించినా ఓ పిల్లాడు ఏ బెట్టింగ్, లోన్ యాప్స్ కు మోసపోతున్నాడో తల్లిదండ్రులకు తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలపై పెద్దలు ఓ కన్నేయకపోతే వారి భవిష్యత్తును మనమే చేజేతులా నాశనం చేసినవాళ్లం అవుతాం. ఇప్పటికైనా తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్ ఇచ్చే ముందు తగిన ఆలోచన చేసి వారికి ఎంతవరకు సమయం కేటాయిస్తే బాగుంటుందన్న విషయాన్ని తల్లిదండ్రులు కచ్చితంగా గమనించలని సిరివెళ్ల ఎస్సై చిన్న పీరయ్య తెలిపారు.

# ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం.

**అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం.**
**భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 17 (పల్లె వెలుగు )
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, భూములపై వచ్చిన దరఖాస్తులన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలుపై పరిశీలించడానికి రాష్ట్రంలోని నాలుగు మండలాలను ఎంపిక చేయగా జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడంతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ మహేందర్ జి తో కలిసి గురువారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో భూమిపై హక్కుల రికార్డుల చట్టం 2025 పై భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందరరేగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గతంలో భూముల సమస్యలను పరిష్కరించడానికి ధరణి పోర్టల్ ఏర్పాటు చేయగా నేడు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. గత చట్టంలోని అంశాలే కాకుండా మరో 14 నూతన అంశాలను పొందుపర్చి క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించడానికి చట్టాన్ని రూపొందించడం జరిగిందని వివరించారు. 2014 సంవత్సరంలో సాదా బైనమా



ద్వారా భూ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోగా 2020 సంవత్సరంలో భూముల సమస్యలపై అత్యధిక దరఖాస్తులు వచ్చాయని, భూములపై హక్కు పత్రాలు పొందడానికి భూ భారతి చట్టం దోహదపడుతుందని అన్నారు. రైతులు సమర్పించే ప్రతి దరఖాస్తును మండల స్థాయి అధికారులు పరిశీలించడమే కాకుండా కలెక్టర్ స్థాయిలో ప్రతి విషయాన్ని పరిశీలించి భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, చట్టానికి సంబంధించిన వివరాలను తెలియజేయడానికి గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు దరఖాస్తు చేసుకున్న అనంతరం సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, దరఖాస్తు స్వీకరణ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించిన అనంతరం పూర్తిస్థాయిలో రికార్డులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, రెవెన్యూ సదస్సుల ఇన్చార్జి ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా ఎస్పీ.



కర్నూలు పల్లె వెలుగు .కేంద్ర బొగ్గు గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలంలోని పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టును సందర్శించేందుకు విచ్చేశారు.ఈ సందరరేగా గురువారం కర్నూలు ఓర్వకల్లు ఎయిర్పోర్టులో కేంద్రమంత్రి ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుఛరే అందజేశారు. భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి శుక్రవారం నంద్యాల జిల్లా, అహోబిలం క్షేత్రానికి చేరుకొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోనున్నారు.

# రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ నాయకులు కుట్ర ను తిప్పికొట్టాలి

**బాబాసాహెబ్ అంబేద్కర్ ని,మహాత్మాగాంధీని ఇనాడు వరకు గుర్తింపే లేకుండా చేయాలని బీజేపీ ప్రభుత్వ లక్ష్యం...**
**రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే ఊరుకునేది లేదు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే వుంది...**
**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 17( పల్లె వెలుగు తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి %ు% స్త్రీ శిశు సంక్షేమశాఖ మాత్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాలమేరకు ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ములుగు మండల అధ్యక్షులు ఎండీ చంద్ పాషా గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి మాట్లాడుతూ.... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంది కానీ ఈ దేశ సంపద అయినటువంటి రాజ్యాంగాన్ని మార్చే ఉద్దేశ్యం కనబరుస్తోంది దేశ రాజ్యాంగాన్ని సవరణ చేసి తమదైన విలువ,నైపుణ్యాలు కనబరుస్తూ



తమకు నచ్చిన చట్టాలను అమలు చేయాలని చూస్తున్నా బీజేపీ సర్కార్ మొన్నటి రోజు పార్లమెంట్ సమావేశం జరుగుతుండగా,బీజేపీ నాయకులు నిండుసభలో కూడా రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగాన్ని తొలగించాలని భావనతో మాట్లాడారు కానీ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఏఐసిసి మాజీ అధ్యక్షులు భావి భారత ప్రధాని లిప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ లి ఈ దేశ ఔన్నత్యాన్ని కాపాడాలని ఉద్దేశ్యంతో తన చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు,దేశం మొత్తం పాదయాత్ర చేసి ఒక గొప్ప మహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు మళ్ళీ ఇప్పుడు దేశ రాజ్యాంగాన్ని కాపాడుటకై"జై భీం- జై బాపు- జై సంవిదాన్"లి అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈరోజు బీజేపీ చేతిలో నలిగిపోతున్న భారతావనిని కాపాడటానికి పెద్ద కొడుకులెక్క ఊరూరా రాజ్యాంగ విలువలను తెలియచేస్తూ ప్రతి గ్రామగ్రామాన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు సైనికుల్లా పనిచేస్తూ,గడప-గడపకు మహనీయుల యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పుతూ,ప్రతిఒక్కరూ కృషిచేయాలని దిశనిర్దేశం చేశారని అశోక్ అన్నారు ఈ కార్యక్రమంలో... జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, అన్ని మండల అధ్యక్షులు, పాల్గొన్నారు...

# లంబాడి న్యాయ వేదిక రాష్ట ప్రధాన కార్యదర్శి గా (బబ్లూ) బాలాజీ నాయక్ నియామకం



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 17( పల్లె వెలుగు ) ములుగు జిల్లా దేవగిరి పట్నం గ్రామానికి చెందిన బాదావత్ బాలాజీ నాయక్ (బబ్లూ)ను లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా .నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు దేవా నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు బాలాజీ నాయక్ ములుగు జిల్లాకు చెందిన సమాజ సేవకులు సీనియర్ నాయకులు ప్రజలకు ఎవరికి కష్టం వచ్చినా నే నున్నాను అంటూ సహాయం చేసే నాయకులు బాలాజీ నాయక్ సేవా దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని లంబాడా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియ మించ నైనది ఈ సందరరేగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ తన పట్ల అత్యంత నమ్మకంతో ఈ పదవిని కేటాయించినందుకు జాతి జాగృతం కోసం నిరంతరం కృషి చేస్తానని బాలాజీ నాయక్ తెలిపారు

# ములుగు జిల్లాకు వస్తున్నరాష్ట మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 17( పల్లె వెలుగు ) గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో భూ భారతి కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ,పర్యాటక.దేవాలయ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ శుక్రవారం ఏప్రిల్ 18 ఉదయం 08.30 గంటలకు గట్టమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అక్కడ నుండి వెంకటాపూర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్న సందర్భంగా ములుగు జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని ములుగు జిల్లాలో అన్ని మండలాల అధ్యక్షులతో,జిల్లా ముఖ్య నాయకులతో ములుగు జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమం లో...జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ గారితో పాటుగా జిల్లా, మండల అనుబంధ సంఘాల నాయకులు,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు %ు% ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు తదితరులు పాల్గొన్నరు.....



# జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన- ఎమ్మెల్యే

పాములపాడు ఏప్రిల్ 17 పల్లె వెలుగు ):- పాములపాడు లోని, ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో మన ఊరి నేస్తాలు (ఎఫ్ పి ఓ) రైతు ఉత్పత్తిదారుల సంస్థ తరఫున ఏర్పాటుచేసిన జొన్నల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, సివిల్ సప్లై అధికారులతో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి, ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నంద్యాల జిల్లా సివిల్ సప్లై టెక్నికల్ అసిస్టెంట్ ఎస్.ముంతాజ్ బేగం, జిల్లా సివిల్ సప్లై డిఎం-బి.రాజు లు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో ఈ క్రాపు, ఈకేవైసీ నమోదు చేసుకున్న రైతుల జొన్నలు మేము గిట్టుబాటు ధరకు కొనడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరు కూడా నష్టపోకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం క్వింటాల్ ధర-3371 రూపాయల ప్రకారం కొనడం జరుగుతుందన్నారు. కాటా, హమాలి ఖర్చులు మా సంస్థ భరిస్తుందని, కాటా అయిన జొన్నలు ట్రాన్స్పోర్ట్ అయిన తర్వాత కేవలం 5,6 రోజులలో రైతుల అకౌంట్లో డబ్బులు వేయడం జరుగుతుందన్నారు. మన పాములపాడు మండల వ్యాప్తంగా దాదాపు 1327 ఎకరాలలో 2024-2025 ఈ రబీ సీజన్లో రైతులు వేసినట్లు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 30 వేల మెట్రిక్ టన్నుల జొన్నలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు రావడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో ఈ క్రాపు నమోదు, ఈకేవైసీ గురించి అగ్రికల్చర్ అధికారులు, గ్రామ సచివాలయాల ఎంపీఈఒ లు ప్రజలకు అవగాహన కల్పించాలని, ఫీల్డ్ లెవల్ కు వెళ్లి నమోదు చేయించాలని కోరడం జరిగింది. అనంతరం పాములపాడు మండల మహిళా నాయకురాలు భూమా. రాములమ్మ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కు శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ- టీ.సరోజినీ వర్జీనియా, గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, అగ్రికల్చర్ ఏవో- ఫణీమేశ్వర్ రెడ్డి, ఎస్సై- కే.సురేష్ బాబు, కానిస్టేబుల్ రామేశ్వర్, పవన్, తదితర పోలీస్ సిబ్బంది,మనఊరి నేస్తాలు ఎఫ్ పి ఓ డైరెక్టర్లు వానాల కళ్యాణి, బానుముక్కల బండ్లమూరి.మహేష్, వేంపెంట శ్రీనివాసులు, మిట్టకందాల వెంకటరాముడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి. హరిప్రసాద్ యాదవ్, వేంపెంట కంభం మోహన్ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, ఎర్రగూడూరు హరినాధ రెడ్డి, బానుముక్కల బండ్లమూరి.వెంకటేశ్వరరావు, పాములపాడు భూమా. రాములమ్మ, సి.గోవిందు, మేకల. రాజశేఖర్, మిట్టకందాల రఘురామిరెడ్డి, భీమశేఖర్, కృషా?నగర్ ముడియాల. సుబ్బారెడ్డి, ఇస్కాల నాగేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పి.నాగశేషులు, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్, ఎంపీఈవోలు చాంద్ బాష, కళ్యాణి, పాల్గొనడం జరిగింది.



# విజయవంతంగా ఉచిత కంటి శుక్లము ఆపరేషన్లు

శిరివెళ్ళ :- పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఆయుష్ యోగా సేవా సమితి నిర్వాహకులు ఖండే ఆనంద్ గురూజీ, కౌన్సిలర్ కండే శ్యాంసుందర్లాల్ గార్ల సహకారంతో ఉదయానంద హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పోగుల సౌమ్య రెడ్డి చే 13వ తేదీ శిరివెళ్ళ గ్రామం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి సుమారు 60 మందిని శుక్లాం ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. వీరిలో బుధవారం నాడు 13 మందికి మరియు గురువారం 12 మందికి ఆపరేషన్ చేసి డిశ్చార్జ్ చేయడం జరిగినది మిగిలిన 35 మంది కూడా దఫాలుగా శనివారం నాడు ఆపరేషన్ చేసి డిశ్చార్జ్ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఖండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ సిరివెళ్లలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుకు పని ఒత్తిడి వలన రాలేని వారు డైరెక్టుగా ఉదయానంద హాస్పిటల్ కి వచ్చి ఉచితంగా కంటి ఆపరేషన్ చేపించుకునే విధంగా డాక్టర్లను మాట్లాడడం జరిగిందని తెలియజేశారు, అలాగే ఆళ్లగడ్డ తాలూకా మరియు నంద్యాల జిల్లాలో అన్ని తాలూకాలో మండల కేంద్రాలలో పల్లెటూర్లలో కూడా ఉదయానందా హాస్పిటల్ వారి సహకారంతో ఉచితంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వారికి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడమే కాకుండా ఇతరత్రా ఆరోగ్య సమస్యలు ఏమున్న గాని మా వంతు సహకారం అందిస్తామని కండే శ్యాంసుందర్లాల్ ఆనంద్ గురూజీ తెలియజేశారు, ఇప్పటికీ 1302 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేపించామని ఇలాగే ముందు ముందు కూడా మా వంతు సేవలు ప్రజలకు అందిస్తామని తెలియజేశారు. అలాగే ఈ శిబిరం నందు ఉచితముగా వినికిడి పరీక్షలు నిర్వహించిన లాస్య స్పీచ్ తెరఫీ నిర్వాహకులు మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వినికిడి సమస్య ఉన్నవారికి కూడా త్వరలో టిటిడి సమస్య ఉన్నవారికి త్వరలో మిషన్లు కూడా ఉచితముగా అందజేస్తామని తెలియజేశారు ఈ సందర్భంగా డాక్టర్ పోగుల సౌమ్య రెడ్డి గారు మాట్లాడుతూ ఆనంద్ గురూజీ కండే శ్యామ్ ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో గతంలో వంద మందికి పైగా ఉచితంగా శుక్లమా ఆపరేషన్ చేపించామని ఇప్పుడు ఈ



రెండు రోజులలో 25 మందికి చేయడం జరిగింది అని తెలియజేశారు, మిగిలిన వారికి కూడా రెండు మూడు రోజుల్లో ఆపరేషన్ చేసి డిశ్చార్జ్ చేస్తామని తెలియజేశారు, ఇలా ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్తున్న ఖండే బ్రదర్స్ అయినా కండే శ్యామ్ ను ఆనంద్ గురూజీని అభినందించారు, ఈ కార్యక్రమానికి సహకరించిన రిపోర్టర్ గంతి సుబ్బయ్య, సన్నా సెల్ పాయింట్ మనోహర్, ఉల్లి సురేంద్ర, ఉల్లి నగేష్ మరియు వెంకటేశ్వర్లు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతు సేవ కేంద్రం సిబ్బందికి మట్టిని నమూనా సేకరించే విధానంపై శిక్షణ కార్యక్రమం



పాములపాడు ఏప్రిల్ 17 పల్లె వెలుగు : పాములపాడు మండలం రైతు సేవ కేంద్ర సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి ఫణీశ్వర్ రెడ్డి, జిల్లా వనరుల కేంద్రం నంద్యాల వ్యవసాయ అధికారి హేమలత మట్టి నమూనా సేకరించే విధానం గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ప్రతి 15 హెక్టార్లకు ఒక నమూనా సేకరించవలసిందిగా తెలియజేయడం జరిగింది రైతు సేవ కేంద్రాల సిబ్బంది %ఠూా% కోఆర్డినేట్లు ఎలాంటి మార్పులు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలి మట్టి నమూనా సేకరించేటప్పుడు రైతుతో కలిసి సెల్ఫీ తీయాలి ఈ సెల్ఫీలో నమూనా సేకరణ స్థలం స్పష్టంగా వెనక కనిపించాలి మట్టి నమూనాలు సేకరణ మే 15 తారీకు లోపు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.. అని రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ఫణీశ్వర్ రెడ్డి గారు జిల్లా వనరుల కేంద్రం హేమలత గారు వ్యవసాయ విస్తరణాధికారి దుర్గా చరణ్ మరియు రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొనడం జరిగింది...

# విద్యార్థులకు మార్కులతో కూడిన ప్రగతి కార్డులను 21వ తేదీ నాటికి అందించాలి.



జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య,

కర్నూలు పల్లె వెలుగు ..జిల్లాలోని విద్యార్థులకు మార్కులతో కూడిన ప్రగతి కార్డులను 21వ తేదీ నాటికి అందించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం పాఠశాలల ముగింపుకు సంబంధించి %షవవవఞ% ద్వారా సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులకు మార్కులతో కూడిన ప్రగతి కార్డులను 21వ తేదీ నాటికి అందించి ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలన్నారు.. పై తరగతులకు చేర్చే ప్రక్రియ పూర్తిచేసి సోమవారం నాడు కొత్త తరగతుల్లో కూర్చునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. పాఠశాల ఆవశ్యకత, విద్యా ప్రమాణాల గురించి విద్యార్థులకు తెలియజేయాలని. ఈ ప్రక్రియ ఒకటి నుండి 10వ తరగతి వరకు అన్ని తరగతులవరకు జరిగేలా చూడాలని జేసీ ఆదేశించారు..జిల్లావ్యాప్తంగా 4,21, 632 విద్యార్థులు పై తరగతులకు వెళ్తున్నందున వారందరికీ స్కూలు ప్రత్యేకతల ను తెలియజేయాలన్నారు.. జిల్లా వ్యాప్తంగా 1886 అంగన్వాడి కేంద్రాల నుండి పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసుకుని ప్రాథమిక విద్యలోకి చేరుతున్నందున వారందరూ మన పాఠశాలల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రాబోయే మూడు రోజులు అనగా 21, 22, 23 తేదీలలో విద్యార్థులు కొత్త తరగతుల్లోకి మారేలా సంబంధిత అన్నీ స్థాయిలలోని విద్యాశాఖాధికారులు కృషి చేయాలన్నారు.. 21 నుండి అందరికీ డే వైస్ షెడ్యూల్ ఇచ్చి ఉన్నందున షెడ్యూల్ ప్రకారం కార్యాచరణలోకి వెళ్లాలన్నారు..పర్యవేక్షణ నిమిత్తం నియమించిన సెక్టోరియల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ క్రియాశీలక కార్యాచరణ నిమిత్తం జిల్లా,డివిజన్, మండలస్థాయి మానిటరింగ్ కమిటీలు నియమించడం జరిగిందని, ఆయా కమిటీలు విస్తృతంగా పర్యటించి నూటికి నూరు శాతం ఇచ్చిన ఆదేశాలు అమలయ్యేలా, ఆచరణాత్మక కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శ్యామ్యూల్ పాల్ ,జిల్లా లోని కాన్పిట్యూటెన్సీ లెవెల్ ఆఫీసర్స్, మండల్ స్పెషల్.ఆఫీసర్స్ , సిడిపీఓలు, సీఈఓ %ఠా%, కర్నూలు, డిప్యూటీ డిఈఓలు, మండల విద్యాధికారులు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో డెంగ్యూ పాజిటివ్ కేస్ విజిట్ చేసిన అధికారులు




గూడూరు పల్లె వెలుగు 17వ తారీకు ఏప్రిల్ గూడూరు మండలంలో జోనల్ మలేరియా అధికారి, జిల్లా మలేరియా అధికారి గురువారం గూడూరు విజిట్ చేసి డెంగీ పాజిటివ్ కేసును మల్లికా 3ఇయర్స్ తల్లి ధనలక్ష్మి.తండ్రి. బాలాంజనేయులు.మూలాగేరి వారి ఇంటి వద్దకి వెళ్లి శానిటేషన్, నీటి తొట్టి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత గా ఉంచుకోవాలని నీటీలో లార్వాలు పడకుండా చూసుకోవాలని ఆ లార్వాలే దోమలుగా అభివృద్ధి చెంది డెంగీ, జె ఈ, మలేరియా,ఫైలేరియా వంటి దోమలద్వారా జ్వరాలు వచ్చేఅవకాశం వుంది కాబట్టి దోమలు పెరగకుండా జాగ్రత్త పడి, అవి కుట్టకుండా, దోమతేరాలు, ఇంటిలో వేపాకుపోగా, ఫ్రైడే, డ్రైడే, లు పాటించి నీటి తొట్టి లపై మూతలు పెట్టవలెను లేదా ముత్తగా గుడ్డ కట్టవలెను మన ఆరోగ్యం మనచ్చేతోల్లో వుంది మనమే కాపాడుకోవాలి జ్వరం వున్నా వేంటనే ఏఎన్ఎం, ఆశ లకి తెలిపితే రక్త పరీక్ష చేసి తగిన చికిత్స అందించేధరణి తెలియజేసారు ఈ కార్యక్రమం లో జోనల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మనాయక్ జిల్లా మలేరియా అధికారి నూకరాజు డాక్టర్ ప్రత్యుష హెచ్ ఈ కృషా?రెడ్డి ఏఎన్ఎం విజయ ఆశ లు లక్ష్మి, సావిత్రమ్మ శేషమ్మ పద్మావతి మహాదేవి పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే ఈస్టర్ కు ముందు శుక్రవారం నమ్మినవారికి నిత్యజీవం

సి బెలగం పల్లె వెలుగు . 17వ తారీకు ఏప్రిల్ దేశ వ్యాప్తంగా ప్రజలు ఆదివారం నాడు ఈస్టర్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. మానవాళి కోసం శిలువలో ప్రాణత్యాగం చేసిన యేసుక్రీస్తు చనిపోయిన మూడో రోజు సమాధి నుండి సజీవంగా తిరిగిలేచాడని బైబిల్ చెపుతోంది. క్రీస్తు పుట్టిన రోజయిన క్రిస్మస్ తరువాత అంతటి ప్రాముఖ్యత ఈస్టర్ పండుగకు ఉంది. ఈస్టర్ పండుగకు ముందు 40 రోజుల పాటు క్రైస్తవులు ఉపవాసం ఆచరించడం వందలాది ఏళ్లుగా ఆచారంగా వస్తోంది. ఆ ఉపవాసాలు కూడా ఈస్టర్ పర్వదినం రోజు ముగుస్తాయి. ఈ నలభై రోజులు తాము ఉపవాసం ఉండి పొదుపు చేసిన ఆహార పదార్థాలు, నగదును పేదలకు ఈస్టర్ పర్వదినం నాడు భక్తిపూర్వకంగా క్రైస్తవులు దానమిస్తారు. పండుగను పురస్కరించుకుని దేశంలోని అన్ని చర్చీలను అందంగా తీర్చిదిద్దారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులందరూ గుడ్ ఫ్రైడే నాడు ఉపవాసం. ఉంటారు. దేవుని మందిరంలో సిలువ సమయంలో ప్రభువు చెప్పిన ఏడు అమూల్యమైన మాటలను ద్యానిస్తారు. అవి ఏసు మరణవాంగ్మూలం వంటివి. ఏ పాపమూ చేయని తనను హింసించి సిలువ వేస్తున్నవారిని క్షమించమని తండ్రిని అడిగిన మాట

**గొప్ప శుభవార్త** ఏసు మరణం నుంచి పునరుత్థానుడై తిరిగి లేచిన రోజు ఈస్టర్ సండే . ప్రభువు పునరుత్థానం అపూర్వ సంఘటన. దైవం తన ప్రియపుత్రుడికి మరణవేదనలు తొలగించాడని లేఖనాలు పలుమార్లు ప్రస్తావించాయి. ఈ సందర్భంలో ఓ మరణమా, నీ చిరునామా ఎక్కడ, నీ విజయమెక్కడ?' అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఏదేమైనా.. క్రైస్తవుల బలం, విశ్వాసం, నిరీక్షణ అంతా ఆయన పునరుత్థానమే ఈ భువిపై ఎందరో మహానుభావులు జన్మించారు, మరణించారు కానీ, ప్రభువైన ఏసు మాత్రమే మరణించి, సమాధిలోంచి సజీవుడై తిరిగి మూడో రోజున లేచివచ్చాడు. అదే సంపూర? సువార్త. మొదటిది. తన తల్లి బాధ్యత ప్రియశిష్యుడికి అప్పజెప్పిన తన ఆత్మను దైవానికి అప్పగిస్తూ, తాను ఈ లోకానికి వచ్చిన పని సమాప్తమైందన్న సంగతులు- ప్రాముఖ్యం సంతరించుకున్న విషయాలు. ఏసుకు సిలువ వేసింది గొల్గొతా అనే కొండపైన కరుడు కట్టిన నేరస్థులను అక్కడ శిక్షిస్తారు. అందువల్ల ఆ కొండ పేరు వింటేనే అందరూ భయభ్రాంతులౌతారు. మన పాపాలకు తాను బలి అవ్వాలని నిర?యించుకున్నాడు ఏసు అలా మానవాళి పాపాలు ప్రభువు రక్తంతో పరిశుద్ధమయ్యాయి, ఆయన వచ్చిన పని సమాప్తమైంది. పరలోకానికి వెళ్లే దారి తెరుచుకుంది. దుఃఖం ఆందోళన దూరమయ్యాయి. ప్రతి వ్యక్తి బాధల బంధనాల నుంచి విముక్తమై, చిన్నపిల్లల్లా కల్మషం లేని నిర్మలమనస్కులయ్యారు. ఆయన సిలువ మరణం ద్వారా అందరికీ ఆయాచితంగా క్షమాపణ పత్రం లభించింది. పాపం ద్వారా ఆ రోజుల్లో పరిసయ్యులు చెడు విషయాలను బోధిస్తూ ప్రజలను మభ్య పెట్టి తప్పుదోవ పట్టించేవారు. ఆక్రమమార్గంలో ధనార్జన చేసేవారు. ఏసుక్రీస్తు వాటిని ఖండించాడు. ఇది వారి కోపోద్రేకానికి కారణమైంది. వారంతా ఏకమై క్రీస్తును సంహరిద్దామని కుట్ర చేశారు. సమయంలో ఇశ్రాయెల్ రాజు హేరోదు. అతడికి తప్పుడు నివేదికలు సమర్పించి.. ఏసుక్రీస్తుపై చెడు అభిప్రాయం కలిగించారు. ఏసును ఈ లోరం నుంచి పంపేయాలని హేరోదు ద్వారా సాతాను విశ్వప్రయత్నం

**అది మహా ప్రళయం** ఏసును సిలువ వేసింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రపంచ చరిత్రలో అది ఓ మాయని మచ్చ. ఆ దురదృష్ట సంఘటనను బట్టి భూమ్యాకాశాలు దద్దరిల్లాయి. కొండలు బద్దలయ్యాయి. దేవాలయ తెర రెండుగా చీలింది. దీని గురించి క్రీ.పూ. అనేక సంవత్సరాల క్రితమే యెషయ అనే భక్తుడు 'మన దుష్ట క్రియలను బట్టి ఏసు గాయపడ్డాడు. మన పాపాలకు మనం పొందాల్సిన శిక్ష ఆయన అనుభవించాడు' అని ప్రవచించాడు తినకూడదని చెప్పిన ఫలాలను తిని.. ఆదాము, అవ్వలు శాపగ్రస్తులయ్యారు. వారి ద్వారా మానవాళిలో పాపం ప్రవేశించింది. ఇది అందరికీ తెలిసిన సంగతే. ఆ పాపాన్ని పరిహరించి, తాను సృష్టించిన



మానవజాతికి రక్షణ అనుగ్రహిద్దామని దేవుడు తన ఏకైక కుమారుణి? భూలోకానికి పంపాడు. కానీ లోకులు ఏసు బోధనలను పెడచెవినపెట్టడమే కాదు.. ఆయనను అనేక విధాల హింసించారు. మనంపోగొట్టుకున్న దీవెన తిరిగి మనకు దొరికింది . ఇకపై దుఃఖాల భారం మోస్తూ ప్రయాస చెందుతున్న ప్రతిః ఒక్కరూ ఆయన వద్ద లభించే శాంతి కోసం వెళ్లగలరు. అనంత జ్ఞాని అయిన దేవుడు మానవులను పాప బంధనాల నుంచి విడుదల చేయాలనే తన గొప్ప ప్రణాళికను ఏసు ద్వారా అమలుచేయటంలో విజయం సాదించాడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులంతా దస్టర్ సండేను ప్రత్యేకంగా వేడుక చేసుకుంటారు. మనకోసం ప్రాణం అర్పించిన ప్రభువు మాటలను చిత్తశుద్ధితో పాటించి, ఆయనకు నచ్చేవిధంగా జీవిద్దాం. అప్పుడే పరలోక దీవెనలను పొందగలం

## కర్నూలు ఎయిర్పోర్టుకు చేరుకున్న కేంద్రమంత్రిప్రహ్లాద్ జోషి కి ఘన స్వాగతం.





కర్నూలు పల్లె వెలుగు ....ఉమ్మడి జిల్లాలో రెండు రోజులపాటు పర్యటన నిమిత్తం, పిన్నాపురం ప్రాజెక్ట్ సైట్, గ్రీన్ కో ప్రాజెక్టును పరిశీలించేందుకుగాను సాయంకాలం 6.10 గంటలకు కర్నూలు ఓర్వకల్లు ఎయిర్పోర్టుకు చేరుకున్న కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ %ఢ%పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ,%ఢ% రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి కి కర్నూలు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి,పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.కర్నూలు నగరంలోని మౌర్య ఇన్ హోటల్ చేరుకున్న కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ %ఢ%పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ %ఢ% రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి ని మర్యాదపూర్వకంగా కలిసి జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పుష్పగుచ్చమం ను అందజేసి స్వాగతం పలికారు.

## విద్యతోపాటు సృజనాత్మకతను పెంపొందించాలి: ఎంఈఓ ఆదాం భాష





సి.బెళగల్ పల్లె వెలుగు ..ఏప్రిల్ 17వ తారీకు విద్యార్థులకు విద్యతో పాటు సృజనాత్మకతను పెంపొందించాలని సి.బెళగల్ మండల విద్యాశాఖ అధికారి ఆదాం భాష అన్నారు. గురువారం సి.బెళగల్ మండలంలోని కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కొత్తకోట క్లస్టర్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సి.బెళగల్ ఎంఈఓ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ విధంగా బోధించాలి, వెనకబడిన విద్యార్థులకు ఎలా బోధించాలి ఏమి బోధించాలి అనే విషయాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. వచ్చే విద్యా సంవత్సరానికి విద్యా ప్రణాళికలను ఏ విధంగా తయారు చేసుకోవాలి అనే అంశంపై ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసే సాధనమే విద్య అని తెలిపారు. విద్యతోపాటు విద్యార్థులకు సాయంత్రం సమయంలో డ్రిల్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం కొత్తకోట క్లస్టర్ కు మంజూరైన నిధులతో, క్లస్టర్ లోని పాఠశాలలకు అవసరమైన బోధనోపకరణాలకుఎలా రూపొందించాలి అనే అంశాలపై ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులకు మ్యూజికల్ చైర్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట క్లస్టర్ చైర్మన్ శ్రీనివాసులు, పరిశీలకులు మాబూన్ని, కొత్తకోట క్లస్టర్ లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుప్పం ఆర్టీసీ డిపో ఉద్యోగులు నిరసన

చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) కుప్పం ఏప్రిల్ 17 : కుప్పం ఆర్టీసీ డిపో ఉద్యోగులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కుప్పం డిపో అధ్యక్షులు ఎస్ మునస్వామి, డిపో కార్యదర్శి ఇ. జయపాల్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు ప్లే కార్డ్ ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1/2019 భద్రత సర్కులర్ ను అమలు చేయాలన్నారు. అలాగే ఉద్యోగులకు డబుల్ డ్యూటీ అమౌంట్ పెంచాలని పేర్కొన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ ద్వారా వేతనాలు పెంచే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఉద్యోగులపై విధించే అక్రమ సస్పెన్షన్ రిమూవల్స్ ఆపాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు పారదర్శకమైన ట్రాన్స్ ఫర్ అమలు చేయాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు అనారోగ్య సెలవులు తీసుకున్నప్పుడు పూర్తి జీతం చెల్లించాలన్నారు. ఈ హెచ్ ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సంయుక్త కార్యదర్శి జి మునెప్ప, రమణ, డిపో వైస్ ప్రెసిడెంట్ టీవీ కుమార్, సహాయ కార్యదర్శులు ఏవి నారాయణ, శ్రీనివాసులు, కోశాధికారి నవీన్, ప్రచార కార్యదర్శులు ఎం బాలకృష?, భాస్కర్, ప్రసన్న, గ్యారేజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిలీప్, గ్యారేజ్ కార్యదర్శి రహంతుల్లా, సంయుక్త కార్యదర్శి జయశంకర్, ప్రచార కార్యదర్శి డి అరుణ్, రామచంద్ర, సిసిఎస్ సభ్యులు వి.మోహన్, క్లర్కులు ఎం చంద్రనాయక్, వెంకటయ్య, జే. వి. రమణా పాల్గొన్నారు.




## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల నిరసన



సి బెలగల్ పల్లె వెలుగు .. 17వ తారీకు ఏప్రిల్ వైద్య ఆరోగ్య శాఖ లోని ఎన్ హెచ్ ఎం కింద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గా పని చేస్తున్న గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, దీనికి సమబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమం లో భాగంగా గురువారం నాడు పోలకల్ పిహెచ్సి పరిధిలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రము లో సిహెచ్ఓలు కె. ప్రదీప్ కుమార్, కె. దీపిక, జి. సురేఖ, బి. విజయ, పి. శాంతమణి, బి. ఆనందమ్మ, యం. వేంకటేశ్వరి, కె. ఉమా మహేశ్వరి, ఎస్. షాహీన్ బి పాల్గొన్నారు.

## 16వ ఆర్థిక సంఘం ద్వారా నిధులు కేటాయించాలి



కొత్తపల్లి- పల్లె వెలుగు 16 వ ఆర్థిక సంఘం ద్వారా సీపీడబ్ల్యూఎస్ స్కీంకు నిధులు కేటాయించాలని జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి కోరారు. గురువారం ఆయన తిరుపతి పట్టణంలోని కలెక్టర్ కాంప్లెక్స్ నందు నిర్వహించిన జెడ్పీటీసీ, ఎంపీపీలు, సర్పంచుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో30 నుంచి 40 సంవత్సరాల నుంచి గ్రామాలకు సీపీడబ్ల్యూఎస్ స్కీం ద్వారా నీటి సరఫరా చేస్తున్నారన్నారు. ప్రజలకు మంచీ నాణ్యమైన నీటిని సరఫరా చేయాలంటే పైపులైన్లు, మోటర్లు మరమ్మత్తులు చేయించాలన్నారు. ఇందుకోసం 16 ఆర్థిక సంఘం ద్వారా నిధులు కేటాయించాలని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అర్విండ్ పనగారియా. మెంబర్ అన్నీ జార్జ్ మాథ్యూ లకు ఖర్చులకు చేందిన నిధులపై నివేధిక తయారు చేసి వారికి అందించామన్నారు. స్పందించిన వారు ఈ సమస్యకు పరిష్కారం చేసేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

# ఓటర్ల నమోదు చేర్పులు మార్పులు తదితర వివరాలను అభ్యంతరాలు ఉంటే తెలపాలి



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 17. పల్లె వెలుగు** ఓటరు నమోదు, చేర్పులు, మార్పులు క్లెయిమ్స్ పరిష్కార ప్రక్రియను తప్పులు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు గురువారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై క్లెయిమ్స్ పరిష్కారం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు తదితర వివరాలను తెలియజేస్తూ ఎవరికైనా ఎమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన మరపట్ల శ్యాంబాబు మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఓటర్ల నమోదులో డబల్ ఎంట్రీలు నమోదు అయి ఉన్నాయని, వాటిని సవరణ చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గత ఆరు నెలల డేటాను పరిశీలించి ఇంకా ఎవరైనా డబుల్ ఎంట్రీలు ఉంటే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం ఓటర్లు14 లక్షల 70 వేల 886 మంది ఉండగా ఇందులో పురుషులు 7 లక్షల 20 వేల 613 మంది, మహిళలు 7 లక్షల 50 వేల 197 మంది, ట్రాన్స్ జెండర్స్ 77 మంది ఉన్నారన్నారు. ఫారం -6 ఓటు నమోదుకు 906 మంది దరఖాస్తు చేసుకోగా 741 పరిష్కరించడం జరిగిందని, ఇంకా 73 పెండింగ్ లో ఉన్నాయని, 92 తిరస్కరించడం జరిగిందన్నారు. ఫారం -7 ఓటు తొలగింపుకు 703 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఫారం -8 మార్పులు, చేర్పులకు 2,491 క్లెయిమ్స్ కు గాను 2,135



పరిష్కరించగా 125 తిరస్కరించడం జరిగిందని ఇంకా 232 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ ఇంచార్జి ఎలక్షన్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు మరపట్ల శ్యాంబాబు, యు.చంద్రశేఖర్, జనసేన పార్టీ జై.శివ, వైయస్సార్సీపి పార్టీ కామన నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ ఎం.రామాంజనేయులు, బీఎస్పీ పార్టీ ఎం.రత్నరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైనాల రవి భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన

### పీడీఎస్ యు మరియు ప్రగతిశీల విద్యార్థి సంఘం సమిష్టిగా నివాళి



**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 17( పల్లె వెలుగు )** పూర్వ పిడిఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ములుగు జిల్లా కమిటీ మరియు పి వై ఎల్ ప్రగతిశీల యూత్ కమిటీ ఆధ్వర్యంలో పూర్వ పిడిఎస్ యు ఉమ్మడి జిల్లా నాయకుడు వైనాల రవి అనారోగ్యంతో మరణించగా వైనాల రవి భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి పూలమాలవేసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన పూర్వ పిడిఎస్ యు మరియు యువజన సంఘం నాయకులు అరుణోదయ కళాకారులచే వైనాల రవి ఉద్యమ చరిత్రపై పాడిన పాటలు బండారుపల్లి గ్రామ ప్రజలను కంటతడి పెట్టే విధంగా అరుణోదయ కళాకారుడు కామ్రేడ్ సుధాకర్ ఆధ్వర్యంలో పాటలు పాడడం జరిగింది అనంతరం పూర్వ పిడిఎస్ యు ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ వైనాల రవి విద్యార్థి ఉద్యమంలో శాస్త్రీయ విద్యా విధానం కోసం పని చేసినారని అక్రమ అరెస్టులు కేసులు జైలు జీవితం గడిపినారని ముంజల అన్నారు నిత్యనిర్బంధాన్ని ఎదుర్కొన్నారని ఆయన అన్నారు నిస్వార్ధంగా నీతి నిజాయితీగా ఉండడానికి ఇల్లు కూడా లేదు అని ముంజాల అన్నారు ఉమ్మడి జిల్లా పిడిఎస్ యు కార్యదర్శి పిండెం రాజేందర్ మాట్లాడుతూ రవి చదువుకునే సమయంలో నాతోనే పిడిఎస్ యు ఉద్యమంలో కి వచ్చినారని అన్నారు అంత్యక్రియలో పాల్గొన్న నాయకులు పిడిఎస్యు ములుగు జిల్లా నాయకులు అల్లం ఓదెలు . కల్లేపల్లి రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ కుమార్ జిల్లా కార్యదర్శి ఉమ్మడి జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ పి వై ఎల్ భూపాల్ పల్లి జిల్లా నాయకులు సుంచు రవి చిలపాక శంకర్ సతీష్ పి వై ఎల్ రాష్ట్ర నాయకులు పావురాల బిక్షపతి ప్రగతిశీల మహిళా సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు దొనికల హైమావతి తాళ్ల పెల్లి స్వరూప జాటోత్ మంగ తదితరులు ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు

# అభివృద్ధి కార్యక్రమాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి...!!




### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### 3వ శనివారం స్వర్ణాంధ - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి

**కడప చీఫ్ బ్యూరో, ఏప్రిల్ 17 :పల్లె వెలుగు** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పెండింగ్ లేకుండా నిర్దేశిత లక్ష్యం మేరకు.. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం విజయవాడ ఏపీ సచివాలయం నుండి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే లతో పాటు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటు, స్వర? ఆంధ్ర-స్వఛ్ఞాంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. సీఎస్ వీసీ ముగిసిన అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర? ఆంధ్ర స్వఛ్ఞాంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు.. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి.ప్రోగు చేసేందుకు నగరంలోని ఒక అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ అంశానికి సంబందించి సంబందిత శాఖల నిపుణులతో ఒక వర్క్ షాపు కూడా నిర్వహించాలని కేఎంసి కమీషనర్ కు సూచించారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకంలో భాగంగా జిల్లా అవసరాలకు తగినంత ఇసుక నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ఇసుక సేకరణ సాధ్యం కాదు కాబట్టి ఇప్పటినుంచి అవసరమైన మేర ఇసుక నిల్వలను పెంచుకోవాలని ప్రభుత్వం సూచించిందని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం కుసుమ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలన్నారు. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన ఎంఎస్ఎమ్ఈల సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉద్యం డేటా మరియు ఎంఎస్ఎమ్ఈ డేటాలో ఎక్కడా తేడాలు లేకుండా చూడాలన్నారు. ఉద్యం పోర్టల్లో ఉన్న అర్హత కలిగిన యూనిట్లు అన్ని ఎంఎస్ఎంఈ సర్వే పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆటో బ్రేక్ వైర్లతో చిరుతను చంపేశారు



**అన్నమయ్య పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 17** అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం, పొన్నేటిపాలెం వద్ద అడవి పందులకు వేటగాళ్లు అమర్చిన ఉచ్చులో చిరుత పులి చిక్కుకుని బుధవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఆటోలకు ఉపయోగించే బ్రేక్ వైర్లను వేట గాళు అడవి పందులను చంపేందుకు ఉచ్చులకు ఉపయోగించారు. నీళ్లు, ఆహారం వెతుక్కుంటూ అడవికి ఆనుకున్న పొలం వద్దకు వచ్చిన చిరుత పులి వేట గాళ్ల అమర్చిన ఉచ్చులో చిక్కుకుని మృతి చెందింది. గంటల తరబడి చిరుత పులి వేటగాళ్లు వచ్చి నుంచి బయటపడేందుకు నరకం అనుభవించింది. అధికారులు మాత్రం ఆశ్రితపులని కాపాడలేకపోయారు. చిరుత పులి వేటగాళ్లు బుజ్జిలో చిక్కుకున్నప్పటికీ నిండు గరిణే.. కడుపులో రెండు కూనలు ఉన్నాయి. చనిపోయిన తర్వాత చిరుత పులికి పోస్టుమార్టం నిర్వహించిన పశు వైద్యులకు చిరుత పులి గరరేలో పిల్లలు ఉండడం గమనించి షాక్కు గురి అయ్యారు. అయ్యో దేవుడా మరో 20 రోజులు ఉండి ఉంటే ఆ పిల్లలు బతికుండే వనీ.. తల్లితో పాటు అవి కూడా చని పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# డ్వాక్రా గ్రూపుల్లోని నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులను చేసేందుకు ఉల్లాస్ కార్యక్రమం..



### నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించేందుకు ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు సర్వే..

**ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్, 17: పల్లె వెలుగు** నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులను చేసేందుకు నిర్వహించే ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్, 16 నుండి ఏప్రిల్ 20వ తేదీ వరకు సర్వే నిర్వహించి జిల్లాలో నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించాలని ఇన్ చార్జి జిల్లా కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుర్తించిన నిరక్షరాస్యులకు మే 5వ తేదీ నుండి సెప్టెంబరు 18వ తేదీ వరకు వాలంటరీ టీచర్లతో తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం సెప్టెంబరు నెలాఖరులో వారికి తుది పరీక్షలు నిర్వహించాలన్నారు. ఉల్లాస్ 2025-26 అక్షరాస్యతా కార్యక్రమంలో జిల్లాలో డిఆర్డిఏ, మెప్మా ఆధ్వర్యంలోని డ్వాక్రా గ్రూపుల్లో నిరక్షరాస్యులైన గ్రూపు మహిళలను అక్షరాస్యులుగా చేయడం జరుగుతుందన్నారు. గత ఏడాది ఉల్లాస్ కార్యక్రమంలో మొదటి విడతగా 7,321 మందికి డిజిటల్ లిటరసీ, ఫైనాన్సియల్ లిటరసీ మరియు ఫంక్షనల్ లిటరసీ కార్యక్రమాన్ని డ్వాక్రా గ్రూపుల్లోని నిరక్షరాస్యులైన మహిళలకు ఏర్పాటు చేసి తరువాత పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. సదరు పరీక్షకు 7,285 మంది హాజరయి ఉత్తీర?త



సాధించారన్నారు. అదే విధముగా 2025-26 సంవత్సరంలో 20,199 మంది నిరక్షరాస్యులైన మహిళలను డిఆర్డిఏ డ్వాక్రా గ్రూపులనుంచి 11,017 మంది , మరియు మెప్మా నుంచి 9,182 మంది నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంగా నిర?యించామన్నారు. కార్యక్రమము మొత్తం వయోజన విద్యా శాఖ వారి ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వయోజన విద్య ఏలూరు జిల్లా నోడల్ అధికారి కెవివి సత్యనారాయణ, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, మెప్మా పిడి హెప్సిబా, డిఇఓ వెంకట లక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి పి. శారద, డివిజనల్ పంచాయితీ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలం రానున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి..



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 17 పల్లె వెలుగు** కేంద్ర బొగ్గగనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి రేపు (శుక్రవారం) అహోబిలంకు రానున్నారు. ఉదయం ఓర్వకల్ మండలంలోని పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టును మంత్రి జోషి సందర్శించిన అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు అహోబిలం క్షేత్రానికి చేరుకొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోనున్నారు. మంత్రి రాక సందర్భంగా అహోబిలం జడ్పీ పాఠశాల ఆవరణలో హెలిప్యాడ్ , భద్రత ఏర్పాట్లను ఆళ్లగడ్డ రూరల్ సీ. ఐ. దాది మురళీధర్ రెడ్డి, అధికారుల బృందంతో కలిసి పరిశీలించారు.

# ఎక్కడ త్రాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలి

**భీమవరం: చీఫ్ బ్యూరోఏప్రిల్ 17,పల్లె వెలుగు** పట్టణ ప్రాంతాల్లో కూడా వర్మీ కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటు, స్వర? ఆంధ్ర -స్వఛ్ఞాంధ్ర, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భీమవరం కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వేసవి నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉన్న 332 మండలాల్లోని 3 వేల 438 ఆవాసాలను గుర్తించి 67.31 కోట్ల రూ.లతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేడి వాతావరణ పరిస్థితులు, వేడి గాలులు వీచే అవకాశం ఉందని కావున వేడి గాలుల పరిస్థితులను అధికమించేందుకు తగిన సంసిద్ధత ముందు జాగ్రత్త కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలక్టర్లకు సిఎస్ సూచించారు. అంతేగాక తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, మరమ్మత్తులు, తాగునీటి చెరువులను నీటితో నింపడం, చేతి పంపులకు మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అదే విధంగా పట్టణ ప్రాంతాల్లోను ఎక్కడా తాగునీటికి ఇబ్బంది రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులను పూర్తిగా నీటితో నింపాలని జలవనరుల శాఖతో సమన్వయం చేసుకుని కాలువలకు అడ్డుకట్ట వేసి చెరుకువులకు నీటిని మళ్ళించి వాటిని పూర్తిగా నీటితో నింపాలని అన్నారు. ఇదే సమయంలో అన్నిమంచినీటి పంపిణీ లైన్లు, పంపింగ్ మెయిన్‌లను పూర్తిగా తనిఖీ చేసి నీటి లీకేజీలను అరికట్టాలని, తాగునీటికి ఇబ్బంది గల ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలన్నారు. తాగునీటి పొదుపుగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం స్వరా?ంధ్ర,స్వఛ్ఞారేధ్ర కార్యక్రమాలపై ఆయన సమీక్షిస్తూ ప్రతినెలా స్వఛ్ఞారేధ్ర దినోత్సవాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా కార్యాలయాలు,పరిసరాలన్నిటినీ పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సిఎస్ విజయానంద్ చెప్పారు. ముఖ్యంగా వివిధ ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాల (ఇ-వేస్ట్) సక్రమ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని దీనిపై ప్రజల్లో తగిన అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఈ-వ్యర్థాల సేకరణపై శిక్షణ ఇవ్వాలని తద్వారా ఈ-వ్యర్థాలను అన్ని విభాగాలలో గుర్తించి వాటిని సక్రమంగా పారవేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. వారానికి ఒకసారి ఈ-వ్యర్థాల సేకరణ కార్యక్రమాలల్లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని చెప్పారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో స్వఛ్ఞాంధ్ర - స్వరా?ంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టేందుకు అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓలతో ఇప్పటికే చర్చించడం జరిగిందని, గత మాసం మూడో శనివారం థీమ్ కు




కొనసాగింపుగా చెత్త సేకరణ, కంపోస్టు లక్ష్యంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి యు.ఎల్.బిలో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి బి. రవికాంత్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి రఘునాథ బాబు, తదితరులు పాల్గొన్నారు

# సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవు

### -సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి
### -145 సెక్షన్ ఎత్తివేసే వరకు భూముల వైపు వెళ్లోద్దు

కొత్తపల్లి పల్లె వెలుగు ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో ఎవరైనా సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవని ఎస్పై ఆర్.జయశేఖర్ హెచ్చరించారు. గురువారం మండలంలోని సిద్ధేశ్వరం నీటి ముంపు భూముల వద్ద స్థానిక, స్థానికేత భూ నిర్వాసితులతో మాట్లాడారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సిద్ధేశ్వరం భూములపై 145 సెక్షన్ అమలులో ఉందని ఆ ప్రభుత్వ నిబందనలు తొలిగిపోయే వరకు ఎవ్వరూ కూడా ఆ భూములవైపు వెల్లోద్దని, అక్కడ ఎటువంటి పనులు చేయకూడదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి ఎవ్వరు ముందుకు రాకూడదన్నారు. శ్రీశైలం జలాశయం నిర్మాణ సమయంలో భూములు కోల్పోయిన కొంతమంది నిర్వాసితులు గ్రామాల వదిలి కర్నూలు, నంద్యాల, నందికొట్కూరు, తాండ్రపాడు, జూపాడుబంగ్లా, పెసరవాయి, వంటి గ్రామాలలో స్థిరపడ్డారన్నారు. వారిలో సుమారు 150 మంది దాకా సిద్దేశ్వరం భూముల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నారని ఆ విషయం తెలిసి ఆత్మకూరు సీఐ సురేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చి సమస్యను తెలుసుకున్నామన్నారు. అయితే స్థానికేతర భూ నిర్వాసితులు తమకు సిద్దేశ్వరంలోనే 3 సెంట్ల స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఆధార్కార్డు, రేషన్కార్డు, పింఛన్లు ఇక్కడే ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. అయితే స్థానిక భూ నిర్వాసితులు 40 ఏళ్ల కాలం నుంచి ఈ అడవుల్లో కరెంట్లోక, రోడ్డు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ బ్రతుతున్నామని, ఇక్కడ అభివృద్ధిలో భాగంగా నేషనల్ హైవే వస్తుందన్న సాకుతో ఇన్నాల్లు దాని వారు ఇప్పుడు ఇక్కడ వచ్చి మాదే ఇదే గ్రామమని మాకు భూముల ఇవ్వాలని డిమాండ్ చేయడం విడ్డురంగా ఉందనితెలిపారన్నారు. ఇరు వర్గాలను సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించామన్నారు. ఎవ్వరుకూడా ఎటువంటి సమస్య సృష్టించిన చర్యలు తీసుకుంటామన్నారు.



## నేడు మడకశిరకు పలువురు మంత్రులు రాక మండల కన్వీనర్ గణేష్



అమరాపురం పల్లె వెలుగు న్యూస్ ఏప్రిల్ 17:మండల పరిధిలోని కేశివరం పంచాయితీ పి శివరం గ్రామం నందు విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమం కు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మడకశిర మండలం వైబి హళ్లి, కదిరేపల్లి, ఆగలి మండలం ఇనుగులూరు, అమరాపురం మండలం పి శివరం, రోళ్ళ మండలం రంగనపల్లి, గుడిబండ మండలం కేకే పాల్యం, మడకశిర మండలం గుండుమల గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు విద్యుత్ శాఖ మత్యలు గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇంచార్జ్ మరియు రెవెన్యూ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, బీసీ వెలోరే, మరియు చేనేత జౌళిశాఖ మాత్యులు శ్రీమతి సవితమ్మ, హిందూపురం ఎంపీ హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి తదితర తెలుగుదేశం పార్టీ ప్రముఖులు హాజరవుతున్నట్లు అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గణేష్ ఓ ప్రకటనలో తెలిపారు. కావున కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శ్రీ భారతీ విద్యామందిరం పాఠశాలకు ఏకగ్రీవంగా సలహా సమితి సభ్యునిగా వల్లంకొండు సాయి సుదర్శన్ రావు ఎన్నిక.



పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్: నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ భారతీ విద్యామందిరం పాఠశాలలో నూతన కార్యవర్గ కమిటీ గురువారం ఏర్పాటు చేయడం జరిగింది.నూతన కార్యవర్గం 2025 – 2028 సంవత్సరం వరకు కొనసాగుతారని తెలిపారు. పాఠశాలలో సలహా సమితి సభ్యునిగా వల్లంకొండు సాయి సుదర్శన్ రావు ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వల్లంకొండు సాయి మాట్లాడుతూ సలహా సమితి సభ్యునిగా ఎన్నికచేయడం వల్ల పాఠశాల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అదే విధంగా పాఠశాల అధ్యక్షులకు , కమిటీ సభ్యులకు , ఆచార్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఐపిపిబి భీమా చేయండి ధీమాగా ఉండండి.






### బాధిత మహిళలకు ? 10 లక్షల చెక్కు అందజేత

### మడకశిర తపాల శాఖ అధికారి జిలాన్ భాషా

అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 17 :గ్రామీణ ప్రజల తపాల బీమా చేయడం వల్ల రాబోయే కాలంలో ధీమాగా ఉండవచ్చునని మడకశిర తపాలా శాఖ అధికారి జిలాన్ భాష తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై ఇషాక్ బాషా హాజరైనారు. వారు మాట్లాడుతూ గురువారం తపాల ఎస్పీ, ఐపిఓ ఆదేశాల మేరకు అమరాపురం మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు తపాలా భీమా పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గత ఆరు నెలల క్రితం పాముకాటుతో చనిపోయిన దివంగత మడివాలప్ప భార్య సాకమ్మకు బీమా మొత్తం ?10 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సమావేశానికి ప్రజలు నుంచి మంచి స్పందన రావడం విశేషం అన్నారు. ఈ సందరరేగా పోస్టుమాస్టర్ తక్కువ ప్రీమియంతో అనగా 550 రూపాయలతో పాలసీ తీసుకున్నట్లయితే ప్రమాదవశాత్తు మరణానికి 10 లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందన్నారు. అలానే 350 రూపాయలతో పాలసీ తీసుకున్నట్లయితే ప్రమాదవశాత్తు మరణానికి ఐదు లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందని తెలియజేశారు. ఎక్కువ బోనస్ తీసుకొని భవిష్యత్తులో పాలసీ తీసుకున్న వ్యక్తి అకస్మాత్తుగా ఏదైనా జరిగితే మంచి భీమా మొత్తం వస్తుందని తెలిపారు. దీనివల్ల కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు ఉంటుందని, దీనిని మండలంలోని ప్రజలు అన్ని పోస్ట్ ఆఫీస్ లో తపాలా బీమా ను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం హాజరైన అతిథులకు పూలమాలలు వేసి శాలువాతో అమరాపురం మండలం తపాలా సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాఘవయ్య, గ్రామీణ తపాల సిబ్బంది మేనేజర్ మురళీకృష?, అగ్రహారం చంద్రశేఖర్, వలస నాగేంద్ర ప్రసాద్, తమ్మడేపల్లి నగే గౌడ, మద్దనకుంట హనుమంతరాయ, హల్కూరు మధుసూదన్, చిట్నడుకు పనింద్ర, ఆలదపల్లి భానుప్రియ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ రిజిస్ట్రేషన్ ద్వారా విస్తృత ప్రయోజనాలు

### -ఇన్స్పెక్టర్ జయరాములు



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 17 . పల్లె వెలుగు :నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పట్టణ కేంద్రంలోని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు ఆధ్వర్యంలో నంద్యాల శక్తి టీం బృందాల సహకారంతో నంద్యాల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ మహిళ కళాశాల నందు శక్తి ఆప్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి మరియు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలు, అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ నంబర్ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా ఇన్స్పెక్టర్ జయరాములు మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ లో నుండి డౌన్లోడ్ చేసి సెలోఫోన్ లలో నిక్షిప్తం చేసుకోవాలని తద్వారా ఆపద సమయంలో తక్షణ సహాయం కొరకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.అనంతరం ఈ యాప్ ను ఏ విధంగా ఉపయోగించాలి అనేది వివరించడం జరిగింది.అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలు అనగా బాల్య వివాహాలు, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ , సైబర్ క్రైమ్ , రోడ్డు ప్రమాదాల నివారణ,మాదకద్రవ్యాలు రవాణాచేసిన ,వినియోగించిన, అమ్మిన చట్ట ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని కావున మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎవరైనా వాటిని వినియోగించిన సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.సైబర్ నేరాల గురించి తెలియజేస్తూ సెల్ ఫోన్లలో తెలియని వ్యక్తుల నుండి వచ్చే అవాంఛిత సందేశాలు లింకులను క్లిక్ చేయకూడదని, మరియు మీ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఎవరితోనో షేర్ చేయరాదని తెలియజేశారు.ర్యాగింగ్ చేయడం వలన జరిగే నష్టాలు, కొత్త క్రిమినల్ చట్టాలు మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.



# పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించండి






### -పోషణ్ పక్వాడ ద్వారా పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 17 . పల్లె వెలుగు జిల్లాలో బడిఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అక్కడే విద్యనభ్యసించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులు, మండల, నియోజకవర్గ స్పెషల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఎంఈఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఆర్డీఓలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, డిఈఓ జనార్ధన్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదిలోపు బడిఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో జిఓఎంఎస్.117 ప్రకారం పాఠశాల సర్దుబాటు చేసిన తరుణంలో కొంత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుండి ప్రైవేటు పాఠశాలలో చేరడం జరిగిందన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సదరు జిఓలో సవరణలు చేస్తూ ప్రజా ప్రతినిధులు, పేరెంట్స్ కమిటీతో చర్చలు జరిపి ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఒకటవ తరగతిలో చేరాలనుకున్న అంగన్వాడీ పిల్లలను గుర్తించి చేర్చేలా స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంఈఓలు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా మిగతా పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి విద్యను అందిస్తున్నాం, వారికి అందించే భోజన సదుపాయం, వారికి కల్పించే భద్రతా ప్రమాణాలపై పిల్లల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు మాట్లాడి పిల్లలు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఏప్రిల్ 8వ తేది నుండి 22వ తేది వరకు పోషణ్ పక్వాడ ఉత్సవాలులిఏప్రిల్ 8వ తేది నుండి 22వ తేది వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషణ్ పక్వాడ ద్వారా పౌష్టికరమైన ఆహారం అందజేయడం జరుగుతుం దన్నారు. వీటి ద్వారా రక్తహీనత, ఎదుగదల లోపం, అనీమియా ఉండకుండా సంపూర? ఆరోగ్యంగా పిల్లలు ఉండే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా మునగాకు తినడం వల్ల రక్తహీనతకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు.






# విజయ సాధనకు కృషి, పట్టుదల అవసరం

మంత్రాలయం ఏప్రిల్ 17 పల్లె వెలుగు (ప్రతినిధి)ప్రతి వ్యక్తి జీవితంలో విజయాన్ని చవిచూడాలని కోరుకుంటాడు. కానీ అందరికీ ఈఆనందం లభించదు. విజయాన్ని సాధించడానికి, ఒక వ్యక్తికి కృషి, పట్టుదల ఎంతో అవసరం. అవి లేనప్పుడు విజయం దక్కడం చాలా కష్టం. విజయాన్ని సాధించే ప్రాథమిక మంత్రం కష్టపడి పనిచేయడం, అంకితభావం. ఈరెండింటితో పాటు విజయాన్ని సాధించడానికి కొన్ని విషయాలు పాటించడం అత్యవసరం. విజేతగా నిలవాలంటే ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఎవరో ఒకరితో కలిసి పని చేయకూడదు. కొన్నిసార్లు ఒంటరిగానే కష్టపడాలి. తనకు తానుగా కొన్ని పనులు చేసే వ్యక్తి మంచి జీవితాన్ని నిర్మించుకోగలడు. విజయం పొందాలంటే ఒక వ్యక్తి ఒంటరిగా చేయాల్సిన పనులేంటో తెలుసుకోండి. ఒంటరిగానే చదవండి ఒక వ్యక్తి లేదా విద్యార్థి కొన్నిసార్లు ఒంటరిగా కూర్చుని తన పాఠాన్ని గుర్తు తెచ్చుకోవాలి. తనపరీక్షకు లేదా ఉద్యోగానికి సిద్ధం కావాలి. ఏకాంతంగా ఉన్నప్పుడు మెదడు చురుకుగా పనిచేస్తుంది. ఒంటరిగా ఉన్నప్పుడే ఒక వ్యక్తి తన పాఠాలు, లక్ష్యాలపై బాగా దృష్టి పెట్టగలుగుతాడు. గుంపులో ఉన్నప్పుడు లేదా స్నేహితులతో కలిసి చదవడం వల్ల ప్రభావవంతంగా విషయాలపై దృష్టి పెట్టలేడు. వారితో కలిసి పిచ్చాపాటి చేస్తూ సమయం వృథా చేస్తారు. ఇది అతని సమయాన్ని వృథా చేస్తుంది. డబ్బు వ్యవహారాలు డబ్బు భారీగా వచ్చినప్పుడు వ్యక్తుల మధ్య స్నేహం కూడా తెగిపోతుందని అంటారు. అటువంటి పరిస్థితిలో ఒక వ్యక్తి బంధాలను కాపాడు కోవడం చాలా అవసరం. డబ్బుకు సంబంధించిన వ్యవహారాలను తాను ఒంటరిగానే చేయడం ఉత్తమం. మీరు స్నేహితులు లేదా బంధువులతో కలిసి డబ్బుకు సంబంధించిన పనులు చేస్తే, బంధాలు దెబ్బతినే అవకాశం ఉంది. ఒత్తిడి తగ్గించుకోవడం రోజువారీ ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, యోగాను చేయాలి. వీటిని ఒంటరిగా చేయడానికి ప్రయత్నించండి. ఇతరులతో యోగా, ధ్యానం చేయడం వల్ల మీ మనస్సు ప్రశాంతంగా అనిపించదు. దీని వల్ల మీరు ఒత్తిడికి గురవుతారు. మీ లక్ష్యం నుండి పక్కదారి పట్టవచ్చు.జీవితంలో విజయం సాధించడమే కాదు, ఒంటరిగా జీవించడం కూడా కొన్నిసార్లు జీవితాన్ని ఆహ్లాదకరంగా మారుస్తుంది. ఒంటరిగా ఉండడం వల్ల ఒక వ్యక్తి తన కోసం సమయాన్ని కేటాయించుకోగలడు. ఆత్మపరిశీలన చేసుకోవడానికి అవకాశాన్ని దక్కుతుంది. దీనివల్ల తన లోపాలను గుర్తించి సవరించుకోగలడు. తన లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన కొత్త విషయాలు, పద్ధతులను నేర్చుకుంటాడు. ఒంటరిగా నడిచే వ్యక్తి తన జీవిత నిర?యాలు స్వయంగా తీసుకుంటాడు. ఇది ఇతరులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. అదే సమయంలో, నలుగురు వ్యక్తుల నుండి తీసుకునే సలహాలు మీ లక్ష్యం నుండి మిమ్మల్ని దారి మరల్చే అవకాశం ఉంది. కాబట్టి కొన్నిసార్లు ఒంటరితనం మీకు ఎంతో మేలు చేస్తుంటనే చెప్పాలి.





# నెరవేరుతున్న మూడు దశాబ్దాల కల





## వైసిపి నాయకులు శవ రాజకీయాలు మానుకోండి ప్రజలు మీ చీటి చించేసిన ఇంకా బుద్ధి రాలేదా మంత్రి సవిత ఎన్నికల ప్రచారంలో మాటిచ్చాం మాట నిలబెట్టుకున్నాంలి మోటు వారి పల్లి గ్రామానికి 1 కోటి 60 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం కు భూమి పూజ చేసిన మంత్రి సవిత

**పెనుకొండ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 17 పల్లె వెలుగు** వైసిపి పార్టీకి ప్రజలు చీటి చించేసిన ఇంకా బుద్ధి రాలేదని,వారి ప్రభుత్వంలో ప్రజలకు,గోవులకు రక్షణ లేదని,కూటమి ప్రభుత్వం వచ్చాకా ప్రజలతో పాటు గోవులను సంరక్షిస్తున్నామని మంత్రి సవితతెలిపారు..శ్రీ సత్యసాయిజిల్లా పెనుకొండ మండలం మొటువారిపల్లి లో నూతన రోడ్డుకు భూమి పూజ చేసారు మంత్రి సవితమ్మ గారు మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ పటంలో పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని మంత్రి తెలిపారు .గొల్లపల్లి రిజర్వాయర్ రాకతో అంతర్జాతీయ కీయ పరిశ్రమలు వచ్చాయని కియా పరిశ్రమంలో రాకతో ఈ ప్రాంతంలో మరింత అభివ ృద్ధి చెందుతొందని , గ్రామం పుట్టినప్పటి నుండి ఇంత వరకు రోడ్డు లేని ఈ గ్రామానికి కూటమి ప్రభుత్వం లో 1 కోటి 60 లక్షలతో నూతన రోడ్డు శిలాఫలకం ఆవిష్కరించి,పూజ చేసామని అతి త్వరలో రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేస్తామని తెలిపారు .అనంతరం మీడియాతో మాట్లాడూతు సియం చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా గోకులం షెడ్డులు,నీటి తోట్టీలు నిర్మించామని,వైసిపి ఉత్తుత్తి రాస్తా రోకోలు చేయడం,శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని మంత్రి సవితమ్మ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామంలో 12 లక్షల రూపాయలతో సిసి రోడ్లు పూర్తి చేశామని అదేవిధంగా 25 లక్షల రూపాయలతో కల్వర్టు పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు .తాగునీటి సమస్య కోసం నూతన బోరు కూడా వేశామని తెలిపారు. గత ఎన్నికలు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిర్మిస్తున్నామని ఇప్పటికేవ ృద్ధులకు వికలాంగులకు 4000 పెంచనిస్తున్నామని 100% వికలాంగులకు15,000 రూపాయలు పెంచామని ఉచిత సిలిండర్లు ఇస్తున్నామని అన్న క్యాంటీన్లు,ప్రారబించామని అతి త్వరలో ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి 15,000 రూపాయలు తల్లికి వందనం పేరుతో ఇస్తామని అన్నదాత సుఖీభవ పథకం కింద 20,000 రూపాయలు ప్రతి రైతుకు అందజేస్తామని మంత్రి సవిత తెలిపారు. వైసీపీ నాయకులు శవ రాజకీయాలే కాకుండా ఆఖరికి పశువుల మీద కూడా రాజకీయాలు చేస్తున్నారని వైసిపి ప్రభుత్వం పై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు..



**ఆళ్లగడ్డ, ప్రతినిధిఏప్రిల్ 17 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలలో గురువారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు జె . సావిత్రమ్మ ,పాఠశాల కార్యవర్గ కమిటీ ఆధ్వర్యంలో పేరెంట్, టీచర్ మీటింగ్, అనంతరం వార్షికోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన పాఠశాల కమిటీ సభ్యులు అంతా పాల్గోన్నారు. పాఠశాల ఉపాధ్యక్షులు చంద్ర శేఖరయ్య, పాఠశాల కార్యదర్శి గుండా శివకుమార్ కోశాధికారి వజ్రాలు, సభ్యులు రణగాని శ్రీనివాస్ గౌడ్, కిషోర్ , రాహుల్ పాఠశాల సహ కార్యదర్శి సోమేశ్వర్ రెడ్డి పోషకులు మరియు పాఠశాల విద్యార్థులు ఆచార్య బ ృందం ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

పోషకులకు పాఠశాల అభివ ృద్ధి కోసం భవిష్యత్ రాబోయే రోజులలో చేయబోయే పనులను గురించి కమిటీ సభ్యులు వివరించారు. అలాగే వారి అభిప్రాయాలను కూడా సేకరించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులచే నిర్వహించిన పలు సాంస్క ృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. చక్కగా విద్యార్థులు ప్రదర్శనలు చేయడం జరిగింది. చక్కని ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు తులసి కుమారి ఉమాదేవి, మానస, రాజేశ్వరి విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం డీకొని ఇద్దరికీ గాయాలు.



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 17:** మండల కేంద్రమైన అమరాపురం ఎగువ ఇందిరమ్మ కాలనీ సమీపంలోని సిరా రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాల పాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని ఊదగూరు గ్రామానికి చెందిన ఈరలింగప్ప మరియు అమరాపురం గ్రామానికి చెందిన శివకుమార్ లు ద్విచక్ర వాహనంలో బస్టాండ్ కు వస్తుండగా వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయిందన్నారు. వారు క్రిందపడిన విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే అమరాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం మరియు కరా?టక తుమకూరు ఆస్పత్రికు తరలించడం జరిగిందని తెలిసింది.

## ప్రముఖ బేయర్ కంపెనీ వారురైతులతో సమావేశం.



**సిరివెళ్లపల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో ప్రముఖ బేయర్ కంపెనీ కొత్త విత్తనాలు డికల్బ్ 9228 నెంబర్ కు అత్యధికంగా దిగుబడినిస్తుందని గురువారం నాడు గోవిందపల్లి గ్రామంలో రైతులతో బేయర్ కంపెనీవారు సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు బేయర్ టెర్రిటరీ మేనేజర్ మంజునాథ రెడ్డి మాట్లాడుతూ రైతులకు విత్తనాల పనితనం గురించి మరియు వాడే విధానం గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కామినేని పల్లె రైతు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఈ విత్తనాలను వాడారని ఇవి వాడడం వల్ల పంట అధిక దిగుబడిని ఇస్తుందని ఈ సందర్భంగా ఈ సమావేశంలో వారు కూడా రైతులకు తెలియజేశారు.

## ట్రాన్స్ఫారం ఫోల్ విరిగిన పట్టించుకునే నాధుడు లేడు డేంజర్ డేంజం

### నందవరం మండలం ఇబ్రహీంపురం కొట్టాల గ్రామం



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 17** ట్రాన్స్ఫారేం ఫోల్ విరిగిన పట్టించుకోలేని అధికారులు చూస్తూ చూడు నట్టు వెళ్లిపోయిన %ూజు% నాగేంద్ర . %ూ×% జయ కుమార్. మూడు రోజుల నుంచి తాగడానికి ఊర్లో నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఫోల్ విరిగింది అన్న విషయం ఏఈ నాగేంద్రకి ఎల్ఐ జై కుమార్ కి కాంట్రాక్టర్ తిప్పయ్యకి తెలిసిన వాళ్లు చూస్తూ వెళ్లిపోయారే తప్ప మూడు రోజుల నుంచి ఎవరూ పట్టించుకోలేదు స్కూల్ పక్కనే ఉన్నా కూడా స్కూల్ పిల్లల ఉంటారు అని తెలిసినా కూడా పట్టించుకోని అధికారులు కాంట్రాక్టర్ తిప్పయ్య కౌతాళంలో కాంట్రాక్టర్ వర్క్ చేస్తూ నందవరం మండలంలో కూడా రెండు మూడు చోట్ల కాంట్రాక్టర్ వర్క్ చేస్తున్నారంట చేస్తూ ఇక్కడ పోల్ విరిగిన విద్యుత్ స్తంభాన్ని పట్టించుకోలేని కాంట్రాక్టర్ తిప్పయ్య స్కూల్ పక్కనే ఉంది అని తెలిసి కూడా మూడు రోజుల నుంచి ఊర్లో తాగడానికి నీళ్లు ఇబ్బందులు మంజునాథ్ %ూచీవీ... ూ×% లైన్ ఇన్స్పెక్టర్ జై కుమార్ ..%ూజు%. నాగేంద్ర . .కాంట్రాక్టర్ .తిప్పయ్య .



## సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలంలో 17 పల్లె వెలుగు** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళాబాదన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (17.04.2025 శ్రీ భాస్కర డమ్మ అలాడమి, హైదరాబాద్ వారిచే సంప్రదాయ న ృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నితరాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి తాండవం మహాగణపతిం శివాష్టకం, శివతాండవం చిదంబర స్తోత్రం, లింగాష్టకం అయిగిరినందిని తదితర గీతాలకు, అష్టకాలకు సాత్విక, శ్రీశ్వేత. వేద, సాహితి, అక్షయ్య మున్క భవ్య, యోగిత తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు. చిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్తకు ఆయా బైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమాలు




## నేడు పలువురు మంత్రులు రాక:

### కుంచిటి ఒక్కలిగా అధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప

**మడకశిర/రొల్ల ( పల్లె వెలుగు ఏప్రిల్ 17:** మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా పలు విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమం కు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మడకశిర మండలం వైబి హళ్లి, కదిరేపల్లి, ఆగలి మండలం ఇనుగులూరు, అమరాపురం మండలం పి శివరం, రోళ్ళ మండలం రంగనపల్లి, గుడిబండ మండలం కేకే పాల్యం, మడకశిర మండలం గుండుమల గ్రామాలలో పలు అభివ ృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు విద్యుత్ శాఖ మత్యలు గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇంచార్జ్ మరియు రెవెన్యూ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, బీసీ వెలేూర్, మరియు చేనేత జౌళిశాఖ మాత్యులు శ్రీమతి సవితమ్మ, హిందూపురం ఎంపీ హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి తదితర తెలుగుదేశం పార్టీ ప్రముఖులు హాజరవుతున్నట్లు రొల్ల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. కావున కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# దత్తాత్రేయ స్వామి వారికి విశేష పూజలు.

శ్రీశైలం దేవస్థానం 17 పల్లె వెలుగు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద.. వెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేని రాగా ఈ బైంకర్యం ఇదిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజడు జపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం విశేషపూజలు నిర్వహించబడ్డాయి. బ్రహ్మవిష?మహేశ్వరులు ఒకే వరూపములో దత్తాత్రేయుకగా ఆవతరించారు. అందుకే త్రమూర్తి స్వరూపునిగా వత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. శ్రీలక్ష్మీ శాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి పత్రేయ వృక్షమని పేరు. దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరికి రాని కాపురంలో శ్రీహదవల్లమునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే వాతుర్మాస్య వ్రతాన్ని ఆవరించినట్టుగా గురుచిరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిశేషాలను పేర్కొనే సందరరేలో శ్రీత్రిజాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవలమల గన్న తరువాతి మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు ఆర్పించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజుని శ్రీశైలమిల్లికార్జుమని షేదించినట్లుగా కూడా గురుచరిత్ర వెబుతోంది. సృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని కాళగంరలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, వృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర?యించారు. దాంతో భౌతికదేహాన్ని వ్యకించేందుకు నలుగురు శిష్యులతో 50 శ్రీశైలానికి వచ్చాడు. శ్రీశైలంలోని ఉదటివరం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే వృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక అపరంపై కూర్చోని, కృషా?నదిలో ప్రవేశించి కొంతదూరం అరటిఆకులపైనే పయనిస్తూ అదృశ్యమైనట్లు గురచ చెబుతోంది.



## పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ లో ఉన్న యూనిఫామ్ ను అందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్



ఎమ్మిగనూర్ పల్లె వెలుగు ఏప్రిల్ 17 ఎమ్మిగనూర్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న రెగ్యులర్ పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పెండింగ్ లో ఉన్నటువంటి 9 సంవత్సరాల కుట్టు కూలీలు మరియు రెండు సంవత్సరాలుగా యూనిఫార్మ్స్ మరియు కొబ్బరినూనె సబ్బులు, చెప్పులు వెంటనే కార్మికులకు కోరుతూ గురువారం రోజున ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.ఎల్లప్ప, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తాలూకా ఉపాధ్యక్షుడు శివకృష?, తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఏండ్లు తరబడి పారిశుద్ధ్య కార్మికుల ఇవ్వాల్సినటువంటి వాటిని ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు తెలిపారు. బట్టల కుట్టిన కూలిని కూడా ఇవ్వకుండా తొమ్మిది సంవత్సరాల నుండి కార్మికులను మోసం చేస్తున్నారని, కాబట్టి తక్షణమే కొబ్బరి నూనె, సబ్బులు, యూనిఫామ్స్ ఇచ్చి కార్మికుల ఆదుకోవాలని లేనిపక్షంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శి నరసింహ, విజేంద్ర, పారిశుద్ధ కార్మికులు సుందర్ రాజ్, కే.కుమార్, రోగన్నా,మారెప్ప,నబి, రసూల్ ,టీ.లక్ష్మి పాల్గొన్నారు

## బాల్య వివాహాలను అరికట్టాలి శక్తి టీం యాప్ గుడ్ టచ్ విద్యార్థులకు అవగాహన ఎస్ ఐ ఎం, కేశవ్



నందవరం మండలంలో నందవరం గ్రామ లో కస్తూరిబా హైస్కూల్లో కాలేజీ విద్యార్థులకు శక్తి టీం యాప్ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన ఏర్పాటు నందవరం ఎస్సై ఎం ,కేశవ్ మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ నేరగాళ్లు మీ వైపు చూసినా ఎవరికైనా అనుమానం వచ్చినా మా దృష్టికి తీసుకొని రావాలని వారు అన్నారు టీచర్లు విద్యార్థుల పైన శ్రద్ధ పెట్టాలని తల్లిదండ్రులు ఎక్కడెక్కడ నుంచో విద్యార్థులను హాస్టల్లో వదిలిపెట్టి వెళ్తున్నారు అలాంటప్పుడు మీరు చదువు చెప్పేటప్పుడు మీ కుటుంబ సభ్యులుగా భావించాలని అని వారు టీచర్లకు హెచ్చరించారు పిల్లలకు ఏమైనా జరిగితే అది టీచర్ల కే బాధిత అని వారు అన్నారు విద్యార్థుల పైన ఎవరైనా బెదిరిస్తే విద్యార్థులు తల్లిదండ్రులు మాకు చెప్పితే కేసులు నమోదు చేస్తా బయట వాళ్ళు కావచ్చు అది టీచర్లు కావచ్చు ,విద్యార్థుల పైన శ్రద్ధ పెట్టి సరైన పాటలకు చెప్పి స్కూలుకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం ,కేశవ్ ఏఎస్ఐ, కానిస్టేబుల్స్ , టీచర్లు పాల్గొన్నారు




## నీతి నిజాయితీకి నిలువుట అద్దం ఆదివాసి బిడ్డ పాదెం వీరన్న

### మా ఆదివాసి బిడ్డపై మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు ఖబర్దార్ మైల జయరాం రెడ్డి



మల్లు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 17 ( పల్లె వెలుగు ) ములుగు జిల్లా అభ్యున్నతికి అత్యంత కృషి చేసిన వ్యక్తి సీనియర్ శాసనసభ్యుడిగా పనిచేసిన వీరన్న మా ఆదివాసీ జాతికే ఆదర్శం ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాలలో కాంగ్రెస్ పార్టీని బతికించింది మా ఆదివాసీ గిరిజన నాయకుడు పొదెం వీరన్న అనే విషయాన్ని మరిచిపోయావా ఒక ఆదివాసి బిడ్డ మరణిస్తే కనీసం పరామర్శ కూడా వెళ్లలేని నువ్వు ఒక ఆదివాసీ నాయకుడు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేయడానికి వచ్చిన వ్యక్తిపై ఇలాంటి దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా కందిస్తున్నాం, నీ విజ్ఞతకే వదిలేస్తున్నాం మండలంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు నాయకులు నీకు కనబడలేదా అని అడిగిన వాడివి ఎంతమంది కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఆయనతోపాటు వచ్చారని తెలుసుకోలేక పోయావా అసలు నిన్ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియమించింది ఎవరు అనేది మర్చిపోయావా సీనియర్ సీనియర్ అని చెప్పుకోవాల్సిన అవసరం వీరన్నకి మీకు లాగా లేద ఆయన కాంగ్రెస్ పార్టీని బతికిచ్చాడు అన్న విషయం రాష్ట్రం మొత్తం తెలుసు గుర్తుంచుకో ఒక పరామర్శకు వెళ్ళినప్పుడు ఇతర పార్టీ నాయకులు కూడా అదే పరామర్శకు వస్తే దాన్ని కూడా విమర్శించే నీకు సంస్కారం ఈ మండల ప్రజలకు అర్థం అయిపోతుంది తన తోపాటు ప్రయాణం చేసిన వారిని వదిలేసే గుణం వున్న స్వార్ధ నాయకులతో మీరు తిరుగుతున్నారు వీరన్న కాదు అది మా జాతి సంస్కారం కాదు భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ ములుగు లో బిఆర్ఎస్ పార్టీ అని మాట్లాడే ముందు నీ స్థాయి ఏంటో నువ్వు ఆలోచించుకో జయరాం రెడ్డి ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అని ఎగరేసుకొని తిరిగే నాయకులు ఎవరు, పుట్టిన కాడి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారనేది మీ ఆత్మ విమర్శ చేసుకోండ వందల కోట్ల రూపాయలు డబ్బులు ఆశ చూపిన నీతి గల నిజాయితీ గల నాయకుడు కాబట్టే మా వీరన్న పార్టీ మారలేదు పార్టీ మారిన నాయకుల్ని ఎనకేసుకొని మీలాంటి వాళ్లు తిరగబట్టే కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకులు మరణించిన పరామర్శించలేని ఈ పరిస్థితి ములుగు నియోజకవర్గంలో దాపరించింది కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచే రాజకీయం అని మాట్లాడడానికి ఒక ఆదివాసి నాయకుడిని కించపరచడానికి నీకు ఎంత ధైర్యం ఇదే ప్రవర్తన గనక కొనసాగితే మంగపేట మండలంలో నిన్ను నీ కోటరీని తిరగనివ్వబోం ఖబడ్దార్ చూసు ఇలాంటి పిచ్చి మాటలు చిల్లర రాజకీయాలు మా మంగపేట మండలంలో చేస్తే ఊరుకోమ్ సహించబోమని ఇవాళ విరన్న ను అన్నోలు రేపు మా ఆదివాసి బిడ్డ సీతక్కను అనరా అని ఆదివాసి సంఘాలు వాపోయారు, ఆదివాసి నాయకులపై ఇలాంటి చిల్లర రాజకీయాలు మాట్లాడకుండా మానుకోవాలని వెంటనే పోదెం వీరన్న కు క్షమాపణ చెప్పాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, అన్నెబోయిన సమ్మయ్య, తోలేం నరసింహారావు, తోలేం సుధాకర్, జబ్బ నరేష్, కొమరం రవి, తదితరులు పాల్గొన్నారు

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ కమిటీ సమావేశం



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 17 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక సూచనలతో, పార్టీ సీనియర్ నాయకులు శివనీలకంఠ ఆదేశాల మేరకు, పార్టీ పట్టణ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మిగనూరు పట్టణ కమిటీ తొలి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్యక్షత వహించారు. సమావేశంలో పట్టణంలోని ముఖ్య నాయకులు, విభాగాల ఇంచార్జ్‌లు, యువజన నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ, ప్రజల్లో ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానాలను తెలియజేయడంపై విశ్లేషణాత్మకంగా ఈ సందరరేగా పట్టణ అధ్యక్షులు శ్రీ కామర్తి నాగేశప్ప మాట్లాడుతూ "ప్రస్తుత మోదీ–బాబు కూటమి ప్రభుత్వం ప్రజలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నది. బీసీలకు న్యాయం చేయకుండా, నిరుద్యోగులకు భృతి ఇవ్వకుండా, పింఛన్ లను తగ్గించి, ప్రజల నిత్యావసరాలకు భారం మోపే విధంగా పాలన కొనసాగిస్తున్నారు," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేతలు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి అసలైన సమాచారం అందించాలనీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న నిబద్ధత, ప్రజా సంక్షేమంపై మక్కువను తెలియజేయాలనీ పిలుపునిచ్చారు. ముఖ్యంగా బూత్ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు కార్యకర్తలు మరింత చురుగ్గా పని చేసి, పార్టీ గెలుపుకోసం నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ఎదురవుతున్న సమస్యలు, పట్టణాభివృద్ధికి అవసరమైన చర్యలు, స్థానికంగా తీసుకోవాల్సిన నిర?యాలపై సూచనలు, అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పార్టీ పట్ల నమ్మకం, నాయకత్వంపై విశ్వాసంతో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని నాయకత్వం పిలుపునిచ్చింది. ఈకార్యక్రమంలో జిల్లా/నియోజకవర్గ/పట్టణ కమిటీల సభ్యులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## టీటీడీ అధికారులతో అంచనాల కమిటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 17 పల్లె వెలుగు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులతో అంచనాల కమిటీ సమీక్ష సమావేశంలో ఆళ్లగడ్డఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు గురువారం జరిగిన సమావేశంలో టీటీడీ చైర్మన్ బోర్డు మెంబర్స్ అధికారులు వివిధ అంశాలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బోర్డు సమావేశంలో పాల్గొని టీటీడీ చేస్తున్న అభివృద్ధి తదితర వాటిపై ఆమె మాట్లాడారు.

# తెలివితో కార్యసాధన

మంత్రాలయం ఏప్రిల్ 17 ( పల్లె వెలుగు ప్రతినిధి) సీతారామాపురం అనే గ్రామంలో సత్యం అనే పశువుల వ్యాపారి నివసించే వాడు. ఊరిలో సత్యమంటే అందరికీ నమ్మకం. పశువులు గురించి సత్యంకు మంచి అవగాహన ఉంది. ఊరిలో ఎవరు పశువులు కొనాలన్న, అమ్మాలన్న సత్యంను ఆశ్రయించేవారు.ప్రతిఫలంగా అతనికి కొంత ధనం ఇచ్చేవారు. ఒకసారి ఆఊర్లో మోతుబారి రైతు ధర్మయ్య కూతురికి పెళ్లి నిశ్చయం అయ్యింది. సమయానికి డబ్బులు అందక పోవడంతో ధర్మయ్య తన దగ్గరున్న పాడి గేదెలను అమ్మాలనుకున్నాడు. సత్యాన్ని సాయం కోరాడు. ఆ పాడి గేదెలను సత్యం సంతకు తోలుకెళ్లాడు. పదిహేనుగేదెలు అమ్ముడు అయ్యాయి. పెద్దమొత్తంలో సొమ్ము చేతికి వచ్చింది. ఇంతలోనే చీకటి పడింది. వీలైనన్ని గేదెలను అమ్మాలన్న ధ్యాసలో ఉన్న సత్యం చీకటిపడుతున్న విషయం గమనించలేదు. చీకటిపడితే అచ్యుతాపురంలో దొంగల బెడద ఎక్కువ. ఎలాగైనా గేదెలు అమ్మిన డబ్బులు ధర్మయ్యకి భద్రంగా చేర్చాలని సత్యం ఓ ఉపాయం ఆలోచించాడు.దారిమధ్యలో కొంతమంది బందిపోట్లు సత్యంను అడ్డుకున్నారు. డబ్బులు ఇవ్వమని బెదిరించారు. తన దగ్గర దమ్మిడి లేదని కావాలంటే వెతుక్కొమ్మని సత్యం వాళ్లతో గట్టిగా అన్నాడు. బందిపోట్లు ఎంత వెదికినా సత్యం దగ్గర సొమ్ములు దొరకలేదు. వెళ్లిపొమ్మని వదిలేశారు. ధర్మయ్య ఇంటికి చేరుకున్న సత్యం, అమ్ముడైన పదిహేను గేదెల సొమ్ముని అతనికి అప్పజెప్పాడు. దారిలో బందిపోట్లు అడ్డగించిన విషయం కూడా చెప్పాడు. అంతా విన్న ధర్మయ్య బందిపోట్ల కళ్ళు ఎలా కప్పావు సత్యం?' అని అడిగాడు. దారిలో ఇలాంటి ఆపద వస్తుందని ముందుగా నా దగ్గరున్న సొమ్ము ఐదు భాగాలు చేసి ఐదు గేదెల మెడల్లో ఉన్న గంటల్లో కట్టాను. అలా మీ డబ్బు సురక్షితంగా మీకు చేర్చాను అని సత్యం తాను చేసిన పని గురించి చెప్పాడు. సత్యం తెలివి తేటలను మెచ్చుకున్న ధర్మయ్య అధిక మొత్తం ముట్టచెప్పాడు.

## ముగిసిన వివాదం.. రాజ్ తరుణ్ తల్లిదండ్రులను ఇంట్లోకి అనుమతించిన లావణ్య

సినీ నటుడు రాజ్ తరుణ్ తల్లిదండ్రులను ఇంట్లోకి రానీయకుండా అడ్డుకున్న లావణ్య.. ఎట్టకేలకు వారిని అనుమతించింది. దీంతో ఈ వివాదానికి ముగింపు పలికినట్టు అయింది. హైదరాబాద్ సూరారంలో అద్దె ఇంట్లో ఉంటున్న రాజ్ తరుణ్ తల్లిదండ్రులు బస్వరాజ్, రాజేశ్వరి దంపతులు బుధవారం కోకాపేటలోని లావణ్య ఇంటికి చేరుకున్నారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా లావణ్య అడ్డుకున్నారు. కేసు కోర్టులో ఉండటంతో ఇంట్లోకి రావడానికి వీల్లేదని చెప్పారు. దీంతో రాజ్ తరుణ్ తల్లిదండ్రులు బుధవారం అర్ధరాత్రి వరకు ఇంటి ఎదుట బైఠాయించారు.

## చూసినది లేదు, చదివినది కాదు. కానీ భవిష్యత్తు చెప్పింది!

మంత్రాలయం ఏప్రిల్17 పల్లె వెలుగు ప్రతినిధి) బల్గేరియాలో పుట్టిన ఓసాధారణ మహిళ కానీ ఆమె పేరు వినగానే ప్రపంచంలోని ప్రజలు ఆశ్చర్యపోతారు, కొందరు భయపడతారు కూడా! ఆమె పేరే బాబావంగా. ఆమె చెప్పిన అనేక జోస్యాలు నిజమవడం వల్ల, ఆమెను "బాల్కన్ నోస్ట్రడామస్" అనే పేరుతో కూడా పిలుస్తారు. ఇలాంటి మరింత కంటెంట్ మీ ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాం. ఆమె చెబుతుండేవారు. ఏదో ఒకఆధ్యాత్మిక శక్తినాలో ప్రవేశించి, నాశరీరాన్ని ఆశ్రయించింది. అప్పటి నుంచి నేను చూడలేను కానీ, లోతుగా అనుభవించ గలిగాను. ఆమె కళ్ళు కనిపించనప్పటికీ, భవిష్యత్తు కనిపిస్తుందని చెబుతుండేది.

**ఆమె చెప్పిన జోస్యాలు:** చెర్నోబిల్ అణు విపత్తు (1986)ప్రిన్సెస్ డయానా మరణం. (1997)9/11 అమెరికా టవర్ దాడులు (2001)సిరియాలో యుద్ధం బ్రెగ్జిట్ యూకే,యూరోప్ నుండి బయటపడటం. బరాక్ ఒబామా అమెరికా మొదటి నల్లజాతి అధ్యక్షుడు అవుతాడని చెప్పింది. తన మరణంకూడా ముందే చెప్పింది. 1996లో తన మరణం జరుగుతుందని చెప్పి, అదే ఏడాది మృతి చెందింది. భవిష్యత్తుపై ఆమె చెప్పిన జోస్యాలు:ఆమె 2025, 2043, 2088, 3005, 5079 వంటి సంవత్సరాల వరకూ భవిష్య జోస్యాలు చెప్పిందట. 2043లో ఇస్లాం యూరోపును పాలిస్తుంది. 2088లో మనుషులు వృద్ధత్వాన్ని అధిగమిస్తారు. చాలా కాలం బతుకుతారు 5079లో ఈభూమిపై జీవం అంతం అవుతుంది. ఇంతకు మించి చాలా చెప్పారు, ఇక్కడ పూర్తిగా చదవండి "బాబా వంగా" ఆశ్చర్యాన్ని, భయాన్ని కలిగించే పేరు ఇది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: palleveluguneews9@gmail.com